# తెలుగు పలుకుల
# తెలంగాణం



**ACT TELANGANA ASSOCIATION**

**Canberra (A05543)**

# ACTTA Souvenir -2022

Copyright C 2022 ACTTA

The views expressed by the authors in their respect work are not necessarily those of the publishers.

Number of copies: 500

Price : Free distribution

Publishers : ACT Telangana Association, Canberra

Email: members@actta.org.au

www.actta.org.au

Illustrations and Page Layout:

Y. S. Nivas

Copies available :

ACT Telangana Association, Canberra

Editorial Board:

Adviser: Rao Konchada

Edited by : Krishna Rao Bendalam

Review and Suggestions: Ramesh Kyla

Associate Advisers:

1. Sateesh Reddy Gade

2. Raja Vardhan Reddy Kothi

All rights reserved. No part of this book may be used or re produced by any means, graphic, electronic, mechanical including photo copying, recording, taping or by any information storage and retrieval system without written permission except in the case of brief quotations embodied in critical articles and reviews.

# ACT Telangana Association

## Canberra (A05543)



President
**Ramesh Kyla**

Vice President
**Sekhar Sarangi**

General Secretary
**Anil Alla**

Joing Secretary
**Giri Kunnurapu**

Treasurer
**Vinay Seelam**

Assistant Tresurer
**Sanjay Reddy Kalvakutla**

Cultural Secretary
**Rajitha Reddy Konda**
**Sunitha Mulegeri**

EC Members
**Madhusudhan Reddy**
**Raja Vardhan Reddy Kothi**
**Madhura Jaidi**
**Chandrakanth Balchukui**

Advisory Committee
**Shanthi Reddy**
**Sateesh Reddy Gade**

PRO
**Matta Reddy**

## అధ్యక్షుని సందేశం

9వ తెలంగాణ రాష్ట్రావతరణ దినోత్సవం సందర్భంగా మిత్రులు, సభ్యులు మరియు తెలుగు వారందరికీ ముందుగా శుభాకాంక్షలు. ఎంతో మంది తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి తమ జీవితకాలం అహర్నిశలూ కష్టపడి తెలంగాణ ప్రజల మనోభావాలకనుగుణంగా దిశానిర్దేశాలను ఏర్పర్చుకొని తమ జీవితాలనే త్యాగం చేశారు. వారందరినీ పేరుపేరునా మననం చేసుకుంటూ ఈ ఉత్సవంలో పాల్గొంటున్న పెద్దలు, ఈ సంఘ కార్యవర్గ సభ్యులు, గత ఎనిమిదేళ్లుగా కార్యవర్గంలోను, స్వచ్ఛందంగా సేవలందించిన తోటి సోదర సోదరీమణులందరికీ శుభాభినందనలు తెలుపుకుంటు న్నాను. 2014 డిశంబరు నెలలో కాన్బెర్రాలో తెలంగాణ సంఘం తెలంగాణ రాష్ట్ర శాసనసభ, విధాన సభ అధ్యక్షుల సమక్షంలో స్థాపించబడింది. వ్యవస్థాపక కార్యవర్గ సభ్యునిగా ఉండి గత ఏడేళ్లుగా వివిధ పదవుల్లో ఈ తెలుగు సంఘానికి సేవలందించడం నా అదృష్టంగా భావిస్తున్నాను.

ఈ తెలుగు సంఘం ముఖ్యంగా తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలను పరిరక్షిస్తూ మన జన్మభూమిని ఉదారత, దాతృత్వంతో సహాయం అందించాలన్న లక్ష్యాలతో ఏర్పడింది.

### ఇప్పటి వరకూ చేసిన ముఖ్య కార్యక్రమాలు

1. ఆస్ట్రేలియాలో వివిధ ప్రాంతాలలో పారిశుధ్యం చర్యలు చేపట్టడం
2. హెూలీ
3. తెలంగాణ అవతరణ దినోత్సవం
4. బతుకమ్మ పండగ
5. వనభోజనాలు

ఈ సందర్భంగా ఈ సంఘానికి సరైన దిశానిర్దేశాలు చూపి బలమైన పునాది వేసిన మాజీ అధ్యక్షులందరికీ (స్వయం ప్రకాష్‌గారు, శాంతిరెడ్డి గారు మరియు సతీష్‌గారు) కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

మొదటి సంవత్సరం ఆర్థిక బలంతో కూడుకున్న చాలా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించినందున ఒక సవాలుగా నిలిచింది. అయితే స్వచ్ఛంద సేవకులతో పాటుగా కార్యవర్గ సభ్యులందరూ వివిధ రకాలైన మార్గాలను అన్వేషించడం జరిగింది. అందులో ఒకటి కాన్బెర్రా బహుళ సాంస్కృతిక కార్యక్రమంలో తెలంగాణ సంప్రదాయ ఆహారాన్ని విక్రయించి డబ్బు సమకూర్చడం ఎంతో అభినందనీయం. తదుపరి స్థానిక వ్యాపార సంస్థలు మరియు పురప్రముఖులు చేయూతనివ్వడం ఎంతో శ్లాఘనీయం.

తెలంగాణ తెలుగు సంఘం ఇతర తెలుగు సంఘాలతో పాటు పనిచేస్తూ భారతీయ సంఘాలు FINACT, కాన్బెర్రా హిందూ మందిర్ మరియు India in the Cityలతో కూడా కలిసి పనిచేస్తూ ఉంది.

తెలంగాణ చరిత్ర, సంస్కృతి, చారిత్రాత్మక ప్రదేశాలు, చేతి చిత్రలేఖనం, కళలు, చేతివృత్తులు మొదలైనవి స్థానిక ప్రజలకు తెలియజేయాలన్న సంకల్పంతో భారతీయ హైకమిషన్ వారి సౌజన్యంతో బహుళ సాంస్కృతిక శాఖ నిర్వహించిన ప్రదర్శనలో ప్రదర్శన శాలను నిర్వహించడం జరిగింది.

మహాత్మాగాంధీ 150వ జన్మదినం సందర్భంగా భారతీయ హైకమిషన్ వారితో 150 మొక్కలు నాటడం జరిగింది.

Visit: http://www/actta.org.au Contact :members@actta.org.au

మొదటి సంవత్సరం ఆటుపోట్లకు నిలద్రొక్కుకొని దాతృత్వ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగింది. ANU లో ఒక సినిమా ప్రదర్శించి $2500 AUD డబ్బు ప్రోగుచేసి హైదరాబాదులోని 'లాలన' అనాథ శరణాలయానికి అందజేశాము. వరంగల్‌లోని నేషన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో చదువుకుంటున్న ఒక విద్యార్థికి రూ.50,000 ఆర్థిక సహాయం చేశాము.

తరువాత దూరదృష్టితో భవిషత్ ప్రణాళికలను రూపుదిద్దాలన్న ఆలోచనతో దాతృత్వ సేవలు మరింత విస్తృతపర్చాలని నిర్ణయం తీసుకున్నాము. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతిభా వంతులైన ప్రతికూల పరిస్థితలను ఎదుర్కొంటున్న విద్యార్థులకు ఎడ్యుకేషన్ స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం ప్రారంభించాము. గత సంవత్సరంలో కొన్ని జిల్లాల్లోని విద్యార్థులను గుర్తించి వారి 11వ మరియు 12వ తరగతి చదువులకు సహాయం అందజేయడం జరిగింది.

ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న ఆరుగురు వ్యక్తు లకు కూడా సహాయం చేయడం జరుగుతుంది.

ఇక్కడి సామాజిక సభ్యులందరూ ముందుకొచ్చి కొంత నగదు రూపంలో సహాయం అందిస్తే అక్కడి నిరుపేదల జీవితంలో పెద్ద మార్పు తెస్తుందని అర్థిస్తున్నాము.

ఎడ్యుకేషన్ స్కాలర్‌షిప్ కోసం ప్రత్యేక బ్యాంక్ ఖాతాను కూడా తెలవబడింది. సభ్యులెవరైనా సహాయం చేయాలంటే ఆ ఖాతాలో డబ్బు వేయవచ్చు.

కోవిడ్ సమయంలో FINACT వారితో కలిసి చాలామంది ANU మరియు UC విశ్వ విద్యాలయాలలోని విద్యార్థులకు సహాయం అందివ్వడం, మరో 150 మంది చిన్న కళాకారుల కుటుంబాలకు ఒక నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది.

ఇక్కడి తెలుగు సమాజంలో ఐక్యతను చూపడానికి TAC, NATA సంస్థలతో 2018లో వనభోజనాలు కార్యక్రమం నిర్వహించాము. దీపావళి పండుగ సందర్భంగా ఆస్ట్రేలియా పార్లమెంట్ భవనంలో తెలంగాణా సంస్కృతి, వారసత్వం తెలిపే ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరిగింది.

తెలంగాణ తెలుగు సంఘం ఇతర తెలుగు సంఘాలతో పాటు పనిచేస్తూ భారతీయ సంఘాలు FINACT, కాన్బెర్రా హిందూ మందిర్ మరియు India in the Cityతో కూడా కలిసి పనిచేస్తూ ఉంది.

తెలంగాణ చరిత్ర, సంస్కృతి, చారిత్రాత్మక ప్రదేశాలు, చేతి చిత్రలేఖనం, కళలు, చేతివృత్తులు మొదలైనవి స్థానిక ప్రజలకు తెలియజేయాలన్న సంకల్పంతో భారతీయ హైకమిషన్ వారి సౌజన్యంతో బహుళ సాంస్కృతిక శాఖ నిర్వహించిన ప్రదర్శనలో ప్రదర్శన శాలను నిర్వహించడం జరిగింది.

– రమేష్ కైల /..

## Founding Committee (Jan 2015 - Dec 2016)

President
**Swayamprakash Chintamani**

Vice President
**Sateesh Reddy Gade**

General Secretary
**Ramesh Kyla**

Joint Secretary
**Siddu Satya Gorla**

Treasurer
**Venkat Reddy Lingareddy**

Joint Treasurer
**Anil Alla**

Cultural Secretary
**Sekhar Sagangi**

Cultural Secretary
**Matta Reddy**

PRO
**Ashwin Gurrala**

Advisory Committee
**Shanthi Reddy**

ACT Government


**Andrew Barr MLA**
Chief Minister
Treasurer
Minister for Climate Action
Minister for Economic Development
Minister for Tourism

Member for Kurrajong




Mr Ramesh Kyla
President
ACT Telangana Association
Via email: president@actta.org.au

Dear ~~President~~ Ramesh Kyla

I would like to congratulate the ACT Telangana Association on its ongoing contribution to strengthening the rich culture of Telangana within the Canberra community and the continued philanthropy work for India.

The ACT Government values its strong ties with India, as reflected in Canberra's *International Engagement Strategy* and the ACT Telangana Association's objectives. The Association has supported the Telangana state among key sectors such as education, tourism and health. Canberra's continued engagement with India remains a highly valued priority.

It is my privilege and honour to be involved in the growing Telangana community in the ACT. I would like to extend my congratulations for all involved in raising funds at these charity events to support disadvantaged students of India. This is an outstanding achievement and would not have been possible without your passion and determination.

I wish to express my appreciation of the involvement of the ACT Telangana Association here in Canberra and for the wonderful contribution they make to our city.

Yours sincerely

Andrew Barr MLA
Chief Minister

16 June 2022


**ACT Legislative Assembly** London Circuit, GPO Box 1020, Canberra ACT 2601
+61 2 6205 0011 barr@act.gov.au
@ABarrMLA AndrewBarrMLA andrewbarrmla

**Dr.Shanthi Reddy,**
FINACT President



# సందేశం

2 జూన్ 2014 తెలంగాణ రాష్ట్రం అమలు లోకి వచ్చింది అన్న విషయం అందరికీ తెలుసు. గత 8 ఏళ్లలో తెలంగాణ ఎంతో అభివృద్ధి సాధించింది. చిన్న రాష్ట్రాలు ప్రగతికి మార్గం అని ఋజువు చేసింది తెలంగాణ. ఇవాళ తెలంగాణ దేశంలో ఎన్నో విషయాల్లో ముందుంది. ఇది మనందరికి ఎంత సంతోషమైన విషయం.

ఇదేవిధంగా, ఆస్ట్రేలియా రాజధానిలో మన అందరము కూడా తెలంగాణ సంఘం ఏర్పాటు చేసుకొని గత 8 సంవత్సరాలుగా తెలంగాణ దినోత్సవం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది.

ACT తెలంగాణ సంఘం ఎన్నో మంచి పనులు చేసింది. విద్యార్థులకు ఉపకార వేతనాలు, బతుకమ్మ పండుగ, తెలంగాణ సాంస్కృతిక ఉత్సవం, జాతీయ బహుళ సాంస్కృతిక ఉత్సవాల్లో పాల్గొనడం, ఇలాంటి కార్యక్రమాల ద్వారా మన రాష్ట్రాన్ని ఆస్ట్రేలియాలో అందరికి తెలిసేలా చేసింది. తెలంగాణాకి ఒక మంచి ఇమేజ్‌ని క్రియేట్ చేసింది. ఇది మనందరికి కూడా గర్వించదగిన విషయం.

గత 8 ఏళ్ళలో నలుగురు అధ్యక్షులు ACT తెలంగాణ సంఘాన్ని ప్రజాస్వామ్య మార్గంలో ఎలాంటి గొడవలు లేకుండా ముందుకు తీసుకెళ్ళడం గర్వించదగిన విషయం. అంతే కాక, మన మీరోజు, ఆంధ్ర మరియు తెలంగాణ ప్రజలు కలిసి పండుగలు జరుపుకోవడం చాలా ఆనందదాయకమైన విషయం. ఈ సంవత్సరం, రమేష్ కైలా గారి అధ్యక్షతన ఈ పుస్తకం రిలీజ్ చేయడం కూడా ఒక మంచి ప్రక్రియ. ఇంత మంచి పురోగతిని సాధించినందుకు కార్యనిర్వాహక సభ్యులకు అభినందనలు మరియు మీ భాగస్వామ్యం ద్వారా ఈ కార్యక్రమాలను గొప్పగా విజయవంతం చేసినందుకు సంఘం సభ్యులకు ధన్యవాదాలు. మన సంస్కృతి, భాష, పండుగలు మరియు సంప్రదాయాలను జరుపుకోవడంలో రాబోయే అనేక సంవత్సరాల కోసం సమాజం భవిష్యత్తులో ACT తెలంగాణకు పూర్తిగా మద్దతు ఇస్తుందని నేను కోరుకుంటున్నాను మరియు ఆశిస్తున్నాను. ఈ మాటలు చెప్పే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

# తెలంగాణ సాహిత్య అకాడమి
# Telangana Sahitya Akademi



JULURU GOWRI SHANKAR M.A.,
Chairman




**రమేష్ కైల**
ACT **తెలంగాణా సంఘం అధ్యక్షులు**
**కాన్బెర్రా, ఆస్ట్రేలియా.**

**మిత్రులు రమేష్ గారికి**

ACT తెలంగాణా సంఘం స్థాపించి దాదాపు ఎనిమిదేళ్లు కావస్తున్న సందర్భంగా మన భాష, సంస్కృతి, సంప్రదాయాలను గురించి ఒక పుస్తక రూపంలో ఇక్కడి తెలుగువారికి, స్థానికులకు తెలియజెప్పడానికి మీరు చేస్తున్న కృషి శ్లాఘనీయం. ఖండాంతరాలలో పరభాషా సంస్కృతితో సహజీవనం చేస్తూ మన భాష సంస్కృతిని కాపాడుకోవాలన్న మీలోని కృషి ఎంతో అభినందనీయం.

ఈ సంఘం స్థాపించిన దగ్గర నుండి తెలంగాణ ప్రజల మనోభావాలకు అద్దం పట్టి ఎన్నో ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఇక్కడ విద్యార్థులకు చేయూతనివ్వడం మీ నిబద్ధతకు, సమాజ సేవానిరతికి నిదర్శనం. ఈ సంవత్సరం ప్రత్యేకంగా ఆస్ట్రేలియా పార్లమెంట్ భవనంలో బతుకమ్మ పండగ నిర్వహిస్తున్నారన్న విషయం నాకు ఎంతో ఆనందం కలిగించింది. ఈ కార్యక్రమం జయప్రదం కావాలని, మీరంతా కలిసి భవిష్యత్తులో మరెన్నో ఉత్కృష్టమైన కార్యక్రమాలు నిర్వహించి భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆశిస్తూ..

జూలూరు గౌరీశంకర్


Kalabhavan, Ravindra Baharthi, Saifabad, Hyderabad, Telangana - 500 004, India
Ph : 040 29703142/52, email : tsakademi.2017@gmail.com, editor.punasa@gmail.com, tsaonline20@gmail.com

# విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | అధ్యక్షుని సందేశం | : | 5 |
| 2. | పూర్వ అధ్యక్షుని సందేశం | : | 8 |
| 3. | తెలంగాణ సాహిత్య అకాడమి అధ్యక్షుని సందేశం | : | 9 |
| 4. | ఏసీటీ తెలంగాణ సంఘ ఆవిర్భావం | : | 11 |
| 5. | మా మాట | : | 12 |
| 6. | తెలంగాణ భౌతిక స్వరూపం | : | 14 |
| 7. | తెలంగాణ సాంస్కృతిక వికాసం | : | 23 |
| 8. | భాషా వికాసం | : | 28 |
| 9. | మన భాష - మన యాస | : | 31 |
| 10. | తెలంగాణ సాహిత్య సాంస్కృతిక అకాడమీల కృషి | : | 34 |
| 11. | తెలంగాణ విశిష్ట దేవాలయాలు | : | 38 |
| 12. | చరిత్ర పుటల్లో తెలంగాణ | : | 52 |
| 13. | సాహిత్య తెలంగాణం | : | 56 |
| 14. | తెలంగాణ పండుగలు.. జాతరలు | : | 65 |
| 15. | తెలంగాణ రుచులు | : | 71 |
| 16. | తెలంగాణ జానపద కళలు, కళాకారులు | : | 73 |
| 17. | తెలంగాణ వైతాళికులు, ప్రముఖులు | : | 81 |
| 18. | తెలంగాణ ప్రముఖ పర్యాటక ప్రాంతాలు | : | 89 |

# ACT తెలంగాణ సంఘ ఆవిర్భావము

భారత స్వాతంత్ర్యం రాక ముందు ముస్లిం రాజుల పాలనలో, వచ్చిన తరువాత వివిధ రాజకీయ పార్టీల కుటిల నీతికి తలొగ్గి పేదరికంలో అణగారిన బ్రతుకులు స్వయం పరిపాలన కావాలని ఎంతగానో ఎదురు చూసారు. ఎన్నో మలుపులు తిరిగి సుమారు 15 ఏళ్ల అలుపెరుగని పోరాటంలో చివరికి గెలుపును సాధించిన తెలంగాణ రాష్ట్ర సమితి ఫలితమే తెలంగాణా ప్రత్యేక రాష్ట్ర విభజన. రాజకీయ, భౌగోళిక పరిస్థితులు కారణంగా 2014వ సంవత్సరంలో భారతదేశంలోని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండుగా విడిపోయిన తరువాత ఇక్కడి తెలంగాణవాదులు, సానుభూతిపరుల మనోభావాలకనుగుణంగా ACT తెలంగాణ సంఘం ఏర్పడింది. ప్రత్యేక తెలంగాణ సంఘం ఏర్పాటు చేసినా, ఇక్కడున్న తెలుగు సంఘాలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ వారు చేసే కార్యక్రమాలలో క్రియాశీలకంగా పాలుపంచుకొని తెలుగు భాష సంస్కృతులకు పెద్దపీట వేసి ముందుకెళ్తున్న సంస్థ ACTTA.

2014 డిశంబరు నెలలో కాన్బెర్రా ACT తెలంగాణ సంఘం తెలంగాణ రాష్ట్ర శాసన సభ, విధాన సభ అధ్యక్షుల సమక్షంలో స్థాపించబడింది. ఈ సంఘం యొక్క ముఖ్యోద్దేశ్యం తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలను పరిరక్షిస్తూ స్థానిక ప్రజా సంఘాలతో మమేకమై మన జన్మభూమికి ఉదారత, దాతృత్వంతో సహాయం అందించడం. గత ఎనిమిదేళ్లుగా ఎన్నో సాంస్కృతిక, ధార్మిక కార్యక్రమాలు చేపట్టి ఉభయ దేశాలలోని అనేక మంది తెలంగాణ బిడ్డలకు ఆర్థికంగా, నైతికంగా ఎంతో సహాయం చేయడం జరిగింది.

బహుళ సంస్కృతీ సంప్రదాయాలకు పట్టంగట్టే ఆస్ట్రేలియా దేశంలో తెలుగు భాష, సంస్కృతులను స్థానిక సంస్థల సహాయ సహకారాలతో విస్తరింపజేయడం ప్రధానోద్దేశ్యముగా ACT తెలంగాణ సంఘం ముందుకెళ్తోంది. ఈ పరంపరలో ప్రతి ఏటా స్థానిక సంస్థలతో పాటు ఇక్కడి ప్రజా నాయకులను ఆహ్వానించి బతుకమ్మ, బోనాల సాంస్కృతిక కార్యక్రమాలతో కూడిన తెలంగాణ చరిత్ర, సంస్కృతి, చారిత్రాత్మక ప్రదేశాలు, చేతి చిత్రలేఖనం, కళలు, చేతి వృత్తులు మొదలైనవి స్థానిక ప్రజలకు తెలియజేయాలన్న సంకల్పంతో భారతీయ హై కమిషన్ వారి సౌజన్యంతో బహుళ సాంస్కృతిక శాఖ నిర్వహించిన ప్రదర్శనలో ప్రదర్శన శాలను నిర్వహించడం జరిగింది.

(రమేష్ కైల)

# మా మాట

చరిత్ర సృష్టించడం ఒక ఎత్తైతే ఆ ఘట్టాలను అక్షర రూపంలో సమగ్రంగా సంఘటితపరచి భావితరాల వారికి అందివ్వాలన్న తపన, తలంపు ఎంతో శ్లాఘనీయమైనది. కాలక్రమంలో ఎందరో మహానుభావుల త్యాగనిరతికి ప్రతిఫలంగా భారతదేశ చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టానికి తార్కాణంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర సంస్కృతీ సాంప్రదాయాల నేపథ్యంతో ఒక పాశ్చాత్య దేశంలో పరభాషా సంస్కృతితో సహజీవనం చేస్తూ మన భాష, సంస్కృతులను కాపాడుకోవాలన్న ఉత్సాహాన్ని ఒక పుస్తక రూపంలో అందిస్తున్న ACT తెలంగాణా సంఘం కార్యవర్గం చేస్తున్న కృషి ఎంతో కొనియాడదగింది.

చారిత్రాత్మకంగా తెలంగాణ రాష్ట్రం ఎన్నో ఎత్తుపల్లాలను చూసింది. వివిధ మతాల ప్రజల జీవనశైలి తనలో ఇముడ్చుకొని ఒక సరిక్రొత్త జీవనసరళికి, ప్రత్యేకమైన మాండలీకానికి, సమూలమైన సంస్కృతికి దోహదపరచింది. అయితే వీటన్నిటినీ కలబోసి, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న చారిత్రాత్మక కట్టడాలు, వాటి వైభవాలు, భౌగోళికంగా తనకున్న స్థానం, దేవాలయాలు, సాహిత్యం, కళలు, కవులు, పండుగలు ఇంకా ఎన్నో విశేషాలతో కూడుకున్న ఈ సంచిక "తెలుగు పలుకుల తెలంగానం" ఒక అద్భుతమైన ప్రచురణని చెప్పాలి. ఈ పుస్తకం చదివిన వారు తెలంగాణ రాష్ట్రం గురించి సుమారు 80-90 శాతం తెలుసుకుంటారు. కొన్ని అంశాలను చదివినపుడు "ఓహో! తెలంగాణ ఇంత గొప్పదా?" అని ముక్కు మీద వ్రేలు వేసుకోకుండా ఉండరు.

తెలంగాణ రాష్ట్ర చరిత్ర విశేషాలతో పాటు గత ఏడేళ్ళుగా ACT తెలంగాణ సంఘం చేపట్టిన సాంస్కృతిక, ధార్మిక కార్యక్రమాలను వివరించే సజీవమైన చిత్రాలు ఇందులో పొందుపరచి చెప్పకుండానే ఇవన్నీ మన సంస్కృతిలో భాగమేయన్న పరమాద్భుతమైన సందేశం అందించారు కార్యవర్గం.

ఈ పుస్తక ప్రచురణకు అకుంఠిత దీక్షతో అహోరాత్రుల మాతో పనిచేసి, సమన్వయంతో సరైన సూచనలిచ్చి మాకు సహకరించిన ACT తెలంగాణా అధ్యక్షులు **శ్రీ కైల రమేష్ గారికి** మరియు వారి కార్యవర్గానికి కృతజ్ఞతాభినందనలు. పుస్తక రూపకర్త **శ్రీ బెందాళం కృష్ణారావు గారికి** మరియు పుస్తకాన్ని అందంగా తీర్చిదిద్దడమే కాకుండా ఎన్నో విధాలుగా సహాయం అందించిన **శ్రీ వై. శ్రీనివాసరావు (నివాస్) గారికి** శతాధిక వందనాలు.

ఈ పుస్తకం ప్రతి తెలుగువారింట వెలుగు నింపి తెలంగాణ జానపదాల వలె జనపదమై నిలుస్తుందని ఆశిద్దాం.

**సంపాదక వర్గం**








## BRIEF HISTORY OF THE ACTTA

Following the formation of Telangana as the 29th state of India on 2 June 2014, a number of Telanganites based in Canberra have expressed keen interest and a strong desire to start a new organisation to represent Telangana and share our culture, history and beauty of the region with the local community in Canberra. Subsequently, several of the community members have come forward voluntarily to help set up the new association. Following several rounds of consultations with the community members, the association was formally registered as a not-for-profit organisation on 4 December 2014.

# తెలంగాణ భౌతిక స్వరూపం




తెలంగాణ రాష్ట్రం దక్కను పీఠభూమిలో భాగంగా, తూర్పు కనుమలకు పశ్చిమంగా ఉంది. ఈ ప్రాంతము సముద్రమట్టం నుంచి సరాసరిన 1500 అడుగుల ఎత్తున ఉండి ఆగ్నేయానికి వాలి ఉంది. ఈ రాష్ట్రపు దక్షిణ భాగంలో ప్రధానముగా కృష్ణా, తుంగభద్ర నదులు ప్రవహిస్తుండగా, ఉత్తర భాగంలో గోదావరి నది ప్రవహిస్తున్నది. కృష్ణా, తుంగభద్ర నదులు దక్షిణమున ఈ రాష్ట్రాన్ని ఆంధ్ర ప్రదేశ్‌లోని రాయలసీమ నుంచి వేరుచేస్తున్నవి. ఈ రాష్ట్ర విస్తీర్ణం 1,14,840 చదరపు కిలోమీటర్లు. తెలంగాణలో భౌగోళికంగా మహ బూబ్ నగర్ జిల్లా పెద్దది కాగా, హైదరాబాదు చిన్నది. తెలంగాణకు సముద్రతీరం లేదు. ఈ రాష్ట్రం కృష్ణా, గోదావరి నదుల పరీవాహక ప్రాంతంలోకి వస్తుంది.

## గోదావరి నది

ద్వీపకల్ప నదులన్నింటిలో ఇది అతిపెద్ద నది. మహారాష్ట్ర నాసిక్ లోని త్రయంబకంలో జన్మించి ఆదిలాబాద్ జిల్లా బాసర వద్ద తెలంగాణలోకి ప్రవేశించి కరీంనగర్, వరంగల్, నిజామాబాద్, ఖమ్మం మీదుగా 1465 కి.మీ. ప్రయాణించి ఆంధ్ర ప్రదేశ్ లోని బంగాళాఖాతంలో కలుస్తుంది. ప్రాణహిత, మంజీరా, కిన్నెరసాని, ఇంద్రావతి, శబరి, సీలేరు, వార్ధా, పెన్‌గంగ, వెయిన్‌గంగ మొదలైన ఉపనదులు కలిగివున్న ఈ నదిపై కరీంనగర్‌లో ఇచ్ఛంపల్లి, ఎల్లంపల్లి ప్రాజెక్టులు, వరంగల్‌లో దేవాదుల ఎత్తిపోతల పథకం, పీవీ నర్సింహారావు పథకం, ఖమ్మంలో దుమ్ముగూడెం ప్రాజెక్టు మొదలైనవి నిర్మిచబడ్డాయి.

## కృష్ణా నది

ఇది తెలంగాణలోని రెండో అతిపెద్ద నది. పశ్చిమ కనుమలులోని మహాబలిపురం వద్ద జన్మించి, మహబూబ్‌నగర్ జిల్లా మఖ్తల్ మండలంలోని తంగడి గ్రామం వద్ద తెలంగాణలోకి ప్రవేశించి, నల్లగొండ జిల్లా మీదుగా ప్రయాణించి ఆంధ్ర ప్రదేశ్ లోని హంసలదీవి వద్ద బంగాళాఖాతంలో కలుస్తుంది. డిండి, కొయినా, ఘటప్రభ, మలప్రభ, దూద్‌గంగ, భీమ, తుంగభద్ర, మున్నేరు, మూసీ మొదలైన ఉపనదులు కలిగివున్న ఈ నదిపై మహబూబ్‌నగర్‌లో జూరాలా ప్రాజెక్టు, నల్లగొండలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు మొదలైనవి నిర్మిచబడ్డాయి.

## ఉపనదులు

**1. తుంగభద్ర:** కృష్ణానదికి గల ఉపనదులలో ఒకటైన తుంగభద్ర నది కర్నాటకలోని వరాహ కొండల్లో తుంగ, భద్ర అనే రెండు నదుల కలయిక వలన జన్మిస్తుంది. మహబూబ్‌నగర్‌లోని ఆలంపూర్ వద్ద తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించి, ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో సంగమే శ్వరం వద్ద కృష్ణా నదితో కలుస్తుంది. దీనికి కుముద్వతి, వరద, వేదవతి ఉపనదులు ఉన్నాయి.

**2. మంజీరా నది:** గోదావరి నదికి గల ఉపనదులలో ఒకటైన మంజీరా నది మహారాష్ట్రలోని 'బాలాఘాట్' పర్వతాల్లో జన్మించి, అక్కడ నుంచి ఆగ్నేయ దిశగా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల ద్వారా ప్రవహించి, తెలంగాణ రాష్ట్రంలోని మెదక్ జిల్లాలోకి ప్రవేశిస్తోంది. ఆ తర్వాత నిజామాబాద్ జిల్లాలో కొంత దూరం ప్రవహించి పోచంపాడు వద్ద గోదావరి నదిలో కలుస్తోంది. దీని పొడవు 644 కి.మీ. ఈ నదిపై నిజామాబాద్ జిల్లాలోని అచ్చంపేట సమీపంలో నిజాంసాగర్ ప్రాజెక్టు, మెదక్ జిల్లాలోని సంగారెడ్డి పట్టణ సమీపంలో సింగూర్ డ్యాం నిర్మించడం జరిగింది.

**3.మూసీ నది:** కృష్ణానదికి గల ఉపనదులలో ఒకటైన మూసీ నది రంగారెడ్డి జిల్లా శివారెడ్డిపేట వద్ద అనంతగిరి కొండల్లో జన్మించి, హైదరాబాద్ నుండి ప్రవహించి నల్లగొండ జిల్లాలోని వాడపల్లి వద్ద కృష్ణానదిలో కలుస్తుంది. దీనిని గండిపేట చెరువు అని కూడా అంటారు. 1920లో ఈ నది పైన ఉస్మాన్‌సాగర్ డ్యామ్‌ను నిర్మించబడింది. ఈసా, ఆలేరు అనేవి దీనికి ఉపనదులు.

**4.డిండి నది:** కృష్ణానదికి గల ఉపనదులలో ఒకటైన డిండి నది మహబూబ్‌నగర్‌లో షాబాద్ గుట్టలో జన్మించి దేవరకొండ ఏలేశ్వరం వద్ద కృష్ణానదిలో కలుస్తుంది. దీని పొడవు 153 కి.మీ.

**5.ప్రాణహిత నది:** గోదావరినదికి గల ఉపనదులలో ఒకటైన ప్రాణహిత నది మధ్యప్రదేశ్‌లోని సాత్పురా పర్వతాలలో పెన్‌గంగా, వైన్‌గంగా, వార్ధా నదుల కలయిక వలన ఏర్పడి, మహారాష్ట్ర, ఛత్తీస్ గఢ్ ద్వారా ప్రయాణించి, ఆదిలాబాద్ సరిహద్దు ద్వారా



ప్రవహిస్తూ కరీంనగర్ జిల్లాలోకి ప్రవేశించి, మహదేవ్‌పూర్ మండలంలోని కాళేశ్వరం వద్ద గోదావరి నదితో కలుస్తోంది. ఈ నదిపై ప్రాణహిత చేవెళ్ళ ఎత్తి పోతలపథకం నిర్మించబడింది.

**6.కిన్నెరసాని:** గోదావరినదికి గల ఉపనదులలో ఒకటైన కిన్నెర సాని నది వరంగల్ జిల్లాలో మేడారం-తాడ్వాయి కొండసానువుల్లో జన్మించి ఆగ్నేయ దిశగా ఖమ్మం జిల్లా ద్వారా ప్రవహిస్తూ భద్రాచలంకు సమీపాన గల బూర్గంపాడు, వేలేరు గ్రామాల మధ్య గోదావరితో కలుస్తోంది. సుమారు 96 కి.మీ. పొడవున్న కిన్నెరసాని ఉపనది 'ముర్రేడు'.

**7.మున్నేరు:** కృష్ణానది ఉపనదులలో ఒకటైన మున్నేరు నది వరంగల్ జిల్లా పాకాల చెరువు నుంచి బయలుదేరి వరంగల్, ఖమ్మం జిల్లాల ద్వారా ప్రవహించి అంధ్రప్రదేశ్‌లోని కృష్ణాజిల్లా నందిగామ తాలూకాలోని ఏలూరు గ్రామం వద్ద కృష్ణానదిలో కలుస్తోంది. సుమారు 198 కి.మీ. పొడవున్న ఈ నదికి వైరా, కట్లేరు దీని ముఖ్యమైన ఉపనదులుగా ఉన్నాయి.

**8.పాలేరు నది:** కృష్ణానదికి గల ఉపనదులలో ఒకటైన పాలేరు నది వరంగల్ జిల్లా దక్షిణ భాగంలోని బాణాపురం ప్రాంతంలో పుట్టి నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో ప్రయాణించి ఆంధ్రప్రదేశ్ కృష్ణాజిల్లాలోని జగ్గయ్యపేట వద్ద కృష్ణానదిలో కలుస్తుంది. సుమారు 145 కి.మీ. పొడవున్న ఈ నదిపై నిజాంల కాలంలో ఖమ్మం జిల్లాలోని 'పాలేరు' పట్టణ సమీపంలో రిజర్వాయర్ నిర్మించబడింది.

**9.భీమా నది:** కృష్ణానదికి గల ఉపనదులలో ఒకటైన భీమా నది మహారాష్ట్రలోని పశ్చిమ కనుమలలో పుట్టి ఆగ్నేయ దిక్కుగా మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల గుండా 725 కిలోమీటర్ల దూరము ప్రవహించి కృష్ణా నదిలో కలుస్తుంది.

**10.పెన్ గంగ:** గోదావరినదికి గల ఉపనదులలో ఒకటైన పెన్ గంగ నది అదిలాబాదు గుండా ప్రవహిస్తుంది.

**11.వైరా నది:** ఇది ఖమ్మం జిల్లాలో ప్రవహించే చిన్న నది.

**12.తాలిపేరు నది:** గోదావరినదికి గల ఉపనదులలో ఒకటైన తాలిపేరు నది ఖమ్మం జిల్లాలో చర్ల మండలంలో జన్మించి, ఆంధ్రప్రదేశ్ లో గోదావరి నదిలో కలుస్తుంది. దీనిపై తాలిపేరు ప్రాజెక్టు నిర్మించబడింది.

## అడవులు

ఆదిలాబాదు, ఖమ్మం, వరంగల్ జిల్లాలలోఅడవులు అధికంగా ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లా అగ్నేయప్రాంతం, నల్గొండ జిల్లా నైరుతి ప్రాంతంలో విస్తరించియున్న అమ్రాబాదు పులుల అభయా రణ్యం దేశం లోనే పెద్దది. 27ఠ మెదక్, నిజామాబాదు జిల్లాలలో, నల్గొండ ఆగ్నేయ భాగంలోని దేవరకొండ డివిజన్‌లో కూడా అడవులు ఉన్నాయి. నల్లమల అటవీ రక్షిత ప్రాంతం, మంజీరా అభయారణ్యం, కిన్నెరసాని అభయా రణ్యం, కవ్వాల్ వన్య ప్రాణుల అభయారణ్యం ఈ ప్రాంతంలోని రక్షిత అరణ్యాలు.

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 31 జిల్లాలు ఉన్నాయి. 1948లో హైదరాబాదు రాష్ట్రం ఏర్పడే నాటికి 8 జిల్లాలు ఉండగా, 1956లో ఖమ్మం జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ఉన్నప్పుడు 1978లో రంగా౼ ఒడ్డి జిల్లా నూతనంగా ఏర్పాటు చేశారు.

ఈ రాష్ట్రంలో ఆదిలాబాదు జిల్లా ఉత్తరాన ఉండగా పశ్చిమ సరిహద్దులో ఆదిలాబాదుతో పాటు నిజామాబాదు, మెదక్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలు ఉన్నాయి. ఈశాన్య సరిహద్దులో కరీం నగర్, వరంగల్, ఖమ్మం జిల్లాలు ఉన్నాయి. దక్షిణమున మహబూబ్ నగర్ జిల్లా, ఆగ్నేయమున నల్గొండ జిల్లా సరిహద్దుగా ఉంది. ఖమ్మం జిల్లా తెలంగాణకు అతి తూర్పున ఉన్న జిల్లాగా పేరుగాంచింది. తెలంగాణ రాష్ట్రపు భౌగోళిక సరిహద్దు లేని ఏకైక జిల్లా హైదరాబాదు.

కర్ణాటక సరిహద్దుగా 3 జిల్లాలు, మహారాష్ట్ర సరిహద్దుగా 3 జిల్లాలు, ఛత్తీస్‌ఘఢ్ సరిహద్దుగా 2 జిల్లాలు, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుగా 3 జిల్లాలు ఉన్నాయి.



# ఆర్థిక పరిస్థితి

తెలంగాణలో హైదరాబాదు జిల్లా ఆర్థికంగా ముందంజలో ఉండగా ఆదిలాబాదు జిల్లా వెనుకబడి ఉంది. రాష్ట్రంలోని మొత్తం జీడిపిలో సేవారంగం వాటా 59.01% ఉంది. వ్యవసాయరంగంలో 55.7% మంది పనిచేస్తుండగా, సేవారంగంలో 32.6%, పారిశ్రామిక రంగంలో 11% పనిచేస్తున్నారు. హైదరాబాదు జిల్లా నుంచి సేవారంగంలో సింహభాగం వాటా లభిస్తుండగా, పారిశ్రామిక రంగం నుంచి హైదరాబాదు పరిసరాలలోని రంగారెడ్డి జిల్లా ప్రాంతం నుంచి, మెదక్ జిల్లా పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతం నుంచి, మహబూబ్‌నగర్ జిల్లా కొత్తూరు ప్రాంతం నుంచి లభిస్తుంది.

### తలసరి ఆదాయం :

తెలంగాణ ప్రాంతపు ప్రజల తలసరి ఆదాయం రూ.36082గా ఉంది. జిల్లాల వారీగా చూస్తే, హైదరా బాదులో అత్యధికంగా ఉండగా ఆదిలాబాదు, మహబూబ్ నగర్ జిల్లాల తలసరి ఆదాయం అత్యల్పంగా ఉంది.



### ఖనిజాలు :

తెలంగాణలో అనేక ఖనిజ నిక్షిప్తమై ఉన్నాయి. కరీంనగర్, ఖమ్మం, వరంగల్, ఆదిలాబాదు జిల్లాలలో బొగ్గు గనులు, ఆదిలాబాదు, నిజామాబాద్, వరంగల్ ప్రాంతాలలో ముడి ఇనుము, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాలలో ముగ్గు రాయి, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలలో సున్నపురాయి నిక్షేపాలు విస్తృతంగా వ్యాపించి ఉన్నాయి.

### పరిశ్రమలు :

హైదరాబాదు, పరిసరాలలో అన్ని రకాల పరిశ్రమలు ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా తాండూరులో, నల్గొండ జిల్లా మిర్యాలగూడ



ప్రాంతంలో సిమెంటు పరిశ్రమలు అధికంగా ఉన్నాయి. మహబూబ్ నగర్ జిల్లా కొత్తూరులో పారిశ్రామికవాడ ఉంది. మెదక్ జిల్లా పటాన్‌చెరు ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందింది. బోధన్ లో చక్కెర కర్మాగారం, సిర్పూర్‌లో కాగితం పరిశ్రమ, కొత్తగూడెంలో ఎరువుల పరిశ్రమ ఉంది.

## విద్యుత్ కేంద్రాలు :

1921లో హుస్సేన్‌సాగర్ విద్యుత్ కేంద్రం స్థాపించబడింది. 1930లో నిజాంసాగర్ జలవిద్యుత్ కేంద్రం స్థాపితమైంది. 1956లో నాగార్జునసాగర్ నిర్మించిన పిదప విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించారు. 1983లో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు జలాశయానికి ప్రాజెక్టుగా మార్చి జలవిద్యుత్ కేంద్రంగా మార్చారు. 2011లో ప్రియదర్శినీ జూరాలా



ప్రాజెక్టులో కూడా విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమైంది. పాల్వంచలో కొత్తగూడెం థర్మల్ విద్యుత్ కేంద్రం ఉంది. గట్టు ప్రాంతంలో భారీ సౌరవిద్యుత్ కేంద్రం స్థాపించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

## వ్యవసాయం:

ప్రాచీన కాలంలో ముఖ్యంగా కాకతీయుల కాలంలో తెలంగాణ ప్రాంతం వ్యవసాయికంగా బాగా అభివృద్ధి చెందింది. వ్యవసాయాభివృద్ధి కోసం కాకతీయులు నిర్మించిన పలుచెరువులు నేటికీ కనిపిస్తున్నాయి. రెండొబేతరాజు కేసరి సముద్రం నిర్మించగా, గణపతిదేవుడు దేశం (తెలంగాణ) నలుమూలలా పలు భారీ చెరువులను నిర్మించాడు. గణపతిదేవుడి సేనాని రేచర్ల రుద్రుడు ప్రఖ్యాతిగాంచిన రామప్ప చెరువును త్రవ్వించాడు. తెలంగాణ ప్రాంతంలో సువాసనలువెదజల్లే బియ్యం పండుతున్నట్లు అప్పట్లోనే సాహితీవేత్తలు పేర్కొన్నారు. కుతుబ్‌షాహీ, ఆసఫ్‌జాహీల కాలంలో కూడా ఈ ప్రాంతం వ్యవసాయంలో పేరుగాంచింది. 1914లో వ్యవసాయాభి వృద్ధి కోసం సహకార వ్యవస్థను ఏర్పాటుచేశారు. నిజాంసాగర్ (1935) జలాశయం, అలీసాగర్, ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్, గండిపేట చెరువుల నిర్మాణం జరిగింది. నిజామాబాద్ జిల్లా రుద్రూర్లో ప్రాంతీయ చెరుకు, వరి పరిశోధనా స్థానము (1935) ఏర్పాటు చేశారు. ప్రస్తుతం మహబూబ్‌నగర్ జిల్లాలో వరి, జొన్నలు, కందులు, ఆదిలాబాదు జిల్లాలో ప్రత్తి, నిజామాబాదు జిల్లాలో వరి, చెరుకు, మొక్కజొన్న, కరీంనగర్ జిల్లాలో వరి, ప్రత్తి, మెదక్ జిల్లాలో వరి, మొక్కజొన్న, వరంగల్ జిల్లాలో ప్రత్తి, వరి, నల్గొండ జిల్లాలో వరి, ప్రత్తి, రంగారెడ్డి జిల్లాలో వరి, కందులు అధికంగా పండుతాయి. తెలంగాణ ఏర్పడిన



తర్వాత ప్రాజెక్టుల ద్వారా 70 లక్షల ఆయకట్టుకు పుష్కలమైన సాగునీరు అందుతున్నది. మరో 15.71 లక్షల ఆయకట్టు స్థిరీకరణ జరిగింది.

# రవాణా సౌకర్యాలు

## రోడ్డు రవాణా

దేశంలోనే పొడవైన 44వ నెంబరు (శ్రీనగర్-కన్యాకుమారి) జాతీయ రహదారి (జాతీయ రహదారి 7 కన్యాకుమారి-వారణాసి, జాతీయ రహదారి 44 కలిసి ఉంటాయి), 65వ నెంబరు (పూణె-విజయవాడ) జాతీయ రహదారి, జాతీయ రహదారి 63 నిజామాబాదు-జగదల్‌పూర్, హైదరాబాదు-భూపాలపట్నం జాతీయ రహదారి 202, వంటి జాతీయ రహదారులు ఈ రాష్ట్రం గుండా వెళ్ళుచున్నవి.

## రైలు రవాణా :

సికింద్రాబాదు, కాజీపేటలు తెలంగాణలోని రైల్వేజంక్షన్లు. సికింద్రాబాదు దక్షిణ మధ్య రైల్వే యొక్క ప్రధాన కేంద్రము, డివిజన్ కేంద్రము. హైదరాబాదు/సికింద్రాబాదు నుంచి దేశంలోని అన్ని ప్రధాన ప్రాంతాలకు రైళ్ళు ఉన్నాయి. నిజాంల కాలంలో 1874లో వాడి నుండి హైదరాబాదుకు రైలుమార్గం వేయబడింది. సికింద్రాబాదు-విజయవాడ మార్గం 1886లో పూర్తయింది. కాచి గూడ నుండి కామారెడ్డి, నిజామాబాద్, బాసర, నాందేడ్, ఔరంగ బాద్‌ల మీదుగా మన్మాడ్ వరకు గోదావరి వ్యాలీ రైలు మార్గం 1899లో మొదలు పెట్టి 1901లో ప్రారంభమైంది. సికింద్రాబాదు నుంచి మహబూబ్‌నగర్, కర్నూలు మీదుగా బెంగుళూరుకు, స్వాతంత్ర్యానంతరం బీబీనగర్ నుంచి నడికుడికి మార్గాలు వేశారు. నూతనంగా గద్వాల నుంచి రాయచూర్ మార్గం 2013, అక్టోబరు 12 ప్రారంభమైంది. దేవరకద్ర నుంచి రాయచూరు, నిజామాబాద్ నుంచి పెద్దపల్లితో సహా పలు మార్గాలు నిర్మాణంలో ఉన్నాయి.

హైదరాబాదు-వాడి, సికింద్రాబాదు-కాజీపేట, సికింద్రాబాదు-విజయవాడ, కాచిగూడ-సికింద్రాబాద్-నిజామాబాదు-నాందేడ్-మన్మాడ్, సికింద్రాబాదు-డోన్, వికారాబాదు-పర్బని, కాజీపేట-బల్లార్షా, గద్వాల-రాయచూరు రైలుమార్గాలు తెలంగాణలో విస్తరించి యున్నాయి. సికింద్రాబాదు, కాజీపేట రైల్వే జంక్షన్లు దక్షిణ మధ్య రైల్వేలో ముఖ్య కూడళ్ళుగా పేరెన్నికగన్నవి.

## వాయు రవాణా :

రంగారెడ్డి జిల్లాలోని శంషాబాదులో రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఉంది. ఇక్కడి నుంచి దేశంలోని పలు ప్రాంతాలకు, విదేశాలకు వెళ్ళడానికి సదుపాయం ఉంది. ఈ విమానాశ్రయం అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ విమానాశ్రయంగా పలుసార్లు అవా ర్డులు పొందినది. విమానాశ్రయ ఏర్పాటుకు ముందు బేగంపేటలో డొమెస్టిక్ విమానాశ్రయం ఉండేది. వరంగల్, నిజామాబాదు, రామ గుండంలలో కూడా విమానాశ్రయాలు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఉంది.

## వ్యవసాయం :

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమైన పంట వరి. రెండో ప్రధాన పంట జొన్నలు.



ప్రాజెక్టులు, నదులు, కాలువలు ఉన్న ప్రాంతాలలో వరి అధికంగా పండు తుంది. జొన్నల ఉత్పత్తిలో మహబూబ్ నగర్, మెదక్, ఆదిలాబాదు జిల్లాలు తొలి మూడు స్థానాలలో ఉన్నాయి. కందుల ఉత్పత్తికి మహబూబ్‌నగర్ జిల్లా కోడంగల్ నియోజకవర్గం, రంగారెడ్డి జిల్లా తాండూరు నియోజకవర్గం పేరుగాంచాయి. మొక్క జొన్న ప్రధానంగా మహబూబ్‌నగర్, మెదక్, కరీంనగర్, నిజామా బాదు, వరంగల్ జిల్లాలో పండుతుంది. పెసర్ల పంటలో మెదక్ జిల్లా అగ్రస్థానంలో ఉంది. నూనెగింజల ఉత్పత్తిలో మహబూబ్‌నగర్ జిల్లా ప్రథమ స్థానంలో ఉండగా నిజామాబాదు జిల్లా తర్వాతి స్థానంలో ఉంది. చెరుకు ఉత్పత్తిలో మెదక్ జిల్లా తెలంగాణలో తొలి స్థానంలో ఉంది. మిరపపంటలో ఖమ్మం జిల్లా అగ్రస్థానం పొందగా, పత్తి ఉత్పత్తిలో ఆదిలాబాదు జిల్లా ముందంజలో ఉంది. పొగాకు, ఉల్లి సాగులో మహబూబ్ నగర్ జిల్లా ప్రథమస్థానంలో ఉంది. మొత్తం సాగుభూమి విస్తీర్ణంలో భౌగోళికంగా పెద్ద జిల్లా అయిన మహ బూబ్‌నగర్ అగ్రస్థానంలో ఉండగా పూర్తిగా నగర ప్రాంతమైన హైదరాబాదు జిల్లాలో ఎలాంటి సాగుభూమి లేదు. తెలంగాణలోని వ్యవసాయాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ పర్యవేక్షిస్తుంది.

### విద్యా సంస్థలు :

1959లో వరంగల్లో నిట్ (NIT) జాతీయ సాంకేతిక విశ్వ విద్యాలయం స్థాపించబడింది. 1919లో హైదరాబాదులో ఉస్మా నియా విశ్వవిద్యాలయం, 1964లో ఎన్.జీ.రంగా విశ్వవిద్యాల యం, జే.ఎన్.టి.యూ, 1974లో హైదరాబాదు విశ్వవిద్యాలయం, 1976లో వరంగల్‌లో కాకతీయ విశ్వవిద్యాలయం ప్రారంభించ బడినవి. 2000 తర్వాత ప్రతి జిల్లాలో విశ్వవిద్యాలయం ఉండాలనే సంక ల్పంతో నిజామాబాదులో తెలంగాణ విశ్వవిద్యాలయం, మహబూబ్‌నగర్‌లో పాలమూరు విశ్వవిద్యాలయం, కరీంనగర్‌లో శాతవాహన విశ్వవిద్యా లయం, నల్గొండలో మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ప్రారంభించబడ్డాయి. హైదరా బాదులో టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్

### హైదరాబాదు జిల్లాలో

● ఆచార్య ఎన్.జీ.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయము, హైద రాబాద్ ● డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైద రాబాద్ ● జవహర్లాల్ నెహ్రూ టెక్నాలాజికల్ విశ్వవిద్యాలయం, హైద రాబాద్ ● జవహర్లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వ విద్యాలయం, హైదరాబాద్ ● మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ విశ్వ విద్యాలయం, హైదరాబాద్ ● ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైద రాబాద్ ● పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ● హైదరాబాద్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ● ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, హైదరాబాద్

### వరంగల్ జిల్లా

● కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్

### నిజామాబాదు జిల్లా

● తెలంగాణ విశ్వవిద్యాలయం, నిజామాబాద్

### నల్గొండ జిల్లా

● మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, నల్గొండ
కరీంనగర్ జిల్లా ● శాతవాహన విశ్వవిద్యాలయం, కరీంనగర్
● కుర్రం విశ్వవిద్యాలయం, హైదరాబాద్

### మహబూబ్‌నగర్ జిల్లా

● పాలమూరు విశ్వవిద్యాలయం




## రాష్ట్ర చిహ్నాలు

- తెలంగాణ రాష్ట్ర వృక్షంగా-జమ్మిచెట్టు
- రాష్ట్ర పండు-మామిడి పండు,
- రాష్ట్ర గీతం-జయ జయహే తెలంగాణ,
- రాష్ట్ర చిహ్నం-తెలంగాణ అధికారిక చిహ్నం,
- రాష్ట్ర భాష-తెలుగు, ఉర్దూ
- రాష్ట్ర జంతువు-జింక,
- రాష్ట్ర పక్షిగా-పాలపిట్ట,
- రాష్ట్ర పుష్పంగా తంగేడు పువ్వు,
- రాష్ట్ర చేప-కొర్రమట్ట (కొర్రమీను )
- రాష్ట్ర క్రీడ-కబడ్డీను రాష్ట్ర ప్రభుత్వం ఖరారుచేసింది.

### స్వాతంత్ర్యం తర్వాత నుంచి ప్రత్యేక రాష్ట్రం వరకూ ...

- 1948, సెప్టెంబర్ 13 ఆపరేషన్ పోలోలో భాగంగా భారత యూనియన్ సైన్యం నిజాం సంస్థానంలో ప్రవేశించింది.
- 1948, సెప్టెంబరు 17: నిజాం కబంధహస్తాల నుంచి విముక్తిపొందింది.
- 1948, ఆగస్టు 22: నిజాం వ్యతిరేక ఉద్యమకారుడు షోయబుల్లాఖాన్ హత్య జరిగింది.
- 953, ఆగస్టు 25: తెలంగాణ వైతాళికుడిగా పేరుపొందిన సురవరం ప్రతాపరెడ్డి మరణించాడు.
- 1955, డిసెంబరు 10: నాగార్జున సాగర్ ప్రాజెక్టు శంకుస్థాపన జరిగింది.
- 1956, ఫిబ్రవరి 20: తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల నాయకుల మధ్య పెద్దమనుషుల ఒప్పందం కుదిరింది.
- 1956, నవంబరు 1: తెలంగాణ ప్రాంతం ఆంధ్రప్రదేశ్‌లో భాగమైంది.
- 1961, ఫిబ్రవరి 6: తెలంగాణకు చెందిన సమరయోధుడు, రచయిత వట్టికోట ఆళ్వారుస్వామి మరణించాడు.
- 1963,జూలై 26: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది.
- 1967, ఫిబ్రవరి 24: హైదరాబాదు రాజ్యపు చివరి నిజాం ఉస్మాన్ అలీఖాన్ మరణించాడు.
- 1967, ఏప్రిల్ 11: హైదరాబాదులో ఈసీఐఎల్ స్థాపించబడింది.
- 1967, ఆగస్టు 4: నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రారంభించబడింది.
- 1969, ఫిబ్రవరి 28: ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర సాధన ధ్యేయంగా యువకులు, మేధావి వర్గాలు కలిసి హైదరాబాదులో తెలంగాణా ప్రజాసమితిని స్థాపించారు.
- **1969, మార్చి 29:** ముల్కీ నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది.
- **1970, జూలై 24:** తెలంగాణ పితామహుడిగా పేరుపొందిన కొండా వెంకట రంగారెడ్డి మరణించాడు.
- **1971, సెప్టెంబరు 30:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పి.వి.నరసింహారావు పదవి చేపట్టాడు.
- **1973, డిసెంబరు 12:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా జలగం వెంగళరావు పదవిలోకి వచ్చాడు.
- **1976, మార్చి 31:** తెలంగాణ సాయుధపోరాట యోధుడు, కమ్యూనిస్టు నాయకుడు రావి నారాయణరెడ్డి మరణించాడు.
- **1976, సెప్టెంబరు 24:** నిజాం వ్యతిరేక పోరాటయోధుడు పండిత్ నరేంద్రజీ మరణించాడు.
- **1976, మే 12:** సమరయోధుడు, రచయిత, రాజకీయ నాయకుడు మందుముల నరసింగరావు మరణించాడు.

- **1978: ఏప్రిల్ 6:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మర్రి చెన్నారెడ్డి పదవిలోకి వచ్చాడు.
- **1978, ఆగస్టు 15:** హైదరాబాదు జిల్లాలోని గ్రామీణ ప్రాం తాలను విడదీసి రంగారెడ్డి జిల్లా ఏర్పాటు చేయబడింది.
- **1991, జూన్ 21:** తెలంగాణ ప్రాంతానికి చెందిన పి.వి.నరసింహారావు ప్రధానమంత్రి పదవి చేపట్టాడు.
- **2000, మార్చి 7:** హోంశాఖ మంత్రిగా పనిచేసిన ఎలిమినేటి మాధవరెడ్డి నక్సలైట్ల దురాగతాలకు బలయ్యాడు.
- **2007, ఏప్రిల్ 16:** హైదరాబాదు నగరపాలక సంస్థ స్థానంలో "గ్రేటర్ హైదరాబాదు" (హైదరాబాదు మహానగరపాలక సంస్థ) ఏర్పడింది.
- **2008, మార్చి 15:** రంగారెడ్డి జిల్లా శంషాబాదులో అంతర్జాతీయ విమానాశయం ప్రారంభించబడింది.
- **2009, అక్టోబరు 19:** దేశంలోనే అతిపొడవైన ఫ్లైఓవర్ (పి.వి.నరసింహారావు ఎక్స్‌ప్రెస్ వే) హైదరాబాదులో ప్రారంభమైంది.
- **2009, నవంబరు 29:** ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర సాధనకై కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిరాహారదీక్ష మొదలైంది.
- **2009, డిసెంబరు 9:** భారత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను మొదలుపెడుతున్నట్లు ప్రకటించింది. దాని తో కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిరాహారదీక్ష విరమించాడు.
- **2011, మార్చి 10:** ప్రత్యేక తెలంగాణకై ట్యాంక్‌బండ్‌పై మిలియన్ మార్చ్ ఉద్యమం నిర్వహించబడింది.
- **2013, జూలై 30:** ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకై కాంగ్రెస్ వర్కింగ్ కమిటి తీర్మానం చేసింది.
- **2013, అక్టోబరు 3:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును కేంద్ర మంత్రిమండలి ఆమోదించింది.
- **2013, డిసెంబరు 5:** తెలంగాణ ఏర్పాటు ముసాయిదా బిల్లును కేంద్రకేబినెట్ ఆమోదించింది.
- **2014, జనవరి 7:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బిల్లుకు కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది.
- **2014, ఫిబ్రవరి 13:** తెలంగాణ ఏర్పాటు (ఆంధ్రప్రదేశ్ విభజన) బిల్లు లోకసభలో ప్రవేశపెట్టబడింది.
- **2014, ఫిబ్రవరి 18:** లోకసభలో తెలంగాణ ఏర్పాటు బిల్లుకు ఆమోదం లభించింది.
- **2014, ఫిబ్రవరి 20:** రాజ్యసభలో తెలంగాణ బిల్లు ఆమోదం పొందింది.
- **2014, మార్చి 1:** తెలంగాణ ఏర్పాటు బిల్లుకు రాష్ట్రపతి ఆమోదముద్ర లభించింది.
- **2014, మార్చి 4:** ప్రత్యేక రాష్ట్రంగా అవతరించిన తెలంగాణ 2014 జూన్ 2 నుంచి అధికారికంగా అమలులోకి వస్తుందని కేంద్ర హోంశాఖ ప్రకటించింది.
- **2014, జూన్ 2:** భారతదేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించింది.






**Visiting Dignitaries: Honourable Shri Madhusudhana Chary, Speaker of the Telangana State Legislative Assembly and Honourable Shri Swamy Goud, Chairman Telangana State Legislative Council.**

A. Date: 14 January 2015 B.Venue: Florey Temple C. Highlights: ACTTA was formally launched by the Honourable Speaker of the Telangana State Legislative Assembly, Shri Madhusudana Chary, on 14 January 2015 in Florey temple, north Canberra, Australia, amidst fanfare and jai telangana slogans reverberating the temple complex. The function was graced by the Honourable Chairman, Telangana State Legislative Council, Shri Swamy Gowda and Dr. Samanad, Secretary Telangana Parliament.



# తెలంగాణ సాంస్కృతిక వికాసం

## సర్వ సంస్కృతుల ఖజానా -తెలంగాణ!

వేలాది సంవత్సరాల చరిత్ర, గొప్ప సంస్కృతి ఉన్న నేల -తెలంగాణ!

మహాత్మాగాంధీ స్వయంగా "గంగా జమున తెహ్ జీబ్"గా అభి వర్ణించిన నేల - తెలంగాణ!!

సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాలలో భారతదేశం లోనే ప్రముఖమైనది -తెలంగాణ!!

ఉత్తర, దక్షిణ భారతదేశాలకు సంధాన వారధి తెలంగాణ.

భారతదేశం ఎలా అయితే మొత్తం ఉప ఖండ లక్షణాలను కలిగి ఉందో, దేశంలో తెలంగాణ కూడా అంతే వైవిధ్యతను, విశిష్టతను కలిగి ఉంది.

ప్రాచీన చరిత్ర, మధ్యయుగ చరిత్ర ఆనవాళ్ల తో పాటు ఆధునికంగా కూడా ఎంతో ప్రత్యేకతను సాధించింది.

తెలంగాణలో కుతుబ్‌షా రాజుల కాలం నుంచి కూడా అన్ని జాతుల, సంస్కృతుల ప్రజలు శాంతియుతంగా సహజీవనం చేస్తున్నారు! నిజాంల కాలంలో కూడా ఇతర రాష్ట్రాలు ప్రాంతాల ప్రజలు హైదరాబాద్ నగరం లో ఎంతో కలిసి మెలసి జీవిస్తున్నారు ఇదంతా తెలంగాణ ప్రజలలో నరనరానా జీర్ణించుకున్న "అతిథి దేవోభవ" అన్న భావన వల్లనే సాధ్యమైంది.

ఇంత గొప్ప చారిత్రక వైభవం, పోరాట స్ఫూర్తి ఉన్న తెలంగాణ ఉమ్మడి రాష్ట్రంలో ఎన్ని అన్యాయాలకు గురైనదో మనకు తెలుసు. నిధులు, నీళ్ళు, నియామకాల పరంగానే కాకుండా మన అస్తిత్వం, మన ఆత్మగౌరవం, మన పండుగలు, ఉత్సవాలు, మన వేడుకలు అన్ని నిర్లక్ష్యం చేయబడ్డాయి. మన భాష, మన యాస ఎంతో అపహాస్యం చేశారు. కళలు సంస్కృతి , సినిమాలలో మన తెలంగాణ భాష ఎంతగానో అవహేళన కు గురి అయింది. ఈ వివక్ష నుంచే తెలంగాణ ప్రజలు పోరాటం చేశారు. అందుకే నిజానికి తెలంగాణ ఆత్మగౌరవ పోరాటం తెలంగాణ సాంస్కృతిక పోరాటమే!

60 ఏళ్ల ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలు ఎదురుకున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ కేసీఆర్ సారథ్యంలో పెద్ద ప్రజా ఉద్యమం మొదలైంది. 14 ఏళ్ల పాటు సకల జనుల ను కలుపుకొని, మన ఆత్మ గౌరవాన్ని పెంచే విధంగా ఉద్యమాన్ని నడిపించి నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను సాధించి చూపించి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఘనత ఖచ్చితంగా కేసీఆర్ గారిదే!

తెలుగు భాష సాహిత్యాల వికాసంలో తెలంగాణ పాత్ర అనిర్వచ నీయమైనది. తెలంగాణ ప్రాంతం సాంస్కృతి కంగా, సాహిత్య పరంగా, కళలపరంగా ఎంతో ఘనమైన చరిత్ర కలిగి ఉంది. తెలుగు

సాహిత్యంలో ఎన్నో కొత్త ప్రక్రియలు, సంప్రదాయాలు మన తెలంగాణ కవుల నుంచే మొదలయ్యాయి. పంపన, పాల్కురికి సోమన, బమ్మెర పోతన, బండారు అచ్చమాంబ వంటి తెలంగాణ సాహితీ మూర్తులు తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశారు.



## భాష

తెలంగాణ రాష్ట్రంలో అధిక సంఖ్యాకుల భాష తెలుగు. తెలంగాణా వారు మాట్లాడే తెలుగు భాషలో ఉర్దూ పదాలు ఎక్కువగా కలుస్తాయి. ఆదిలాబాదు జిల్లాకు మూడు వైపులా మహారాష్ట్ర సరిహద్దు ఉండటంతో ఆ జిల్లాలో మరాఠీ భాష ప్రభావం కొంత ఉంది. మహబూబ్‌నగర్, మెదక్, నిజామాబాదు జిల్లాల కర్ణాటక సరి హద్దు గ్రామాలలో కన్నడ భాష ప్రభావం కొంతవరకు కనిపిస్తుంది. తెలంగాణ ప్రాంతపు గ్రామీణ తెలుగు భాష యాసలో మిగితా ప్రాంతపు తెలుగు భాషకు కొద్దిగా వైరుధ్యం కనిపిస్తుంది.

## సాహిత్యం

మహమ్మద్ కులీ కుతుబ్ షా ఉర్దూ సాహిత్యంలో మొట్టమొదటి సాహిబ్-ఎ-దివాన్ గా ప్రఖ్యాతుడయ్యాడు. పోతన, కంచర్ల గోపన్న (భక్త రామదాసు), మల్లియ రేచన, గోన బుద్ధారెడ్డి, పాల్కురికి సోమనాథుడు, మల్లినాథ సూరి, హుళక్కి భాస్కరుడు మొదలైనవారు తెలంగాణకు చెందిన ప్రాచీన కవులుకాగా, ఆధునికయుగ సాహిత్యకారుల్లో తొలి తెలుగు సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత సురవరం ప్రతాపరెడ్డి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు, సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత దాశరథి కృష్ణమాచార్యులు, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత డా. సి. నారాయణరెడ్డి, భారతదేశ తొమ్మిదవ ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు వంటివారు ఉన్నారు. ఉర్దూ సాహిత్యం, ముషాయిరాల సంస్కృతి తెలంగాణలో విలసిల్లింది. ఉర్దూ విప్లవ కవి మఖ్దూం తెలంగాణకు చెందినవాడు.

## మతం

తెలంగాణలో 6 వ శతాబ్దం వరకు బౌద్ధ మతం ఆధిపత్య మతంగా ఉన్నప్పటికీ ప్రస్తుతం హిందూ, ఇస్లాం మతాలు ప్రధాన మతాలుగా ఉన్నాయి. నాగార్జునకొండలో మహాయాన బౌద్ధమతానికి సంబంధించిన స్మారక కట్టడాలు ఉన్నాయి. ఆచార్య నాగార్జునుడు శ్రీ పర్వతం వద్ద ఏర్పాటుచేసిన ప్రపంచ విశ్వవిద్యాలయానికి అధ్యక్షుడిగా ఉన్నాడు. 12వ శతాబ్దంలో చాళుక్యులు, కాకతీయుల కాలంలో హిందూ మతం పునరుద్ధరించబడింది. విజయనగర రాజుల పాలనలో హిందూ మతం మిక్కిలి ప్రసిద్ధి పొందింది. విజయనగర చక్రవర్తులు ప్రత్యేకంగా శ్రీకృష్ణదేవరాయలు కొత్త ఆలయాలు నిర్మించడమేకాకుండా పాత ఆలయాలను పునరుద్ధరించారు. ఇవన్నీ శివ, విష్ణు, హనుమంతుడు, గణపతి మొదలైన ప్రసిద్ధ హిందూ దేవుళ్ల ఆలయాలు.

# ఉత్సవాలు

## సకల కళల నిలయం

తెలంగాణ రాష్ట్రంలో సకల కళలు ఉన్నాయి! శాస్త్రీయ సంగీతం హిందుస్థానీ, కర్ణాటక సంగీతం, కూచిపూడి, భరతనాట్యం, కథక్, పేరిణి వంటి శాస్త్రీయ నృత్యాలు, ఒగ్గుడోలు, చిందు యక్షగానం, డప్పులు వంటి ఎన్నో జానపద కళారూపాలు, ముషాయిరా, సూఫీ సంగీత్, గజల్ వంటి హైదరాబాదీ దక్కని కళా రూపాలు ఎన్నో మన తెలంగాణకు మొత్తం దేశంలోనే ప్రత్యేకతను సాధించి పెడుతున్నాయి. గుస్సాడీ, లంబాడి , కొమ్ము కోయ వంటి గిరిజన కళారూపాలు, చిత్రకళ, ఫోటోగ్రఫీ, మిమిక్రీ, మైమ్, మ్యాజిక్ వంటి ఎన్నో ప్రాచీన, ఆధునిక, నవీన కళారూపాలకు, కళాకారులకు కేరాఫ్ అడ్రస్ గా తెలంగాణా ఉంది

ఇంత గొప్ప తనం తెలంగాణలో ఉన్నప్పటికీ, గత ప్రభుత్వాలు సంస్కృతిని, మన పాటను, మన భాషను అణిచివేశారు.. వివక్ష చూపించారు.. నిర్లక్ష్యం చేశారు. తెలంగాణ అవతరణ జరిగిన తర్వాత ఈ ఏడేళ్లలో 60 ఏళ్ల లోటును భర్తీ చేసే విధంగా సాంస్కృతిక, కళా, సాహిత్య రంగాలలో దేశంలోని అన్ని రాష్ట్రాల కన్నా గొప్ప అని



పించేంతగా వికాసాన్ని సాధిస్తున్నారు.

తెలంగాణా అవతరణకు పూర్వం పేద వృద్ధ కళాకారులకు కేవలం 500 రూపాయలుగా ఉన్న పింఛను మొత్తాన్ని 2020 అక్టోబర్ నుండి తెలంగాణ ప్రభుత్వం 1500లకు పెంచింది. మళ్లీ తిరిగి 2021 రాష్ట్ర అవతరణ వేడుకల కానుకగా ఈ మొత్తాన్ని రూ. 3016కు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

ఇవేగాక అరుదైన కళాకారులకు ప్రత్యేక పింఛనును 10 వేల చొప్పున అందజేస్తున్నారు.

## శాస్త్రీయ సంగీత నృత్య వికాసం

తెలంగాణ రాష్ట్రంలో కర్ణాటక, హిందుస్థానీ, శాస్త్రీయ సంగీతాలను, కూచిపూడి, భరతనాట్యం, పేరిణి, కథక్ వంటి శాస్త్రీయ నృత్యాల వికాసం కోసం 6 ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలను నిర్వహిస్తున్నారు.

## ప్రపంచ తెలుగు మహాసభలు

తెలుగు సాహిత్యంలో తెలంగాణ ప్రాంత కవులు, సాహితీవేత్తలు చేసిన కృషిని చాటి చెప్పడానికి, కనీవినీ ఎరుగని రీతిలో ప్రపంచ తెలుగు మహాసభలు 2017లో నిర్వహించాం. స్వయంగా సీఎం కేసీఆర్ ఈ సభలను ముందుండి నడిపించి తెలంగాణ సాహితీ, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి ఎలుగెత్తి చాటారు!

## అకాడెమీల ఏర్పాటు

ఉమ్మడి పాలనలో రద్దు చేసిన అకాడెమీలను తెలంగాణా ప్రభుత్వం కొత్తగా ఏర్పాటుచేసింది. తెలంగాణలో సాహిత్యపరమైన అంశాల అభివృద్ధి కోసం తెలంగాణ సాహిత్య అకాడమీని, అలాగే సంగీతం, నాటకం, నృత్యాల వికాసానికి తెలంగాణ సంగీత నాటక అకాడమీని ఏర్పాటుచేసింది.

## తెలంగాణ సాంస్కృతిక సారథి

తెలంగాణ ఉద్యమంలో పాటలు ఎంతగా ప్రజలను ప్రభావితం చేసాయో అందరికీ తెలుసు! అలాంటి పాటకు పట్టాభిషేకం చెయ్యడానికి, అలాంటి ఉద్యమ కళాకారులకు తగిన గౌరవం ఇవ్వడానికి "తెలంగాణ సాంస్కృతిక సారథి" అనే వినూత్నమైన వ్యవస్థను ఏర్పాటు చేశారు. హైకోర్టు ఆదేశాలను అనుసరించి తెలంగాణ సాంస్కృతిక సారథికి కొత్తగా నోటిఫికేషన్ జారీచేసి, ప్రత్యేక నిపుణుల కమిటీ ద్వారా అర్హులైన కళాకారులలో 550 మందిని ఎంపిక చేసింది.

## ఆడిటోరియంల నిర్మాణం

తెలంగాణలో సాంస్కృతిక వికాసం కోసం మహతి ఆడిటోరియంను గజ్వేల్‌లో, విపంచి ఆడిటోరియంను సిద్దిపేటలో నిర్మించడమే కాక, వరంగల్లులో కాళోజీ కళా కేంద్రంను అత్యంత అధునాతనమైన రీతులలో

నిర్మించారు. అత్యంత ఖరీదైన ప్రాంతమైన బంజారాహిల్స్‌లో జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సి.నారాయణరెడ్డి గారి పేరు మీద " సినారె సారస్వత సదనం" నిర్మించే చర్యలు చేపట్టారు.

తెలంగాణ ముద్దుబిడ్డ, దేశ పూర్వ ప్రధాని పీవీ నరసింహారావు శతజయంతి వేడుకలను నిర్వహిస్తూ, ఆ మహనీయునికి చక్కని నివాళిని అందించారు. ఆయన జన్మస్థలమైన వంగరను పర్యాటక సాంస్కృతిక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నారు.

ఆయనకు భారతరత్న పురస్కారాన్ని ప్రకటించ వలసిందిగా శాసన సభలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించారు. హైదరాబాద్ లోని నెక్లెస్ రోడ్ "పివి. నరసింహారావు మార్గ్" గా నామకరణం చేయడం జరిగింది.

## తెలంగాణ వైతాళికుల జయంతులు

తెలంగాణ తేజోమూర్తులు అందరి జయంతులు, వర్ధంతులు అధికారికంగా తెలంగాణ ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్నారు. భక్త రామదాసు, సర్దార్ సర్వాయి పాపన్న, చిట్యాల ఐలమ్మ, ఈశ్వరీబాయి, భాగ్యరెడ్డివర్మ, పైడిమర్రి వెంకట సుబ్బారావు, దేవులపల్లి రామానుజ రావు, పైడి జయరాజ్, వట్టికోట ఆళ్వారుస్వామి వంటి మహనీయులను నిరంతరం స్మరించుకుంటూ ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.

తెలంగాణ వైతాళికుడు, మహా పరిశోధకుడు, గోల్కొండ పత్రిక సంపాదకుడు సురవరం ప్రతాపరెడ్డి 125వ జయంతి ఉత్సవాలను సంవత్సరం నిర్వహించారు.

గిరిజన ప్రజల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి, వీరశైవ ప్రజల దైవం మహాత్మా బసవేశ్వర జయంతిని, గిరిజన పోరాట యోధుడు కొమరం భీమ్ జయంతిని, తెలంగాణ ఉద్యమకర్త కొత్తపల్లి జయశంకర్ సార్ వంటి వారి జయంతి ఉత్సవాలను రాష్ట్ర వ్యాప్తంగా అధికారికంగా నిర్వహిస్తున్నారు.

వారితో పాటు మహాత్మ జ్యోతిబా పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, సావిత్రిబాయి పూలే వంటి సంఘ సంస్కర్తల జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు.

## అవార్డులు-పురస్కారాలు

ప్రముఖ సాహితీవేత్త, ప్రజాకవి కాళోజీ నారాయణరావు, మహాకవి దాశరథి గారి జయంతి వేడుకలతో పాటు వారి పేరిట ప్రతి సంవత్సరం సాహితీ పురస్కారాలను తెలంగాణ ప్రభుత్వం అందిస్తోంది.

## అధికారికంగా పండుగల నిర్వహణ

తెలంగాణ అంటేనే ఉత్సవాల నేల! ఉమ్మడి పాలనలో ఒకప్పుడు ఎంతో వివక్షకు గురైన ఆత్మగౌరవ పండుగలు.. బతుకమ్మ, బోనాలు! రాష్ట్రం వచ్చిన తర్వాత వీటిని అధికారిక పండుగలుగా ప్రకటించి ప్రతి ఏటా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.

ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజన జాతర - సమ్మక్క సారలమ్మ జాతరను ప్రభుత్వమే ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నది! ఇవేకాక కేస్లాపూర్ నాగోబా జాతర, ఏడుపాయల జాతరను ఇంకా ఎన్నో గ్రామీణ గిరిజన జాతర పండుగలను నిర్వహిస్తున్నారు.



# Telangana Formation Day 2015



# భాషా వికాసం



'సహితస్య భావః సాహిత్యః" అనేది పూర్వీకులు చెప్పిన మాట! అందుకే వేలాది సంవత్సరాల సాహితీ ప్రస్థానాన్ని గమనిస్తే, సాహిత్యానికి ప్రధానంగా రెండు ప్రయోజనాలున్నాయని తెలుస్తుంది. అందులో మొదటిది ప్రజల్లో, పాఠకులలో, వారి మనసుల్లో, కార్యాలలో, కార్యాచరణలో క్రియాశీలతను, చైతన్యాన్ని, ఉత్తేజాన్ని, ఉత్సాహాన్ని కలిగించడం. రెండోది వారిలో ఒక కొత్త ఆలోచనను రేకెత్తించడం ద్వారా సామాజిక ప్రయోజనాన్ని, లోక కళ్యాణాన్ని సాధించడం. అందుకే ప్రపంచం మొత్తం మీద మానవాళి ప్రస్థానంలో ఎన్నో కళా రూపాలు, ఎన్నో సృజనాత్మక వ్యాసంగాలు క్రమంగా ఏర్పడినప్పటికీ వీటన్నిటిలోనూ లిఖిత బద్ధమైన సాహిత్యమే ప్రధానాంశంగా కొనసాగుతూ వస్తోంది.

కాగా సాహిత్యం మనకు మొదటి నుంచి రెండు రూపాల్లో కనిపిస్తుంది ఒకటి మౌఖిక సాహిత్యం మరొకటి లిఖిత సాహిత్యం! ఒక జాతికి సంబంధించిన జీవన అనుభవాలు, ఒక వ్యక్తి, ఒక తరానికి సంబంధించిన సంఘటనలు, ఎదుర్కొన్న విషయాలు వాటి నుంచి రాబట్టిన జీవన సారాంశం అంతా సాహిత్య రూపంలో క్రోడీకరించడం అనేది జరుగుతూ వచ్చింది. దాంట్లో భాగంగానే మనకు మౌఖిక సాహి త్యంలో ఆదిమ జాతుల కాలం నుంచి, భాష రూపొందిన కాలం నుంచి కూడా ఒక తరం నుంచి మరొక తరానికి ఆశువుగా మౌఖిక సంప్రదా యంలో మొదలైన సాహిత్యం సామాన్య జనాలందరికీ హితోక్తిగా, ఒక మంచి మాటగా, ఒక చుక్కాని లాగా, దిక్సూచిలాగా ఉంటూ వచ్చింది.

లిపి కనుక్కున్న తర్వాత మానవుడు తను సంపాదించిన జ్ఞానాన్ని, పరిజ్ఞానాన్ని, అనుభవాన్ని, అనుభవాల నుంచి రూపొందించిన సూత్రాలన్నిటిని లిఖితబద్ధం చేసి తర్వాతి తరాలకు అందించడం అనే ఒక విధానానికి శ్రీకారం చుట్టాడు. అప్పటి నుంచే లిఖిత సాహిత్యం కూడా అందుబాటులోకి వచ్చింది.

లిఖిత సాహిత్యం కూడా ఒక నిర్దిష్ట ప్రాంతంలో నివసిస్తున్న వ్యక్తి, ఒక తరం, ఒక జాతికి సంబంధించిన సామూహిక అనుభవాల సారాంశంగా ఉండటం ఒకటైతే మరొకవైపున కాల్పనికత, సృజనాత్మకతకు ఒక ఊహకి పట్టాభిషేకం చేస్తూ చేసే రచనలుగా కూడా రూపొందడం మరొకటి. ఈ క్రమంలో సాహిత్యం ఎన్నో మలుపులు తిరిగి, మరెన్నో మెరుపులను సాహితీ వినీలాకాశంలో సృష్టించింది. మానవుడి జీవన ప్రస్థానానికి సమాంతరంగా పయనిస్తూ "మనిషి జీవితంలో సాహిత్యం" అనేంతగా ప్రాధాన్యతను సంతరించుకున్నది.

మనసులోని భావనను బహిర్గతపరచే సాధనం భాష ! స్పష్టమైన ఉచ్చారణతో తమ అభిప్రాయాన్ని ఎదుటి వ్యక్తికి అర్థమయ్యేట్లు చెప్పగలగడమే భాషకు నిర్వచనం. ఆధునిక మానవజాతి తమ మనోభావాల్ని వెల్లడించేందుకు మాతృభాష పైనే ఆధారపడుతుంది. నిత్యజీవితంలోని వ్యక్తులు ఒకరికొకరు తమతమ సందేశాల్ని అందించటం కోసం ఆ భాష పైనే ఆధారపడుతారు. వారి వినికిడికీ, వివరణకూ భాష ఒక సాధనంగా ఉపయోగపడుతుంది. ఆ సాధనంతోనే తమ ఆలోచనలకు అక్షర రూపం కూడా యివ్వటం జరుగుతోంది. అలాంటిసందేశ ప్రక్రియలకు మూలాధారమే మన మాతృభాష తెలుగు ! మన జీవన మూలస్థంభం అయిన ఆ భాషనిర్మలంగా వుండటం మన జీవనావసరం. అందుకోసం మనం ఎంతో ఆదర్శవంతంగా నడుచుకోవాలి. అంతేకాదు మన ముందు తరాల వారు కూడా ఆ భావననేపెంపొందించుకునేలా మనమంతా కలిసి కృషి చేయాలి. తెలుగు భాషలో సముచిత స్థాయికి చేరిన పండితులు నేర్పిన భాషోచ్ఛారణ, పద్య,గద్య, వాక్య నిర్మాణ పద్ధతులతోనే పిల్లల్ని పోషిస్తూ తెలుగు సంస్కృతికి జీవంపోయాలి. ఆ బాధ్యత మనందరి పైనా వుంది. "తెలుగదేలయన్న, దేశంబుతెలుగేను

**తెలుగు వల్లభుండతెలుగొకండ**
**ఎల్ల నృపులు గొల్వనెరుగవేబాసాడి**
**దేశ భాషలందు తెలుగు లెస్స! "..**


అంటూ తెలుగు భాషని కీర్తించాడుసాహితీ సమరాంగణ చక్రవర్తిగా విశ్వవిఖ్యాతిగాంచిన విజయనగర సార్వభౌముడు శ్రీకృష్ణదేవరాయలు. అవే లక్షణాల కొనసాగింపులో ... పనసతొనలకన్నా... పంచదారకన్నా ....జుంటి తేనెకన్నా.. జున్నుకన్నా ... తెలుగు భాషేమధురంగా వుంటుందని మన పూర్వీకులు వర్ణించారు. అలా వెలువడిన ఆ తెలుగు అక్షం సౌష్ఠవానికీ, శబ్ద సౌందర్యానికీ విదేశీయులు కూడా ఆశ్చర్యంతో తలమునకలయి పోయారని చరిత్ర తెలుపుతోంది.

ఆ ధోరణిలోనే.... మా తెలుగు తల్లికి మల్లె పూదండా... మా కన్నతల్లికి మంగళా

రతులూ... తెలుగు జాతి మనది .. నిండుగ వెలుగు జాతి మనది ... తేటతేట తెనుగులా తెల్లవారి వెలుగులా ...తెలుగు వీర లేవరా ! దీక్ష బూని సాగరా... అంటూ తదు పరి కవితరం వారు ఎన్నో మధుర గీతాలాపనలు గావించారు. ఇక తెలుగు ఆవిర్భావం .. భాషాసంస్కృతుల గురించి చర్చిద్దాం !

ఎన్నో శతాబ్దాల సాహితీ చరిత్ర కలిగిన ఘనత 'తెలుగు'కుంది. అనాది కాలంనుంచే తెలుగు పదంలో ఆంధ్ర భాషారవళి అంతర్లీనంగా ఆవహిస్తూ అనుసరిస్తూ వస్తోంది. అలాప్రాచీన కాలం నుంచే ఆంధ్రులని తెలుగుజాతికి చెందిన వారిగా వర్ణిస్తూ రావటం జగద్విదితం. ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ అనుప్రాంతాల అనుసరణకి లోను కాకుండా మొత్తం తెలుగు నేల నలు మూలల్లో లబ్ధప్రతిష్ఠులయినమహాకవులెందరో వెలుగులోకి వచ్చారు. నన్నయ, తిక్కన, ఎర్రన, పోతన, శ్రీనాధుల్లాంటి మహాకవుల కర కమలాలలో రూపు దిద్దుకున్న మహోన్నత ఆంధ్రభాషా సౌధాలెన్నో మనకు ధారాదత్తంగావించబడ్డాయి. వారి కావ్య సృష్టిలోంచే తెలుగు పద్య జననం జరిగింది. దానిని తెలుగుకవన గానం అనుసరించింది. ఆ ప్రాచీన సాహితీ పథంలోనే కొనసాగిన తెలుగు పదకవితా పితామహులుగా పేరొందిన త్యాగరాజు, క్షేత్రయ్య, అన్నమయ్య, రామదాసు, ఆదిభట్ల' లాంటి మహా నుభావులు మనకి ఎంతో అత్యున్నతమైన భాషాసేవల్ని అందించారు. ఆ కవి సార్వభౌముల సంతతికి, వారి కవిత్వపు వరవడికి జీవం పోసిన వారసులుగా ఈ నవయుగంలో కవిసామ్రాట్ విశ్వనాథసత్యనారాయణ, మహాకవి శ్రీశ్రీ, సముద్రాల, ఆత్రేయ, ఆరుద్ర, దేవులపల్లి, రాయప్రోలు, దాశరథి, నారాయణరెడ్డి, జాషువా, ఉష్శ్రీల్లాంటి ఆధునిక కవులు కీర్తించబడ్డారు. వారి పద్య, కవన శ్రేణులననుసరిస్తూనే వచన రచన కూడా కథా, నవలా , వ్యాస రూపాల్లో వృద్ధిలోకి వచ్చాయి. కందుకూరి వీరేశలింగం, పరవస్తుచిన్నయసూరి, చిలకమర్తి, గురజాడ, చలం, బలివాడ, కొడవటిగంటి, దాశరథి రంగాచార్య, త్రిపురనేని, ముళ్ళపూడి, రాచకొండ, యద్దనపూడి, మాదిరెడ్డి, వాసిరెడ్డి, యండమూరి, మల్లాదిల్లాంటి మహానుభావులెందరో తెలుగు నవలా సాహిత్యాన్ని ఊహకందని మహోన్నత శిఖాగ్రాలకు తీసుకు వెళ్లారు.

వారితోబాటుగానే కాకుండా వారి వెనువెంటే తెలుగు సినీ సాహిత్య రంగంలో కొత్త వరవళ్ళను సృష్టించిన కవులుగాకీ.శే.వేటూరి, సిరివెన్నెలలు కొనసాగారు. పైతరం అనంతరమే తెలుగు భాష స్థాయి దిగజారటం ప్రారంభమయింది. నేటి నవ సాహితీ లోకంలోఅలనాటి అత్యున్నత సాహితీ విలువల నీడ కాదు కదా కనీసం జాడ కూడా కనిపించకుండాపోతోంది. వ్యవహారిక భాషలో తెలుగు సాహిత్యం పొంగి పొర్లుతోంది. దినసరి తెలుగు వ్యవహారిక, వాడుక భాషలకి జతగా అర్థం పర్థం లేకుండా ఆంగ్ల పదాల సమ్మేళనంతో నేటి తెలుగుసాహిత్యం మలినమయి పోతోంది. అంతే కాకుండా వర్ధమాన కవులు వ్రాస్తున్న సినీ గీతాల్లో ఇంగ్లీషు హిందీ పదజాలమే కాకుండా ధ్వని తరంగాలు కూడా పద రూపాల్నిదాలుస్తున్నాయి. ఆ పాటల్ని వింటూ నేటి యువత ఉగ్రూతలూగి పోతోంది. ఆ సినీ సాహిత్యమే అసలైన తెలుగు సాహిత్యంగా భావించటం కూడా జరుగుతోంది. దాంతో ఈ



కాలపుచిన్నారులకు మంచి తెలుగు పదజాలం ఒంటపట్టటంలేదు. తత్ఫలితంగా తెలుగు పండితులకు, భాషావేత్తలకు ఆదరణ పూర్తిగా తగ్గిపోతోంది. అది కాకుండా ప్రస్తుత పరిస్థితుల్లో కొన్ని అవసరాల నిమిత్తం తెలుగు వక్తలని, ప్రవక్తలని, ఉపన్యాసకులని ఎంతో వెదికి లేదా దాదాపు శోధించి పట్టుకోవాల్సివస్తోంది. అదే కారణంగా అన్ని చోట్ల గతంలోజరిగే తెలుగు మహాసభలు ఎన్నడోమూతవడి పోయాయి. ఆంధ్ర సాహితీ సదస్సుల్లాంటివి నిర్వహించబడటం అంటూ ఏ ఒక్కవార్తా వెలుగులోకి రావటం లేదు. అంతే కాదు గతంలో తెలుగు భాషాభివృద్ధికి పాటు పడిన విధానాలన్నీ కూడా ఈకాలంలో పూర్తిగా కనుమరు గయి పోయాయి. ఇంతెందుకు ? అసలు తెలుగు మాట్లాడే వాళ్ళే తగ్గిపోతున్నారన్న భావన కూడా కలుగుతోంది. ఎందుకంటే ...నేటి యువత నవ సమాజపు ఆధునికపోకడలతో తమ మాతృభాష స్వరూప స్వభావాలనే కాక తెలుగు పదజాలపు ఉచ్చారణ , వినికిడిమార్గాలని కూడా మార్చి వేస్తున్నారు. పై కారణాలవల్లనే కాకుండా ప్రస్తుతం తెలుగు సాహితీ ప్రపంచాన్ని అల్లకల్లోలం చేసేసింది కారుణ్య రహిత 'కరోనా' వ్యాధి ప్రభంజనం.!. దాంతో తెలుగు పత్రికా రంగంకూడా దాదాపుగా అంతరించి పోయింది. ఆ కారణంగా గతంలో ఎంతో పేరున్న తెలుగు దిన, వార, పక్ష మాస పత్రికలు అన్నీ మూతవడి పోయాయి. దాంతో వర్ధమాన రచయితల సృజనాత్మక శక్తికి ఆటంకంవాటిల్లుతోంది. వారిలోని అమూల్యమైన భావవాహినికి అడ్డుకట్టలు పడుతున్నాయి. పెద్ద పత్రికలన్నీ కనుమరుగయిపోగానే ఎన్నో కొత్తపత్రికలు కాస్త వెలుగులోకి వచ్చినట్లే వచ్చి ఆవెంటనే కనిపించకుండా పోయాయి. దాంతో అలనాటి దినపత్రికల నిర్వహణ విషయాన్ని ప్రక్కనపెడితే పాత తరానికి చెందిన యితర పత్రికల్లో కేవలం స్వాతి లాంటి ఒకటి రెండు పత్రికలు మాత్రమే వెలుగులో నిలిచి వున్నాయి. అయితే కొన్ని నవతరం పత్రికలు మాత్రం ఈ మధ్యకాలంలో "అంతర్జాల" వేదికని వివిధ రూపాల్లో అలంకరిస్తున్నాయి. అవి పాఠకులకు ఏవిధంగా ఉపయోగపడుతున్నాయో అనే విషయం మాత్రం యింకా ఎవరికీ అవగతం కావటం లేదు. చివరికి ఏమవుతేనేమి ఈ నవజీవనయానంలోనేటి యువతరం మాటలద్వారా, పాటలద్వారా, సినిమా, బుల్లితెర, తదితర వాడుక మాధ్య మాలద్వారా తెలుగు భాష దాదాపు అంతిమ దశకుచేరువవు తోంది. కానీ అలా

జరుగ కూడదు. అలాంటి స్థితి ఏర్పడకుండా అడ్డుకోవాల్సిన బాధ్యత పెద్దలం దరి పైనా వుంది. ఈ స్థితిలో ముఖ్యంగా యువతని తెలుగు భాషాభివృద్ధి దిశకు మళ్ళించటం చాలా అవసరం ! ఎందుకంటే వారి ద్వారానే 'తెలుగు' నిలుకడతోబాటుగా రేపటి తరం పిల్లలకు తెలుగంటేఏవిటో తెలుస్తుంది. కాని అనూహ్యంగా నేడు విదే శాల్లో నివసిస్తున్న తెలుగు వారు అలనాడు చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ మహాశయుడు తెలుగు భాషాభి వృద్ధికి శ్రమించిన మార్గాన్నే అనుసరిస్తున్నారు. తద్వారా తెలుగు భాషాభివృద్ధికి వారెంతో తాపత్రయ పడుతున్నారు. ... ఆకారణం గానే వారి పిల్లలు కూడా తెలుగు అభ్యాసంలో అంచెలంచెలుగా ఎదిగి పోతున్నారు. .... అదే ప్రోత్సాహం విశ్వవ్యాప్తంగా తెలుగు జాతి ఆదర్శంగా కొనసాగాలి ! అదే పద్ధతిననుసరిస్తూ మన దేశంలో మన మాతృభాష 'తెలుగు' ని మనమేకాపాడుకోవాలి. అందుకోసం అందరూ కలిసి ఆచరణీయమైన మార్గాలని అన్వేషించాలి ! ఆ సత్సంకల్పం వాస్తవ రూపం దాల్చటం కోసం నేటినుంచే మనమందరం కలిసి సమిష్ఠిగా కృషి చేద్దాం !

## తెలుగు భాషా సాహిత్యాలు - తెలంగాణ పాత్ర

మొత్తం మానవ పరిణామ క్రమంలో మానవుడు సాధించిన ఎన్నో విజయాలలో నిప్పును, వ్యవసాయాన్ని, చక్రాన్ని కనుక్కోవడాన్ని మౌలిక విజయాలుగా చెపుతారు. అయితే వాటితో పాటు అత్యంత గొప్ప ఆవిష్కరణగా సాహిత్యం ఇప్పుడు ప్రపంచ మేధావులందరి చేతా ప్రశంసలు పొందింది. అలాంటి సాహిత్యం ప్రపంచంలోని అన్ని భాషలలో ఆయా జాతి మానవుల సంఘటిత జ్ఞాన, సంస్కృతీ, విశ్వాసాల భాండాగారంగా రూపొందింది. తెలుగు భాష కూడా అందుకు మినహాయింపు కాదు!

అలాగే తెలంగాణ ప్రాంతంలో కూడా ఎన్నో వేల సంవత్సరాల నుంచి చక్కని సాహిత్యం, కాలపరీక్షకు నిలిచి గెలవగలిగిన సాహిత్యం సృష్టించబడింది. పంపన కాలంనుంచి అంటే క్రీస్తుశకం 941 సంవత్సరం నుంచి మొదలుకొని ఇప్పటి వరకూ నిరంతరాయంగా, అవిశ్రాంతంగా తెలంగాణ ప్రాంత కవులు, రచయితలు, సాహితీవేత్తల చేత వివిధ ప్రక్రియలలో సాహిత్యం సృష్టించబడుతూ వస్తోంది. తెలుగు భాషకు సంబంధించి శాసనాల కాలంలోనూ అంతకు ముందు మౌఖిక సంప్రదాయంలో కూడా తెలుగు భాష పునాదులు వేసుకుంది. శాసనాల అనంతరం కావ్యాల రూపంలో కాల్పనిక సృజనాత్మక సృష్టి రూపంలో కూడా సాహిత్యం తనదైన ముద్ర వేసుకుంటూ ఆ కాలపు ప్రజల ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, చారిత్రక నేపథ్యాన్ని, సాంస్కృతిక వైభవాన్ని చెబుతూ దానికి సమకాలీన డాక్యుమెంటేషన్ లాగా సాహిత్యం కొనసాగుతూ వచ్చింది.

ఈ వరుసలోనే శాతవాహనుల కాలంలో, కాకతీయుల కాలంలో, సంస్థానాల కాలంలో, కుతుబ్ షాహీల కాలంలో, అసఫ్ జాహీల కాలంలో, ఆధునిక కాలంలో కూడా తెలంగాణ ప్రాంత కవులు, సాహితీవేత్తలు తమ తమ సృజనాత్మకతతో వివిధ రకాల సాహితీ ప్రక్రియలను సృష్టిస్తూ ప్రతి సందర్భంలో తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశారు. అలా తెలంగాణ ప్రాంతం తెలుగు సాహిత్యంలో ఎన్నో ప్రక్రియల్లో తొలి కొలువుగా, ఆది నెలవుగా నిలిచింది కూడా!

తెలంగాణ నేల మొట్టమొదటి కందపద్యం కుర్క్యాల శాసనములో కనిపిస్తుంది. అలాగే ఎన్నో ఇతర సాహితీ ప్రక్రియలకు పాదులు వేసింది తెలంగాణ ప్రాంత కవులు కావడం ఇక్కడ గమనార్హం. పాల్కురికి సోమన లాంటి కవులు అచ్చతెనుగు, జానుతెనుగు అనే స్వచ్ఛమైన, నిజమైన ప్రజలు మాట్లాడే వ్యవహారిక గ్రామ్య తెలుగుకు సాహిత్య ప్రతిపత్తిని, కావ్య ప్రతిపత్తిని ఇచ్చిన సందర్భం ఉంది. ఆ తర్వాత పోతన లాంటి కవులు కూడా విభిన్న ప్రయోగాలని నిర్వహిస్తూ వచ్చారు.

అలాగే తొలి గాథాసంకలన కావ్యం (గాథా సప్తశతి–హాలుడు), తొలి సీసపద్య శతకం (చెన్నమల్లు సీసలు -- పాల్కురికి సోమన), తొలి శతకం (వృషాధిప శతకం - పాల్కురికి), తొలి లక్షణ గ్రంథం (కవి జనాశ్రయం - మల్లియరేచన), తొలి ద్విపద రామాయణం (రంగనాథ రామాయణం -గోన బుద్ధారెడ్డి), తొలి యక్షగానం (సుగ్రీవ విజయం - కందుకూరి రుద్రకవి), తొలి పురాణం (మార్కండేయ పురాణం - మారన), తొలి చారిత్రక గ్రంథం (ప్రతాపరుద్ర చరిత్రము - ఏకామ్రనాథుడు), తొలి ద్వ్యర్థి కావ్యం (రాఘవ పాండవీయం - వేములవాడ భీమకవి), తొలి త్ర్యర్థి కావ్యం (యాదవ రాఘవ పాండవీయం - ఎలకూచి బాలసరస్వతి), తొలి గజల్ (దాశరథి), తొలి ప్రపంచపదులు (డా. సినారె) వంటి ఎన్నెన్నో సాహితీ ప్రయోగాలను తెలంగాణా సాహితీవేత్తలే పరిచయం చేసి, తెలుగు సాహిత్య సర్వతోముఖ వికాసానికి, విస్తరణకు దోహదం చేసారు. ఆ విధంగా తెలంగాణ ప్రాంతంలో పుట్టిన సాహిత్యం తెలుగు సాహిత్య పరంపరని మరింత సుసంపన్నం చేయడమే కాకుండా వైవిధ్యభరితంగా, విశిష్ట సహితంగా మార్చగలిగింది.



# మన భాష... మన యాస...

## 'డబుల్' కా మీటా...

'ఏంది బిడ్డా ఎప్పుడచ్చినవ్? పొలగదండ్లు బాగున్నరా? పురాంగ అంటుకుసొంటుకు లేకుండా పోనియవేంరా? మా అపతిసంపతి నువ్వు గాకపోతె ఎవ్వల్జూత్తరు కొడకా..?' అంటడు ఆ పెద్ద మనిషి.

'కాదే చిన్నాయిన! ఆఫీసుల పనిబాగైతంది. వద్దంవద్దం అనుకుంటనే లేటైంది. చిన్నవ్వ మంచిగున్నదే?' వరుసకు కొడుకైన రమేష్ ఇట్ల జవాబిస్తడు.

'ఏం మంచిగుండడు బిడ్డ! అప్పుడెమొ అద్దంటె ఉరికురికి చేసె! ఇప్పుడు మంచాల పడె!మనిషంత పుండుపుండోలైంది. రాత్రంత ఆయెపాయె అన్నట్టు జేత్తంది! నేను కిందపడిమీదపడి అండిపెడ్తె. ఒ బుక్క తింటంది..! దావఖన్లకు తీస్పఓదంరా అంటే చిన్నోడు బయ్యరమయ్యర తిట్టిండు. పెద్దంత్రంచిన్నంత్రం లేకుండ మాట్లాడిండు. అప్పుడు పానంపానమోలె సాత్తె ఇప్పుడు గిట్ల చెయ్యవట్టిరి. నువ్వన్న జెప్పు బిడ్డ తమ్ముళ్లకు! అది గడిగడికి నిన్నే యజ్జెత్తంది నువ్వయితె ఇంటికివా..నేను జల్దిజల్ది పొయ్యి పంపుపెట్టత్త!..

వింటున్నారు కథ... అచ్చమైన తెలంగాణ ఆత్మీయత ఎట్లుంటదో! ఆ భాష, యాస ఎంత కమ్మగుంటదో! గుండెల నిండా ఉన్న ప్రేమ, వాత్సల్యం వ్యక్తీకరించేందుకు ఒక్క పదమూ సరిపోక, జంట పదాలై ఎలా తన్నుకొస్తున్నదో..!

పైన ఉదహరించిన చిన్న సంభాషణలో ఏకంగా డజను దాకా జంట పదాలు (పదం) ఉన్నయి. తెలంగాణ పల్లెల్లో ఇట్ల మాట్లాడటం మామూలే. తమ కష్టసుఖాలను అదే స్థాయిలో ఎదుటి వ్యక్తికి చేరవేయడంలో భాగంగా ఇట్లాంటి పదాలు వాడకం సహజంగా కనిపిస్తది. ఉదాహరణ కోసం రాసిందేగాని ఇట్లాంటి సంభాషణలు మీకే ఎక్కువగా తెలుసు.

మామూలుగానే 'మనం వాడు మోసం చేస్తండు' అనరు 'ఉల్లపల్ట చేస్తండు' అంటం. 'భయమేస్తంది' అని ఊకోం 'అగులుబుగులు అయి తంది' అనిచెబ్తం. అలిగితే కేవలం 'బతిమిలాడి' సరిపుచ్చం. 'అద్గరిచ్చి, బుద్గరిచ్చి' అక్కునజేర్చుకుంటం. ఇటువంటి ఎన్నో జంటపదాలు, అచ్చమైన తెలుగుపదాలు తెలంగాణ భాష నిండా ఉన్నయ్. కొన్ని ఉర్దూ మిళితమై కనిపిస్తయ్. వాటిలో కొన్నింటిని చదివి చూడాలే.. ప్రాణం లేచి వస్తది.

| | | |
|---|---|---|
| అంటుకు సొంటుకు | : | దగ్గరకు |
| లంబుకులంబు | : | లావు |
| అండ్లదండ్ల | : | లోలోపల |
| అక్కలుముక్కలు | : | ఏదో అట్ల |
| అక్కిరిబిక్కిరి | : | మీదమీద |
| అడ్డందొడ్డం | : | మీదమీద |
| అగులుబుగులు | : | భయం |
| అగ్గువసగ్గువ | : | చౌకగా |
| అట్లట్ల | : | అలా |
| అడుగుబొడుగు | : | చివరకు మిగిలేది |
| అడుపదడప | : | అప్పుడప్పుడు |
| అతారపతార | : | పలుకుబడి |
| అదల్ బదల్ | : | బదులిచ్చు |
| అద్గరిచ్చిబుద్గరిచ్చి | : | నయానోభయానో |
| అయెపాయె | : | చావుబతుకుల స్థితి |
| అత్కతిబర్కతి | : | వెలితి,లేమి |
| అలగ్‌సలగ్ | : | వేరుగా ఉండడం |
| అలాయ్‌బలాయ్ | : | కౌగిలింత |
| అలిమిబలిమి | : | బలవంతం |
| అపతిసంపతి | : | ఆపదసంపద |
| ఇగరాదుఆగరాదు | : | ఎంతకీ రాదు |
| ఇయ్యరమయ్యర | : | ఇష్టమొచ్చినట్లు |
| ఈకగాదుతోకగాదు | : | లెక్కలోకిరాదు |
| ఉత్తుత్తగ | : | ఊరికే |
| ఉరికురికి | : | జల్దిజల్ది |
| ఉల్టపల్ట | : | కిందమీద |
| ఊలేదు ఆలేదు | : | ఏమీలేదు |
| ఎంగిలిమంగలం | : | ఎంగిలిచేయడం |
| ఎగ్గిలెగ్గిలి | : | ఎడ్డెక్కిరి |
| ఎటువెట్టిఎటుదిరిగి | : | అటీటుజేసి |
| ఎతలేదు కతలేదు | : | ఏదీలేదు |
| ఎర్రగబుర్రగ | : | అందంగా |
| కంకెడుకంకెడు | : | పిడికెడు |
| కయ్యకయ్య | : | లబోదిబో |
| కస్సపిస్స | : | మెత్తగా |
| కాకిరిబీకిరి | : | అర్థంపర్థం లేకుండా |
| కాయిపాయి | : | కమ్మగా |
| కిందవడి మీదవడి | : | ఎలాగోలా |
| కుయ్యిలేదు కుటుక్కు లేదు | : | సడీచప్పుడు లేదు |
| గంగలగోదాట్ల | : | ఏట్లో |
| దబ్బదబ్బ | : | తొందరగా |
| దిక్కుదీం | : | దిక్కులేని |

| | | |
|---|---|---|
| దిక్కునక్కి | : | దిక్కులేని |
| నిక్కినిక్కి | : | మునిగాళ్లపై నిలబడి |
| నిగనిగ | : | అందంగా |
| నోట్లెనోట్లు | : | లోలోపల |
| పట్టిపట్టి | : | అదే పనిగా |
| పడుడుపడుడే | : | పడడంతోనే |
| పరంపరం | : | పొట్టుపొట్టు |
| వల్లవల్ల | : | ఎడతెగకుండా |
| పానంపానం | : | ఆరోప్రాణం |
| పిసపిస | : | పిచ్చిపట్టినట్లు |
| పుల్లలుపుల్లలు | : | అన్నం ఉడికిన తీరు |
| పెట్టుపోతలు | : | లాంఛనాలు |
| పుండుపుండు | : | అస్వస్థత |
| బండకుబండ | : | దృఢంగా |
| బట్టకు పొట్టకు | : | మామూలుగా |
| బడబడ | : | కల్లాకపటం లేకుండా |
| బర్సులుబర్సులు | : | నున్నగా లేకపోవడం |
| బిత్తిరిబిత్తిరి | : | అమాయకపు |
| బెక్కన బెంగటిల్లు | : | బెంగపడు |
| బొట్టులేదు బోనంలేదు | : | అవమానపరచు |
| బోడబోడ | : | ఏమీలేని పరిస్థితి |
| మంగురుమంగురు | : | తిక్క తిక్క |
| మన్నుమశానం | : | వల్లకాడు |
| గట్టగట్ట (గుట్టగుట్ట) తాగు | : | తొందరగా తాగు |
| గడికిగడికి | : | గడియగడియకు |
| గాయిగాయి | : | అల్లరి |
| గావరగావర | : | ఆకలితో నకనకలాడు |
| గొడగొడ ఏడ్చుడు | : | బాగా ఏడ్చు |
| గొర్రగొర్ర గుంజు | : | లాగడం |
| గోసగోస | : | దీనస్థితి |
| చిక్కుబొక్కు | : | కలగాపులగం |
| చిన్నంత్రంపెద్దంత్రం | : | చిన్నా పెద్దా తేడా |
| చిల్లంకల్లం | : | చిందరవందర |
| చెప్పకుంట చెయ్యకుంట | : | చెప్పాపెట్టకుండా |
| జప్పజప్ప తిను | : | జల్దిజల్ది తిను |
| జల్దిజల్ది | : | తొందరగా |
| జల్లురుజల్లురు | : | జారునట్లు |
| జిలజిల | : | రోత |

| | | |
|---|---|---|
| జెప్పజెప్ప | : | తొందరగా |
| టకటక | : | తొందరగా |
| డుంబుకు డుంబు | : | లావుగా |
| తుంటకుతుంట | : | లావుగా |
| తంతెతంతెకు | : | తరతరాలకు |
| తాపతాపకు | : | మళ్లీమళ్లీ |
| తాపకింత తాపకింత | : | కొద్దికొద్దిగా |
| తిప్పితిప్పి కొడితే | : | అన్నీ కలిస్తే |
| తిర్రమర్ర | : | ఉల్టాపల్టా |
| తుక్కుతుక్కు | : | చితక |
| తుకపెక | : | బాగా |
| మర్రిమర్రిజూసుడు | : | వెనక్కిచూసుడు |
| మాటమాటకు | : | మాటిమాటికి |
| మాటలేదు ముచ్చటలేదు | : | మాట్లాడకపోవడం |
| మిట్టమిట్టచూసు | : | ఆశపడు |
| మెరమెర | : | మనసులో మెదులు |
| మొన్నమొన్నటి | : | ఇటీవల |
| యాల్లపొద్దుగాల | : | పెందలడ |
| రయ్యరయ్య | : | తొందరగా |
| రందారస్తా | : | ఏ బాధాలేదని |
| అంగడంగ | : | గందరగోళం |
| లట్టుపొట్టు | : | యథేచ్ఛగా |
| లడ్డురం బొడ్డురం | : | వదులువదులు |
| లద్దిలద్ది | : | మెత్తగా |
| లొడలొడ | : | అతిగా |
| శిదిల్శదిల్ | : | ముక్కలు ముక్కలు |
| శిమాంటశిమాంట | : | మొట్టమొదలు |
| శిటశిట | : | పూర్తిగా అయిష్టత |
| శిర్కెలు శిర్కెలు | : | పూర్తిగా చినిగిపోవు |
| సందుబొందు | : | సందట్లో సడేమియా |
| సకులంముకులం | : | |
| సర్రసర్ర | : | తొందరగా |
| సాఫ్సీద | : | నిక్కచ్చిగా |
| సొడసొడలుపోవు | : | అలసిపోవు |
| అత్తరబుత్తర | : | ఏదో అయిందనిపించడం |

సౌజన్యం :
saborsensual.blogspot.com




## BATHUKAMMA FESTIVAL 2015

A. Date: 17 October 2015 B. Venue: Scout hall, Belconnen

C. Highlights: This is a signature festival, not only in Telangana, but across the globe. Each year this festival attracts hundreds of Canberrans to celebrate the event in grand style, with friends and family on the foreshores of Ginninderra lake - a perfect location for immersion. Bathukamma festival represents the cultural spirit of Telangana. It is a great way to express our respect and felicitation to women in our lives. The day starts with the preparation of Bathukamma involving kids, mothers and grandmothers. The colour, glitter and festive mood can best be seen in the photo mosaic illustrated below.

# తెలంగాణ సాహిత్య, సాంస్కృతిక అకాడమీల కృషి

భారత ప్రభుత్వం భారతీయ సాహిత్యాన్ని ప్రోత్సహించడం కోసం 12 మార్చి, 1954లో కేంద్ర సాహిత్య అకాడమిని ఏర్పాటు చేసింది. ఆ కోవలోనే తెలుగు ప్రాంతంలో తెలుగు భాషా వికాసం, సాహిత్య పరిణామము, ప్రస్థానము గురించి పరిశీలించడానికి, ప్రోత్సహించడానికి, సాహితీవేత్తలను ఉత్సాహ పరచడానికి ఆయా కాలాలలో సృజించిన సాహిత్యాన్ని డాక్యుమెంట్ చేయడానికి, పరిశోధన చేయడానికి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో 'ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ' ఏర్పడింది. ఆ తర్వాత కొన్ని ఏళ్ల తర్వాత 1983 ప్రాంతంలో అకాడమీలన్నీ రద్దయిన తర్వాత సాహిత్య అకాడమీ కూడా రద్దు అయి, దాని స్థానంలో తెలుగు యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగింది. అప్పటి నుంచి అంటే 1985 నుంచి మళ్ళీ సాహితీవేత్తలు, రచయితలు, సృజనశీలురు చాలా మంది సాహిత్య అకాడమీని పునరుద్ధ రించాలనే ఆకాంక్షను వ్యక్తం చేస్తూ వచ్చారు. అయితే అది వేర్వేరు కారణాల వల్ల సాకారం కాకుండా, కేవలం ఆశగానే మిగిలిపోయింది.

2014 జూన్, 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సారథ్యంలో అన్ని రంగాలలో రాష్ట్రం అభివృద్ధిని సాకారం చేయాలనే దీక్షను చేపట్టింది. ఆ క్రమంలోనే సీఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావు గారు సాహిత్య అకాడమీని తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, ఆశయాలు, గౌరవాల సాధన దిశగా ఏర్పాటు చేయా లని భావించారు. ఆ మేరకు భాషా సాంస్కృతిక శాఖ ద్వారా చేసిన ప్రతిపాదనలను ఆమోదిస్తూ జీవో నంబర్ 344 ద్వారా 02.05.2017 తేదీన అకాడమీలను స్థాపిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఈ జీవో ప్రకారం తెలంగాణ సాహిత్య అకాడమీతో పాటు నాలుగు అకాడమీలను 'తెలంగాణ సంగీత నాటక అకాడమీ', 'తెలంగాణ లలిత కళా అకాడమీ', 'తెలంగాణ జానపద అకాడమీ'లను ఏర్పాటు చేయదానికి ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఆ వరుసలో మొదటగా, సాహిత్యం, అక్షరం, మానవ ఆలోచనకు పునాదులు గాను, మానవ పరిణామానికి, మానవ ప్రగతికి తొలి మెట్లు గాను ఉంటాయి. గనుక తెలంగాణ సాహిత్య అకాడమీని 2017లో ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలిచ్చింది.

అలా తెలంగాణ రాష్ట్రంలో కవులు, సాహితీవేత్తలు, రచయితలు, వ్యాసకర్తలు, సృజనకారులు చేసిన సాహిత్యాన్ని వెలుగులోకి తీసుకువచ్చే లక్ష్యంతో, దానికి ప్రపంచవ్యాప్త ప్రాచుర్యం కలిగించే లక్ష్యంతో తెలంగాణ సాహిత్య అకాడమీ ఆవిర్భవించింది. దానికి తొలి అధ్యక్షుడిగా ప్రముఖ సాహితీవేత్త డా. నందిని సిధారెడ్డి గారిని ప్రభుత్వం నియమించింది. వారి సారథ్యంలో తెలంగాణ భాష, సాహిత్యం, చరిత్ర, కవిత్వం ఇతర ప్రక్రియలపైన దాదాపు 120 విశిష్టమైన పుస్తకాలను ప్రచురించడం ద్వారా తెలంగాణ సాహిత్యానికి ఒక నిర్దిష్టమైన అక్షర రూపాన్ని కలిగించే ప్రయత్నం తెలంగాణ సాహిత్య అకాడమి చేసింది.

దాంతోపాటు ముఖ్యమంత్రి గారి సారథ్యంలో కనీవినీ ఎరుగని రీతిలో "ప్రపంచ తెలుగు మహాసభలు" 2017 డిసెంబర్ 17 నుంచి 19 వరకు అత్యంత వైభవంగా అంతర్జాతీయంగా, రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాదులో రవీంద్రభారతిలో, లాల్ బహదూర్ స్టేడియం వేదికగా ఇతర వేదికలపై "నభూతో.." అన్న రీతిలో అద్భుతంగా నిర్వహించారు. ఇందులో తెలుగు భాష, తెలుగు సాహిత్యము, తెలుగు సాహితీ ప్రక్రియల వికాసంలో తెలంగాణ ప్రాంత కవులు, కళాకారులు, సాహితీవేత్తలు చేసిన కృషిని ఎలుగెత్తి చాటడంలో విజయవంతం అవడమే కాకుండా, తెలంగాణ తత్వాన్ని, తెలంగాణ సాహితీ మూర్తిమత్వాన్ని, తెలంగాణ సాహితీ విశ్వరూపాన్ని ప్రదర్శించారు.

## కరోనా కాలంలోనూ ఆగని అక్షర యజ్ఞం

తెలంగాణ జాతి పునర్నిర్మాణ చరిత్రలో తెలంగాణ సాహిత్య అకాడమీ ఏర్పాటే ఒక ఉదాత్తమైన, ఉన్నతమైన వ్యవస్థాగతమైన మార్పుగా నిలిచిపోగా, వైభవోపేతమైన తెలంగాణ సాహితీ పరంపరను కొనసాగిస్తూ తెలంగాణ సాహితీ అవసరాలకు, తెలంగాణ ప్రజాసాహిత్య సంప్రదాయాలకు అనుగుణంగా పని చేసే దిశగా తెలంగాణ సాహిత్య అకాడమి కొత్త కొత్త ఆలోచనలతో ముందడుగు వేసింది.

ఇదిలా ఉండగా, అనూహ్యంగా 2020 జనవరిలో కరోనా మహమ్మారి ప్రపంచాన్ని కుదిపివేసి, మానవ జాతి చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో వ్యక్తులను, వ్యవస్థలను అన్నిటినీ స్థంభింప చేసింది. మార్చి 23, 2020న భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా 'జనతా కర్ఫ్యూ'ను విధించాల్సి వచ్చింది. ఆ తర్వాత రోజు నుంచే దేశ చరిత్రలో మొట్ట మొదట సారిగా 'లాక్‌డౌన్' విధించారు. ఈ నేపథ్యంలో అన్ని యంత్రాంగాలు, సంస్థలు, వ్యవస్థలు పూర్తిగా నిర్వ్యాపారమై ఎక్కడివక్కడే కుదేలైన

పరిస్థితులలో సాహితీ, సాంస్కృతిక కార్యకలాపాలు కూడా ఆగిపోయాయి. ఇలాంటి పరిస్థితులలో 28 జూలై 2020 నాడు ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణకు సెక్రటరీగా అదనపు బాధ్యతలు అందించింది. అప్పటికే, భాషా సాంస్కృతిక శాఖ చేపట్టిన సాహితీ కార్యక్రమాలకు తెలంగాణ సాహిత్య అకాడమి సారథ్యంలో ఆన్‌లైన్ వేదికగా శ్రీకారం చుట్టింది. ఈ విధానంలో నిర్వహించిన నృత్యో త్సవాలు, డ్రామా ఉత్సవాలు, యాక్టింగ్, స్క్రిప్ట్ రైటింగ్ వర్క్‌షాప్, కర్రసాము, డైరెక్షన్, సంగీతోత్సవాలు ఇతర వర్క్‌షాప్‌లు ఎంతో ఆదరణను, ప్రశంసలను పొందాయి. ఈ అనుభవంతో తెలంగాణ సాహిత్య అకాడమి ద్వారా వర్చువల్/ డిజిటల్ విధానంలో ఆన్‌లైన్ సాహితీ కార్యక్రమాలను, కవి సమ్మేళనాలను నిర్వహించడం ప్రారంభించింది. అలా తెలంగాణ సాహిత్య అకాడమీ ఈ కరోనా సమయాల్లో ఫిజికల్ గానూ, డిజిటల్ గానూ ఈ దిగువ రకాల సాహిత్య, భాషా కార్యక్రమాలను నిర్వహించి, మానవ సృజనాత్మకత కరోనాకన్నా గొప్పదని నిరూపించగలిగింది.

## ప్రముఖ సాహితీవేత్తల జయంతులు, వర్ధంతులు

తెలంగాణాకు చెందిన ముకురాల రామారెడ్డి, మాదపాటి, రావెళ్ళ వెంకట రామారావు, మఖ్దూం మొహియుద్దీన్, నీలా జంగయ్య, సరోజిని నాయుడు, గడియారం రామకృష్ణశర్మ, ఒద్దిరాజు సోదరులు, బిరుదు రాజు రామరాజు, సామల సదాశివ, పల్లా దుర్గయ్య, సురవరం ప్రతాప రెడ్డి, సుద్దాల హనుమంతు, పైడిమర్రి, చందాల కేశవదాసు, దాశరథి సోదరులు, పాకాల యశోదారెడ్డి, వానమామలై, దేవులపల్లి రామానుజ రావు, కాళోజి, నందగిరి ఇందిరాదేవి, షోయబుల్లాఖాన్, మాదిరెడ్డి సులోచన, వట్టికోట, ఆదిరాజు, పొట్లపల్లి, లోకమలహరి, భండారు అచ్చమాంబ మొదలగు సాహితీ వైతాళికుల జయంతి, వర్ధంతుల సందర్భంగా వారి చిత్ర పటాలకు పూలమాలలతో నివాళులు అర్పించడమే కాక, వారు చేసిన సాహితీ కృషిని గుర్తుచేసుకోవడం, ఆన్‌లైన్ వేదిక గానూ యూట్యూబ్, వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా ద్వారా వారి జీవిత విశేషాలను తెలుగు సాహితీ లోకంలో వ్యాప్తి చేసింది.

## కవి సమ్మేళనాలు - రాష్ట్ర స్థాయి, అంతర్జాతీయ బహు భాషా కవి సమ్మేళనాలు

కావ్యకౌముది సంస్థతో కలిసి "అంతర్జాతీయ బహుభాషా కవి సమ్మేళనం"లను నాలుగు సార్లు ఆన్‌లైన్ వేదికగా నిర్వహించగా అందులో ప్రతిసారీ దాదాపు 25 పైగా దేశాల నుంచి కవులు పాల్గొని తమ తమ భాషలలో కవితలు వినిపించారు. ఇవే కాకుండా తెలుగు కవి సమ్మేళనాలను కూడా ఆయా సాహితీ సంస్థల కార్యక్రమాలలో అంతర్భాగం గానూ, ప్రత్యేకం గానూ నిర్వహించింది.

## భాషా ఛందస్సుపై అవగాహన కార్యక్రమాలు

"తెలుగులో బాలవ్యాకరణం, భాష, విమర్శ" అంశాలపై సంవత్సర కాలం పాటు ఆన్‌లైన్ కార్యక్రమాలను తెలంగాణ సారస్వత పరిషత్ ప్రాచ్య కళాశాల పూర్వ విద్యార్థుల సహకారంతో తెలంగాణ సాహిత్య అకాడమి నిర్వహించింది. భాష, వ్యాకరణంపై ఉన్న ఎన్నో క్లిష్ట అంశాలను ఈ కార్యక్రమంలో విశదీకరించి చర్చించడం ద్వారా ఉపాధ్యాయులు, భాషా పండితులు, సాహితీ వేత్తలకు అవగాహన కల్పించడం సాధ్యమయింది.

## ప్రసిద్ధ కవులచే 'కావ్యగానం'

ఈ యుగ ధర్మం – "ఎవరి గోసను వారే చెప్పాలే!" ఈ సూత్రాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రముఖ కవులు తాము రాసిన కవితల గురించి, దాని నేపథ్యాన్ని గురించి వారి ముఖతః వారే వివరించే విధంగా వినూత్నమైన కార్యక్రమాన్ని 'కావ్యగానం' అనే పేరిట తెలుగు భాషా చైతన్య సమితితో కలిసి తెలంగాణ సాహిత్య అకాడమి ప్రతి ఆదివారం నిర్వహించింది. అనుమాండ్ల భూమయ్య, కూరెళ్ల విఠలాచార్య, తిరునగరి, జింబో, గంద్ర లక్షణ రావు, రామాచంద్రమౌళి, జలజం, నాళేశ్వరం, సుద్దాల అశోక్ తేజ, అయినంపూడి శ్రీలక్ష్మీ, యాకూబ్, వనపట్ల, జూపాక సుభద్ర, కోట్ల వెంకటేశ్వరరెడ్డి, సుంకిరెడ్డి, అన్నవరం, అఫ్సర్, ప్రసేన్, జూకంటి, వేణు సంకోజు, నలిమెల భాస్కర్, షాజహానా, ఎస్వీ సత్యనారాయణ, దేశపతి శ్రీనివాస్, దోరవేటి, కాంచనపల్లి, దామెర రాములు, శిలాలోహిత, స్వాతి శ్రీపాద, రేణుక అయోల, కొండెపూడి నిర్మల, మహెజబీన్, సీతారాం, రేడియం మొదలగు సమకాలీన కవులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సాహిత్య ప్రస్థానాన్ని, కవితా విశేషాలను వివరించడం పరిశోధనలకు, భవిష్యత్ తరాలకు ఒక డాక్యుమెంటేషన్‌ను అందజేసిందని చెప్పవచ్చు.

## ప్రచురణ విక్రయ కేంద్రం ఏర్పాటు :

తెలంగాణ సాహిత్య అకాడమి ప్రచురించిన పుస్తకాలను విద్యార్థులు, పరిశోధకులు, పోటీ పరీక్షల అభ్యర్థులకు, సాహితీ ప్రియులకు అందరికీ అందుబాటులో ఉంచడానికి రవీంద్రభారతి ప్రాంగణంలో శాశ్వత విక్రయ కేంద్రాన్ని 13 నవంబర్, 2020 నాడు ఏర్పాటు చేసింది. దీనివల్ల వ్యక్తులు పుస్తకాలను చూడటం, చదవడం, అవసరమైన వాటిని డిస్కౌంట్‌లో కొనుగోలు చేసే అవకాశం లభించింది. ప్రతి యేటా ప్రతిష్ఠాత్మకంగా భాషా సాంస్కృతిక శాఖ మరియు హైదరాబాద్ బుక్ ఫెయిర్ సొసైటీ సంయుక్తంగా నిర్వహించే బుక్ ఫెయిర్‌లో తెలంగాణ సాహిత్య అకాడమికి ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేయడం ద్వారా ఫెయిర్‌ను సందర్శించే లక్షలాది మంది పుస్తక ప్రేమికులకు అకాడమీ ప్రచురించిన పుస్తకాలను చేరువ చేసింది.

### సోషల్ మీడియా ద్వారా తెలంగాణాసాహితీ, భాషా విషయాల వ్యాప్తి

తెలంగాణకు సంబంధించిన సాహితీ, భాషా విషయాలు, వైతాళికులకు సంబంధించిన విశేషాంశాలను, జీవన ప్రస్థానాన్ని వాట్సప్, యూట్యూబ్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా



ఎప్పటికప్పుడు, సందర్భోచితంగా తెలియపరుస్తూ ఒకవైపు తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యక్రమాలను, మరొకవైపు ఆ విశేషాలను అన్ని వర్గాల ప్రజలకు అందించే ప్రయత్నాన్ని చేసింది.

ఇలా 'కోవిడ్ సవాలు'ను అవకాశంగా మలుచుకుంటూ గణనీయమైనంత సాహితీ, భాషా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా తెలంగాణ సాహిత్య అకాడమి తెలంగాణ ప్రాంతం అనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉండే తెలుగు వారం దరికీ చేరువ అయింది. సౌతాఫ్రికా నుండి మొదలు కొని ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వరకు, కెనడా నుంచి మొదలుకొని బ్రిటన్ వరకు వివిధ ఎన్ఆర్ఐ సంస్థలతో సమన్వయం చేసుకుంటూ తెలంగాణ సాహిత్య అకాడమి రక రకాల సాహిత్య కార్యక్రమాలను నిర్వహించింది. ఇక దేశీయంగా వివిధ సాహితీ సంస్థల సహకారంతో పైన తెలిపిన విభిన్నమైన సాహితీ కార్యక్రమా లను విజయవంతంగా నిర్వహించింది. ప్రస్తుతం "హైబ్రిడ్ తరహా"లో ఆన్‌లైన్/ వర్చువల్ కార్యక్రమాలను, ఆఫ్‌లైన్ కార్యక్రమాలను సమాంతరంగా నిర్వహిస్తూ వర్గాలు, ప్రాంత పరిమితులకు అతీతంగా తెలంగాణ సాహిత్య అకాడమీ అందరినీ కలుపుకొని పోవాలనే లక్ష్యాన్ని సాధించడంలో సఫలీకృతం అయింది.



## పుస్తక ప్రచురణలు :

తెలంగాణ సాహిత్య అకాడమి ప్రధాన లక్ష్యాలలో పుస్తక ప్రచురణలు కూడా ఒకటి. దీనివల్ల ఆయా భాషా, సాహిత్య విషయాలు గ్రంథస్థం కావడమే కాక, భావి తరాలకు 'రెఫరెన్స్'గా నిలుస్తాయి. అందుకే "తెలంగాణ భాష–ఒక అవలోకనం" (నలిమెల భాస్కర్) వంటి పుస్తకాలను ఎన్నిటినో తెలంగాణ సాహిత్య అకాడమీ ద్వారా ప్రచురించారు.

అంతేగాక, బహుముఖ ప్రజ్ఞాశాలిగా, విద్యావేత్తగా, సాహితీవేత్తగా, రాజనీతిజ్ఞుడిగా, పాలనాదక్షుడిగా, ఆర్థిక సంస్కరణల ప్రతిపాదకుడిగా పూర్వ ప్రధాని పి.వి. నరసింహారావు పాత్ర రాష్ట్ర దేశ విషయాలలో అనన్య సమాన్యమైనది. ఆయన శత జయంతి సందర్భంగా వారి మూర్తి మత్వాన్ని 360 డిగ్రీలలో ఆవిష్కరించడమే ప్రధాన లక్ష్యమని ప్రకటించిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారి ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ సాహిత్య అకాడమీ మొత్తం 8 పుస్తకాలను ప్రచురించింది. వాటిలో పీవీ రాసినవి నాలుగు పుస్తకాలు కాగా, మిగతావి ఆయన కృషిని, జీవితాన్ని విశ్లేషించే గ్రంథాలు కావడం విశేషం. ఇవే కాకుండా సమకాలీన సాహితీ వేత్తల రచనలు, జీవితం, సాహిత్యంపై చర్చ – సదస్సులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రముఖ సాహితీవేత్త జూలూరు గౌరీశంకర్‌ని నూతన అధ్యక్షుడిగా నియమించారు. ఈయన నేతృత్వంలో చిరకాలంలోనే తెలంగాణ సాహిత్య అకాడమీ వేసిన బాటను, చేసిన కృషిని కొనసాగిస్తూనే, రాబోయే కాలంలో యువతను, పూర్వకవులు, సమకాలీన కవులను, సాహితీ వేత్తలను, అనువాదకులను, రచయితలను అందర్నీ కలుపుకుంటూ ఒక సంపూర్ణ, సమగ్ర తెలంగాణ సాహితీ మూర్తిమత్వాన్ని ఆవిష్కరించే దిశగా తెలంగాణ సాహిత్య అకాడమి ద్విగుణీకృత ఉత్సాహంతో ముందడుగు వేస్తోంది.




## BATHUKAMMA FESTIVAL 2016

A. Date: 17 October 2016 B. Venue: Scout hall, Belconnen
C. Chief Guests: our sisters, mothers, grand mothers, kids, aunties,etc.
D. Highlights: Bathukamma festival has been established as a truly signature event for all Canberrans, not just Telanganites. The event in 2016 was bigger and better than the one in 2015. We all had a great festive time with perfect weather and the lakeside ambience was icing on the cake. Be sure to check out the collage of memories from the day on the next page.

# తెలంగాణ విశిష్ట దేవాలయాలు



## రామప్ప గుడి

శిల్పకళా విశిష్టతతో నిర్మితమైన రామప్ప గుడి వరంగల్ జిల్లా ములుగు తాలూకాలో ఉంది. ఇది వరంగల్లుకు నలభై మైళ్ళ దూరంలో ఉంది. ఈ గుడిని 1162 లో రుద్రసేనాని అనే రెడ్డి సామంతు రాజు కట్టించాడు. రామప్పగుడి ఆలయ నిర్మాణంలోని చిత్ర కౌశలం, శిల్పకళా నైపుణ్యం వర్ణించనలవికానివి. ఈ కాకతీయ శిల్పకళా చాతుర్యం ఇన్నేళ్ళు గడిచినా, ఈ నాటికి చూపరులకు అమితానందాన్ని కలిగిస్తూంది. భరత నాట్య శాస్త్రమంతా మూర్తీ భవించినట్లుగా, స్తంభాలమీదా, కప్పులమీదా, కనబడుతుంది. రామప్ప గుడిలోని విగ్రహాలు, స్తంభాలపై ఉన్న శిల్పాలు ముఖ్యంగా దేవాలయ మంటపంపై కోణాల్లో నాలుగు పక్కలా అమర్చిన పెద్ద నల్లారాతి నాట్య కత్తెల విగ్రహాలు అతి సుందరమైనవి. ఆ విగ్రహాల సొమ్ముల అలంకరణలు, వాటి త్రిభంగీ నాట్య భంగిమలూ శిల్పకారుల్నే సమ్మోహితుల్ని చేస్తున్నాయి. దేవాలయంలోని స్తంభాలపై చెక్కిన నాట్య భంగిమలు, మృదంగాది వాద్యముల, అనేక రకములైన వాద్యముల రేఖలు చిత్రించబడి ఉన్నాయి. జాయప సేనాని రచించిన నృత్తరత్నావళిలో ఉదహరించిన నాట్యశిల్పమంతా రామప్ప గుడిలో తొణికిసలాడుతూ ఉంది.

పాలంపేటలోని రామప్ప చెరువు కట్ట తూర్పు చివరనున్న దేవాలయం లోపలి భాగంలో స్త్రీలు మద్దెల వాయిస్తూ వుండగా, వివిధ భంగిమలలో నృత్యం చేస్తున్న అనేక మంది ఆటకత్తెల శిల్పాలున్నాయి. అదే దేవాలయం పడమటి వైపు ద్వార బంధాలమీద మార్ధంగికురాంద్ర శిల్పాలున్నాయి. వరంగల్లు రుద్రమదేవి కోట ద్వారబంధంపై రాతి పలక మీద మార్ధంగికురాంద్ర శిల్పాలు చెక్కబడి ఉన్నాయి. ఆ కోటలోనే స్వయంభూ దేవాలయంలో ఒక చిన్న శివ తాండవ నృత్య శిల్పముంది. హనుమకొండ వెయ్యి స్తంభాల గర్భగుడి ద్వారబంధాల మీద వివిధ నాట్యాల నృత్య భంగిమలలో స్త్రీల శిల్పాలున్నాయి.


రామప్ప చెరువు కట్ట తూర్పు చివరనున్న దేవాలయంలోపలి భాగంలో స్త్రీలు మద్దెల వాయిస్తూ వుండగా, వివిధ భంగిమలలో నృత్యం చేస్తున్న అనేక మంది ఆటకత్తెల శిల్పాలున్నాయి. అదే దేవాలయం పడమటి వైపు ద్వారబంధాల మీద మార్ధంగికురాంద్ర శిల్పాలున్నాయి. వరంగల్లు రుద్రమదేవి కోట ద్వారబంధంపై రాతి పలక మీద మార్ధం గికురాంద్ర శిల్పాలు చెక్కబడి ఉన్నాయి. ఆ కోటలోనే స్వయంభూ దేవాలయంలో ఒక చిన్న శివ తాండవ నృత్య శిల్పముంది. హనుమకొండ వెయ్యి స్తంభాల గర్భగుడి ద్వార స్తంభాల మీద వివిధ నాట్యాల నృత్య భంగిమలలో స్త్రీల శిల్పాలున్నాయి.

## కీసర గుట్ట రామలింగేశ్వర స్వామి ఆలయము

త్రేతాయుగంలో అయోధ్యా నగరాన్ని పాలించిన శ్రీరాముడు సీతాదేవి, హనుమంతులతో వన విహారమునకై వచ్చి, ఇక్కడి ప్రకృతి సౌందర్యానికి ఆనందభరితుడై ఇక్కడ ఒక శివలింగాన్ని ప్రతిష్ఠించడానికి నిశ్చయించారు. ఈ విషయమై అరణ్య ప్రాంతములోని మహర్షులను సంప్రదించగా వారు సంతోషించి శివలింగ ప్రతిష్ఠాపన కోసం సుముహూర్తాన్ని నిర్ణయించారు. అప్పుడు శ్రీరామచంద్రుడు హనుమంతుని కాశీ క్షేత్రమునకు వెళ్ళి గొప్ప శివలింగమును తీసుకొని రావలసినదని ఆజ్ఞాపిస్తారు. ఆంజనేయుడు ఆకాశమార్గాన కాశీక్షేత్రానికి వెళ్ళగా, ఈశ్వరుడు నూటొక్క శివలింగముల రూపములో దర్శనమిచ్చాడు.



అతడు పరమేశ్వరుని ప్రార్థించి నూటొక్క శివలింగములను తీసుకొని బయలు దేరాడు. ఇక్కడ మహర్షులు నిర్ణయించిన సుముహూర్తము సమీపిస్తుండగా శ్రీరాముడి పరమేశ్వరుని ప్రార్థింపగా ముహూర్త సమయమునకు ఈశ్వరుడు ప్రత్యక్షమై శివలింగ రూపమును ధరించాడు. శ్రీసీతారామచంద్రులు ఆ శివలింగమును ప్రతిష్ఠించి అభిషేకించారు. అందువలన ఈ స్వామికి "శ్రీరామ లింగేశ్వరస్వామి" అని పేరు వచ్చింది. తరువాత హనుమంతుడు 101 శివ లింగములను తీసుకువచ్చి, అప్పటికే ప్రతిష్ఠ జరగడంతో ఆవేశముతో తాను తెచ్చిన శివలింగములను తోకతో విసిరి వేసెను. ఆ శివ లింగాలన్నీ పరిసర ప్రాంతములలో అక్కడక్కడా పడినవి. హనుమంతుని శాంతింపజేయుటకు ఈ క్షేత్రము ఆచంద్రతారార్కం అతని పేరుమీద 'కేసరిగిరి'గా ప్రసిద్ధిచెందుతుందని ఆశీర్వదించెను. హనుమంతుడు శాంతించి తాను తెచ్చిన శివలింగములలో ఒక దానిని స్వామివారి వామభాగములో ప్రతిష్ఠించాడు. అదే మారుతీ కాశీ విశ్వేశ్వరాలయము. కాలక్రమేణా కేసరిగిరి క్షేత్రము కీసరగుట్ట'గా రూపాంతరం చెందింది. ఇక్కడ స్వామివారు పశ్చిమ ముఖముగా ఉండుట విశేషము.





చారిత్రక పరిశోధకుల అభిప్రాయము ప్రకారం సా.శ. 4వ శతాబ్దం ఉత్తరార్ధం నుండి 7వ శతాబ్దం పూర్వార్థం వరకు ఆంధ్రదేశాన్ని ఏకచ్ఛత్రాధి పత్యంగా పరిపాలించిన విష్ణు కుండిన రాజవంశమునకు కీస రగుట్టతో సన్నిహిత సంబంధం ఉన్నట్లు తెలుస్తుంది. వీరి రాజ ముద్రిక లంఘించు సింహం (కేసరి).

విష్ణుకుండినులు మొదట ఇంద్రపురిని (నేటి నల్గొండ జిల్లా రామన్నపేట మండలం లోని తుమ్మలగూడెం) రాజ ధానిగా చేసుకొని ప్రజారంజకంగా పరిపాలన చేశారు. విష్ణుకుండినులు తెలుగుభాషను అధికార భాషగా మొట్టమొదట గుర్తించినట్లు ఇక్కడ లభించిన శాసనాల ద్వారా తెలుస్తున్నది. ఈ వంశీయులు అపురూపమైన దేవాలయాలను, గుహాలయా లను నిర్మించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదు నుండి 25 కి.మీ దూరములో ఉంది. "మహా శివరాత్రి" పండుగ రోజు ఆలయమును దర్శించుటకు రాష్ట్రము నలుమూలల నుండి భక్తులు విచ్చేయుదురు. ఈక్షేత్రము జంట నగరాలకు చాల దగ్గరగా వున్నందున భక్తులు విశేషంగా నిత్యము వస్తుంటారు.

## చిలుకూరు బాలాజీ దేవాలయము

చిలుకూరు బాలాజీ దేవాలయం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని చిలుకూరు గ్రామంలో ఉంది. నగర విస్తరీకరణలో ప్రస్తుతం ఈ క్షేత్రము హైదరాబాదు నగరంలో ఒక భాగమైపోయింది. నగరంలోని అన్ని ప్రాంతాల నుండి బస్సులు నడుస్తుంటాయి.

బాలాజీ వేంకటేశ్వరుని అనేక నామాల్లో ఒకటి. ఈ ఆలయం పెద్ద ఆర్భాటాలు లేకుండా, సీదాసాదాగా ఉంటుంది. భక్తులు పెద్ద సంఖ్యలో ఇక్కడికి వచ్చి దర్శనం చేసుకొంటుంటారు. మొక్కుగా ప్రదక్షిణలు చేస్తుంటారు. ఇక్కడ మొక్కుకుంటే వీసా తొందరగా వస్తుందని చాలా మంది నమ్మకం. అందుకే ఇక్కడి బాలాజీని వీసా బాలాజీ అని కూడా పిలుస్తారు. ఇక్కడ దేవాలయం గురించి ప్రభుత్వానికి, ప్రస్తుత నిర్వాహకులకు మధ్య కొంత వివాదం ఉంది. దేవాలయం మరీ చిన్నదిగా ఉండి, కేవలం లోపల నలుగురైదుగురు మాత్రమే పట్టే వీలు కలిగి ఉంటుంది. కొంత కాలం వరకూ కనీస రవాణా సౌకర్యాలు సైతం లేని ఈ దేవాలయం ఇప్పుడు ప్రత్యేక బస్సులు నడిపించే పరిస్థితికి చేరుకొన్నది. సా.శ.1067లో అప్పటి రాజు అసగ మారస నేతృత్వంలో నిర్మించిన ఈ చిలుకూరు దేవాలయాల గూర్చి పూర్తి స్థాయిలో పరిశోధన చేసి, నాటి శిలాశాసనాలు, వాటి వివరాలతో సహా ప్రచురించిన ఈ గ్రంథాన్ని 2005 మార్చి 25న అప్పటి శాసన సభ సభాపతి కె.ఆర్.సురేశ్ రెడ్డి విడుదల చేశారు.



## గుహలో అనంత పద్మనాభుడు



నిజామాబాద్ జిల్లా కేంద్రానికి 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న మల్కాపూర్ గ్రామమంలో ఈ పద్మనాభుడు ఆలయమున్నది. ఇది స్వయంభూ దేవాలయము. జిల్లా కేంద్రానికి సమీపంలోనే ఉన్నందున రవాణా సౌకర్యాలు బాగా ఉన్నాయి. మూడున్నర శతాబ్దాల పైగా చరిత్ర కలిగినది ఈ ఆలయము. స్వయంభువుగా వెలసిన పద్మనాభ ఆలయాలు మన రాష్ట్రంలో రెండే ఉన్నాయి. రంగా రెడ్డి జిల్లా వికారాబాదులోని అనంత గిరి మొదటిది. రెండోది నిజామాబాది జిల్లాలోని మల్కాపూరులోని ఈ క్షేత్రము. చారిత్రక ఆధారాలను బట్టి.. వికారాబాదులోని అనంత పద్మనాభస్వామి ఆలయ పూజారుల కుటుంబానికి చెందిన కోనమాచార్యులనే బ్రాహ్మణుడు నిజామాబాదు జిల్లాలోని మల్కాపూరు ప్రాంతంలో ఉండే వాడు. ఒకసారి విష్ణుమూర్తి ఆయనకు కలలో కనిపించి ఈ క్షేత్ర పాలకులు ఇక్కడికి వచ్చినపుడు తాను తెల్లని గుర్రం రూపంలో కనిపిస్తానని, ఆ గుర్రం పరుగులు తీస్తూ ఎక్కడ అంతర్ధానం అవుతుందో అక్కడ తాను స్వయంభువుగా అవతరిస్తానని చెప్పాడు. ఒక రోజున ఆ ప్రాంత పాలకులైన గాంధారీ సంస్థానాధీశులు మల్కాపురము..... గుండారం గ్రామాల మధ్య ఉన్న పెద్ద చెరువు గట్టుపై ప్రయాణిస్తున్నపుడు తాము ప్రయాణిస్తున్న ఎడ్లబండి ఇరుసు విరిగి పోయింది. దాన్ని సరిచేసుకునే సమయానికి అక్కడికొచ్చిన కోనమాచార్యులు తనకు కలలో విష్ణుమూర్తి చెప్పిన విషయాన్ని చెప్పగా ..... అదే సమయంలో ఒక తెల్లని గుర్రం తమ ముందు పరుగులు తీయడం మొదలు పెట్టింది. కోనమాచార్యులు, సంస్థానాధీశులు..... ఆ గుర్రాన్ని వెంబడించారు. ఆ గుర్రం మల్కాపూరు శివార్లలోని ఒక గుట్టల్లో ఉన్న ఓ గుహలోకి వెళ్లి అంతర్ధానమై పోయింది. గుర్రాన్ని వెంబడించిన వారు ఆ గుహలో పరీక్షించి చూడగా ..... రాళ్లమధ్యలో ఒక సన్నని కాంతి ప్రసరిస్తున్నది. దానినే లక్ష్మీ అనంత పద్మనాభ స్వామి రూపంగా భావించి పూజలు చేయ నారంభించారు. కొన్నాళ్లకు సన్నని కాంతి రూపంలో ఉన్న ఆవెలుగు అమ్మవారి సహితంగా శంఖు చక్రాలతో భక్తులకు అనంత పద్మనాభ స్వామి దర్శనమిచ్చాడు. అది ఎత్తైన ప్రదేశం అయినందున స్వామి వారిని దర్శించుకోడానికి నిచ్చెనపైకి ఎక్కి చూడాలి. స్వామి వారికి పూజలు చేయడానికి పూజారులకు, దర్శనంకొరకు వచ్చిన భక్తులకు ఇది కొంత కష్టంగా ఉన్నందున ఆ గుహలోనే మరో ఆనంత శయన విగ్రహాన్ని ప్రతిష్ఠ చేశారు పాలకులు. ప్రస్తుతం వారు ఏర్పాటు చేసిన స్వామి వారి విగ్రహానికే పూజలు జరుగుతున్నాయి.

ఈ అనంత పద్మనాభునికి ఏటా మాఘ బహుళ తదియ నుండి అష్టమి వరకు వారం రోజుల పాటు బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతాయి. అందులో భాగంగా .... పంచమి రోజున స్వామి వారి కల్యాణం, సప్తమి నాడు రథోత్సవం నిర్వహిస్తారు. ఈ బ్రహ్మోత్సవాలను నాలుగు గ్రామాల వాళ్లు నిర్వహిం చడం విశేషం. ఒక ఏడాది ధర్మారం గ్రామవాసులు నిర్వహిస్తే






## పాలమూరు తిరుపతి

తిరుమల కొండపై వెలసిన శ్రీవేంకటేశ్వరస్వామి వలెనే మహబూబ్‌నగర్ జిల్లాలోని కురుమూర్తి గ్రామంలో కూడా అన్ని విధాల తిరుమల ఏడు కొండల స్వామి వలె మరో స్వామి వెలిశాడు. తిరుమలలో శ్రీవారు వెలసిన కొండను అనంత గిరి అంటారు. ఇక్కడ కురుమూర్తిలో శ్రీవారు వెలసిన కొండను దేవతాద్రి అంటారు. తిరుమలలో లాగానే ఇక్కడా వినాయకునికి విగ్రహం లేదు. తిరుమలలో వలెనే ఇక్కడా వేంకటేశ్వరుడు ఏడు కొండల నడుమ వెలిశాడు. ఆ ఏడు కొండలు వరుసగా శ్వేతాద్రి, ఏకాద్రి, దుర్గాద్రి, గణాద్రి, భల్లూకాద్రి, పతకాద్రి, దేవతాద్రి. తిరుమలలో వలెనే ఇక్కడా స్వామి వారు వీరస్థానక భంగిమలో కొలువై ఉన్నారు. ఇక్కడ కూడా తిరుమల మెట్ల దారిలో ఉన్నట్టు శ్రీవారి పాద చిహ్నాలున్నాయి. ఇలా తిరుమలతో అన్నివిధాల పోలికలున్న శ్రీవేంకటేశ్వరాలయం (పాలమూరు) మహబూబ్ నగర్ జిల్లాలో కురుమూర్తి గ్రామంలో వెలసి ఉంది. అందుకే దీనిని పాలమూరు తిరుపతి అంటారు.

తదుపరి ఏడాది లక్ష్మాపూరు, మల్కాపూరు, గ్రామస్థులు నిర్వహిస్తారు. ఈ ఉత్స వాలకు పరిసర జిల్లాల నుండే కాక మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి కూడా భక్తులు తండోప తండాలుగా వస్తారు. ఈ క్షేత్రంలో ప్రతి శనివారం, అన్నదానం నిర్వహిస్తారు.

## కేతకీ సంగమేశ్వరాలయం

స్కాంద పురాణం ప్రకారం పూర్వం కేతకి అనే అప్సరస కొన్ని కారణాల వల్ల ఒక ముని శాపంతో కేతకీ వనంగా అనగా మొగలి వనంగా మారిందట. ఒకసారి బ్రహ్మ .... కేతకీ వనంలో శివుని గూర్చి తపస్సు చేయగా, శివుడు లింగ రూపంలో ప్రత్యక్షం అయ్యాడు. బ్రహ్మ కోరిక మేరకు శివుడు బాణలింగ రూపంలో అక్కడే వెలిశాడు. అందుకే ఆ క్షేత్రానికి కేతకీ సంగమేశ్వర క్షేత్రమని పేరు. ఈ ఆలయంలో సంగమేశ్వరుడు, కేతకి, పార్వతి సమేతంగా కొలువు దీరి ఉన్నాడు. ఈ ఆలయ వెనక భాగములో ఒక కోనేరు (గుండం) ఉంది. కాశీలో ప్రవహించే గంగా నది యొక్క ఒక ధార భూగర్భ మార్గాన వచ్చి ఈ గుండంలో కలుస్తుందని భక్తుల నమ్మిక. మధ్యాహ్నం స్వామివారికి నైవేద్యం ఈ గుండంలోనే పెడతారు. ఈ గుండానికి ఉన్న గోడకు ఒక రంధ్రం ఉంది.



గుండంలో నీరు నిండుగా ఉన్నప్పుడు ఈ రంధ్రం కనబడదు. ప్రతిరోజు మధ్యాహ్నం గుండంలోని నీటిని ఆ రంధ్రం ద్వారా సగం వరకు వదిలేస్తారు. ఆ సమయంలో స్వామి వారికి ఒక ఆకులో నైవేద్యం పెట్టగా అది నీటితో బాటు ఆ రంధ్రం గుండా వెళ్లి పోతుంది. అలా ఆ నీరు ఒక సొరంగం లోనికి వెడుతుందని భక్తుల నమ్మిక. నీటితో బాటు నైవేద్యం కూడా లోపలికి వెళ్ళి పోతుంది. కాసేపటికి ఆ గుండం స్వచ్ఛమైన నీటితో పూర్తిగా నిండి పోతుంది. ఇదంతా సంగమేశ్వరుని లీలగా భక్తులు భావిస్తారు. భక్తులు ఈ కోనేరులో స్నానం చేస్తే సర్వ రోగాలు, పాపాలు నశిస్తాయని నమ్ముతారు. ఈ ఆలయ ప్రాంగణంలో ఒక చెట్టుక్రింద ఒక శివ లింగం ఉంది. దానిని కేవలం చేతి వేళ్లతో పైకి లేపితే వారి కోరికలు నెరవేరుతాయని ప్రజల నమ్మకం. దీనిని కోరికల లింగం అని అంటారు.





మరే ఆలయంలో లేనివిధంగా ఇక్కడి శివునికి ప్రత్యేక పూజలు జరుగుతాయి. ప్రతిరోజు మొగిలి పూలతో అభిషేకం నిర్వహిస్తారు. అన్నపూజ, తమలపాకుల పూజ చేస్తారు. భక్తులు చెరకు ముక్కలతో అర్చన చేస్తారు. మహా శివరాత్రికి, కార్తీక, శ్రావణ మాసాల్లోను, దేవీ నవరాత్రుల్లోను భక్తులు ఎక్కువగా వస్తుంటారు. శివరాత్రికి తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలు జరుగు తాయి. ఏటా కార్తీక మాసంలో పార్వతీ సంగమేశ్వరుల కళ్యాణం వైభవంగా జరుగుతుంది. ఈ ఉత్సవాలకు చుట్టుప్రక్కల జిల్లాలనుండే కాక మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి కూడా భక్తులు అధికంగా వస్తుంటారు.

హైదరాబాదు.... బొంబాయి రహదారిలో జహీరాబాదుకు 15 కిలో మీటర్ల దూరంలో కేతకీ సంగమేశ్వరాలయము ఉంది. జహీరాబాదు బస్సు స్టాండు నుండి బస్సులు, ఆటోలు విరివిగానే ఉంటాయి.

## జ్ఞాన సరస్వతి దేవాలయం

నిర్మల్ జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలోనే ప్రఖ్యాతి చెందిన ఆలయం జ్ఞానసరస్వతి ఆలయం. ఇది నిర్మల్ జిల్లా బాసర మండలం, బాసరలో ఉంది. ఈ ఆలయం నిర్మల్ పట్టణానికి 35 కి.మీ దూరంలో గోదావరి నది ఒడ్డున ఉంది. హైదరాబాదుకు సుమారు 200 కి.మీ. దూరంలో ఉంది. భారతదేశంలో ఉన్న ప్రముఖ సరస్వతీ దేవాలయాల్లో ఒకటి కాశ్మీరులో ఉండగా, రెండవది ఇదేనని చెపవుకోవచ్చు. బాసరలో జ్ఞాన సరస్వతీ అమ్మవారు మహాలక్ష్మి, మహాకాళి సమేతులై కొలువు తీరి ఉన్నారు. ఇక్కడి మందిరం చాళుక్యులకాలంలో నిర్మింపబడింది. ఈ మందిరం సాదా సీదాగా ఎంతో ప్రశాంతమైన వాతావరణంలో ఉంది.

బాసర క్షేత్రాన్ని వేదవ్యాసుడు ప్రతిష్ఠించినట్లు స్థలపురాణం చెబుతోంది. కురుక్షేత్ర యుద్ధానంతరం వేదవ్యాసుడు మనశ్శాంతి కోరి, తన కుమారుడైన శుకునితో దండ కారణ్యానికి వచ్చి ఇక్కడ గోదావరి తీరాన ఉన్న ప్రశాంత వాతావరణానికి ముగ్ధుడై ఇక్కడ కుటీరం నిర్మించి, తపస్సు చేయడం ప్రారంభించాడు. వేదవ్యాస మహర్షికి జగన్మాత దర్శనమిచ్చి ముగ్గురమ్మలకు ఆలయాన్ని నిర్మించమని ఆదేశించింది. వ్యాసుడు నదిలోంచి మూడు గుప్పెళ్ళు ఇసుక తెచ్చి ముగ్గురు దేవతలమూర్తులును ప్రతిష్ఠించాడు. వ్యాసుడు ఇక్కడ కొంత కాలం నివసించాడని తెలుస్తుంది.కనుక అప్పటినుండి ఈ ఊరు వ్యాసపురి, వ్యాసర అనబడి, తరువాత ఇక్కడ ఉన్న మహారాష్ట్ర ప్రజల ప్రభావం వలన 'బాసర' గా నామాంతరాన్ని సంతరించుకుంది. ఇక్కడ వ్యాస నిర్మితమైన ఇసుక విగ్రహాలకు పసుపు పూసి అలంకరించి పూజలు నిర్వహిస్తారు. ఈ పసుపును ఒక్క రవ్వంత తినినా అత్యంత విజ్ఞానం, జ్ఞానం లభిస్తుందని గాఢంగా విశ్వసిస్తారు. ఆది కవి వాల్మీకి ఇక్కడ సరస్వతీ దేవిని ప్రతిష్ఠించి రామాయణం వ్రాసాడని బ్రహ్మాండ పురాణం వివరిస్తుంది. ఈ గుడికి సమీపంలో వాల్మీకి మహర్షి సమాధి, పాలరాతి శిల ఉన్నాయి. మంజీరా, గోదావరి తీరాన రాష్ట్రకూటుల చేత నిర్మించబడిన మూడు దేవాలయాలలో ఇది ఒకటని విశ్వసించబడు తుంది. ఆరవ శతాబ్దంలో నందగిరి ప్రాంతాంలో నందేడుని రాజధానిగా చేసుకుని పరిపాలించిన బిజలుడు అను రాజు బాసరలోని ఈ ఆలయాన్ని నిర్మించాడన్న కథనం ప్రచారంలో ఉంది.

ఇక్కడ సరస్వతీ ఆలయంలో బాలబాలికలకు అక్షరాభ్యాసం చేయడానికి ప్రజలు అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. ఇక్కడ ఉన్న త్రిదేవీ మూర్తులు వ్యాస ప్రతిష్ఠితం కనుక ఈ ప్రత్యేకత. అక్షరాభ్యాసానికి ప్రత్యేక రుసుం ఉంటుంది.

హైదరాబాదు-మన్మాడ్ మార్గంలో బాసర స్టేషను ఉంది. రాష్ట్ర రాజధాని హైదరాబాదు





నుండి, మరికొన్ని సమీప పట్టణాలనుండి (నిర్మల్, నిజామాబాద్, భైంసా) బస్సు సౌకర్యం ఉంది. నిజామాబాదు నుండి బాసరకు 40 కి.మీ. దూరం. నిర్మల్ పట్టణానికి 35 కి.మీ. హైదరాబాదుకు సుమారు 205 కి.మీ. దూరం.

## శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయం, వేములవాడ

వేములవాడ దక్షిణ కాశీగా పిలువబడుతున్న తెలంగాణ రాష్ట్రంలోని ఒక పుణ్యక్షేత్రం. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు 160 కిలోమీటర్లు, జిల్లా కేంద్రమైన కరీంనగర్‌కు 36 కిలోమీటర్ల దూరంలో వున్న వేములవాడ రాజరాజేశ్వరస్వామి క్షేత్రం పౌరాణికంగా, చారిత్రాత్మకంగా పలు విశిష్టతలను సంతరించుకున్నది.

ఈ దేవాలయంలో శ్రీపార్వతీ రాజరాజేశ్వరీదేవి సమేతుడై లింగ రూపంలో వెలసి నిత్యం పూజలందుకుంటున్నాడు. భాస్కర క్షేత్రంగా, హరిహర క్షేత్రంగా పిలవబడే ఈ క్షేత్రం గురించి భవిష్యోత్తర పురాణం లోని రాజేశ్వరఖండంలో చెప్పబడింది. అర్జునుడి మునిమనవడైన నరేంద్రుడు ఒక ఋషిని చంపటం వల్ల కలిగిన బ్రహ్మహత్యాపాతకాన్ని వదిలించుకోడానికి దేశాటన చేస్తూ ఇక్కడికి చేరుకున్నాడట. ఇక్కడి ధర్మగుండంలో స్నానం చేసి, జపం చేస్తున్న నరేం ద్రుడికి కొలనులో శివలింగం దొరికిందట. కొలను సమీపంలో శివలింగాన్ని ప్రతిష్ఠించి పూజించిన నరేంద్రుడికి శివుడు ప్రత్యక్షమై బ్రహ్మహత్యాపాతకం నుంచి విముక్తి కలిగించాడట. ఆ శివలింగమే ఇప్పుడున్న మూలవిరాట్టని స్థల పురాణం. ఈ పురాతన గ్రామం పశ్చిమ చాళుక్యుల కాలం నుండి ఉన్నదని ఇక్కడ లభించిన పురాతత్వ ఆధారాలను బట్టి తెలుస్తోంది. పశ్చిమ చాళుక్యులు నిర్మించిన రాజరాజేశ్వర స్వామి దేవాయమునకు వేములవాడ ప్రసిద్ధి చెందింది. చారిత్రక ప్రసిద్ధి కలిగిన ఈ దేవాలయానికి సుదూర ప్రాంతాల నుండి యాత్రికులు వస్తూ ఉంటారు. 1830లో కాశీయాత్రలో భాగంగా నాటి నైజాం ప్రాంతాలలో మజిలీ చేస్తూ వెళ్ళిన ఏనుగుల వీరాస్వామయ్య ఈ పుణ్యక్షేత్రాన్ని గురించి తన కాశీయాత్ర చరిత్రలో ప్రస్తావించారు. తన యాత్రామార్గంలోని మజిలీల్లో ఇక్కడికి సమీపమైన మజిలీ జగనంపల్లి (డిచ్‌పల్లి సమీపంలోని గ్రామం) గురించి వ్రాస్తూ అక్కడికి 4 మజిలీల దూరంలో వేములవాడ ఉన్నదని వ్రాశారు. అది మహాక్షేత్రమని, భీమేశ్వర రాజేశ్వర క్షేత్రమని పేర్కొన్నారు. అప్పట్లో ఈ ప్రాంతానికి పులుల భయం తీవ్రంగా ఉండేదని, కోడెలను పులులు బాధించేవని పేర్కొన్నారు.

శివరాత్రి రోజున వంద మంది అర్చకులతో మహాలింగార్చన జరుగుతుంది. అమావాస్య దాటి ఏకాదశి మొదలైన అర్ధరాత్రివేళ శివునికి ఏకాదశ రుద్రాభిషేకం చేస్తారు. ఇక్కడ భక్తులు చేసే పూజల్లో ప్రముఖ మైనది కోడె మొక్కు . భక్తులు గిత్తను తీసుకొచ్చి గుడి చుట్టూ ప్రదక్షిణ చేయించి ప్రాంగణంలో కట్టేసి, ఆ గిత్తను దేవాలయానికిదక్షిణగా ఇచ్చే స్తారు. దీనివల్ల సంతానప్రాప్తి కలుగుతుందని నమ్ముతారు. పవిత్రమైన గండ దీపాన్ని వెలిగించడం కూడా ఎంతో పుణ్యకరమని భక్తులు భావిస్తారు. శైవులు, వైష్ణవులు, జైనులు, బౌద్ధులు అందరూ ఈ దేవాల యాన్ని దర్శిస్తారు. దేవాలయంపై ఉన్న శిల్పాలు కూడా జైన, బౌద్ధ సంస్కృతులను ప్రతిబింబిస్తూ ఉంటాయి. దేవాలయ ప్రాంగణంలో కోటి శివలింగాలు ఉంటాయి అని విశ్వసిస్తారు.

## కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం

తెలంగాణలోని జగిత్యాల జిల్లా, మల్యాల మండలం, ముత్యంపేట గ్రామానికి దాదాపు 35 కి.మీ.లు దూరంలో ఉన్న ఒక ఆంజనేయ స్వామి దేవాలయం. ఇది జిల్లాలో జగిత్యాల నుండి 15 కి.మీ. దూరములో ఉంది. కొండలు, లోయలు, సెలయేరుల మధ్యన ఉన్న కొండగట్టు చాలా ప్రకృతి సౌందర్యము కలిగిన ప్రదేశము. జానపదాల ప్రకారము, ఈ గుడిలో 40 రోజుల పాటు పూజ చేస్తే సంతానము లేని వారికి సంతానము కలుగుతుందని భక్తుల నమ్మకము.

సుమారు నాలుగువందల సంవత్సరాల క్రితం కొడిమ్యాల పరిగణా లలో సింగం సంజీవుడు అనే యాదవుడు ఆవులు మేపుతూ, ఈ కొండ ప్రాంతానికి వచ్చాడు. ఆ ఆవుల మందలోని ఒక ఆవు తప్పిపోయింది. సంజీవుడు వెతకగా పక్కన ఒక పెద్ద చింతచెట్టు కనబడగా, సేదతీరడనికై ఆ చెట్టు కింద నిద్రపోయాడు. కలలో స్వామివారు కనిపించి, నేనిక్కడ కోరంద పొదలో ఉన్నాను. నాకు ఎండ, వాన, ముండ్ల నుండి రక్షణ కల్పించు, నీ ఆవు జాడ అదిగో అని చెప్పి అదృశ్యమయ్యాడు. సంజీవుడు ఉలిక్కిపడి లేచి, ఆవును వెతకగా, 'శ్రీ




ఆంజనేయుడు' కంటపడ్డాడు. చేతులెత్తి నమస్కరించాడు. దూరం నుండి ఆవు 'అంబా' అంటూ పరిగెత్తుకు వచ్చింది. సంజీవుడు చేతి గొడ్డలితో కోరంద పొదను తొలగించగా, శంఖు చక్ర గదాలంకరణతో శ్రీ ఆంజనేయ స్వామివారు విశ్వరూపమైన పంచముఖాలలో ఒకటైన నారసింహ వక్త్రంతో ఉత్తరాభి ముఖంగా ఉన్న రూపాన్ని చూసి ముగ్ధుడయ్యాడు. తన సహచరులతో కలిసి స్వామివారికి చిన్న ఆలయం నిర్మించాడు. నారసింహస్వామి ముఖం (వక్త్రం) ఆంజనేయస్వామి ముఖం, రెండు ముఖాలతో వేంచేసి యుండటం ఈ క్షేత్రం ప్రత్యేకత. ఇలా ద్విముఖాలతో స్వామివారు ఎక్కడ వెలసినట్లు లేదు. నరసింహస్వామి అంటే సాక్షాత్తు విష్ణు స్వరూపం కాబట్టి కొండగట్టు ఆంజనేయస్వామి వారికి స్వయంగా నారసింహవక్త్రం, శంఖం, చక్రం, వక్షస్థలంలో రాముడు, సీతలతో కలిగిన స్వరూపం కలిగి ఉండటం విశేషం.

హైదరాబాద్‌కు 160 కి.మీ.ల దూరంలో ఉన్న కొండగట్టుకు వెళ్లేందుకు హైదరాబాద్ ఎంజీబీఎస్, జేబీఎస్ నుంచి.. జగిత్యాలకు వెళ్లే బస్సులు ప్రతి 30 నిమిషాలకో బస్సు, కరీంనగర్ నుంచి ప్రతి 30 నిమిషాలకో బస్సు సర్వీసులను టీఎస్ ఆర్టీసీ నిర్వహిస్తోంది. అలాగే ప్రైవేటు క్యాబ్‌లు, ఆటోల సౌకర్యమూ ఉంది.

## శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానము

శ్రీ సీతారాముల స్వామి వారి దేవస్థానం, తెలంగాణలోని ఖమ్మం జిల్లా, భద్రాచలంలో ఉంది. ఇది తెలంగాణ రాష్ట్రంలోని రామాలయాలలోకెల్లా అతి పెద్దది. హిందువులు ఆరాధ్య దైవంగా భావించే శ్రీరాముని ఆలయం ఇది. ప్రతి సంవత్సరం శ్రీరామనవమి రోజున ఈ దేవాలయ ప్రాంగణంలో శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా జరుగుతుంది.

17 వ శతాబ్దం నాటి సంకీర్తనాచార్యులు శ్రీరామదాసుగా పేరు పొందిన కంచర్ల గోపన్న జీవితంతో ఈ ఆలయ నిర్మాణం ముడిపడి ఉంది. 17 వ శతాబ్దం రెండవ భాగంలో కంచర్ల గోపన్న భద్రాచలం తహశీల్దార్‌గా ఉన్నప్పుడు ప్రభుత్వానికి తెలియకుండా ఈ ఆలయ నిర్మాణం కోసం ప్రభుత్వ ఖజానాకు సంబంధించిన ధనాన్ని ఉపయోగించారని







గోల్కొండలోని ఒక చెరసాలలో ఇతనిని బంధించారు. కంచర్ల గోపన్న భక్తికి మెచ్చిన శ్రీరాముడు చెరసాల నుండి విడిపించేందుకు గోల్కొండ సంస్థానాదీశుడైన సుల్తాన్‌కు దివ్య రూపంలో కనిపించి, గోపన్నను విడు దల చేయమని ఆలయ నిర్మాణానికి వెచ్చించిన మీర్‌బిఉస్మాన్‌బి అలీబి ఖాన్ సొమ్మును చెల్లించాడని చారిత్రక కథనం. బందీఖానా నుండి విడుదలైన గోపన్న శ్రీరాముని కీర్తిస్తూ తెలుగులో అనేక సంకీర్తనలను రచించా డు. అప్పటి నుండి గోపన్నను రామదాసు అని పిలుస్తుండేవారు. భద్రాచలం, విజయనగరం ప్రాంతాలకు రామాయణంతో దగ్గర సంబం ధమున్నట్లు రామాయణ గ్రంథాల ద్వారా తెలుస్తుంది. భద్రాచలం నుండి 35 కిలో మీటర్ల దూరంలో ఉన్న పర్ణశాలలో రాముడు, సీత, లక్ష్మణుడు కొంతకాలం నివాసం ఉన్నట్లు తెలియజేయబడింది. గోదావరి నది ఒడ్డున ఉన్న భద్రగిరి అనే చిన్నకొండ వద్ద శ్రీరాముడు శ్రీలంకలో ఉన్న సీతను రక్షించడానికి బయలుదేరినప్పుడు మార్గమధ్యంలో ఉన్న ఈ నదిని దాటాడు. మేరుపర్వతం, మేనకల కుమారుడే భద్రుడు (భద్రగిరి). ఈ భద్రుని కోరిక మేరకు భద్రగిరిపై వెలసిన శ్రీరాముడు భద్రాద్రిరాముడు అయ్యాడు. ఈ భద్రగిరిపై వెలసిన శ్రీరాముని ఆలయమే శ్రీ సీతా రామచంద్రస్వామి దేవస్థానం. ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి పొందిన ఈ దేవాలయం ప్రపంచ నలు మూలల నుండి వేలాది భక్తులను విశేషంగా ఆకర్షిస్తుంది. పవిత్రమైన గోదావరి నది ఈ కొండను చుట్టుకొని దక్షిణ దిశ వైపుగా ప్రవహిస్తూ ప్రకృతి అందాలను ఒలకపోస్తూ ఒక ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా భాసిల్లేలా భద్రాచలంకి మరింత తోడ్పాటునందిం చింది. ఇక్కడ జరిగే ఉత్సవాలలో ముఖ్య మైనది శ్రీరామనవమి రోజున జరిగే కళ్యాణం. ఇది దేశ వ్యాప్తంగా అత్యంత ప్రసిద్ధి చెందిన ఉత్సవం. ఈ కళ్యాణానికి అనేక లక్షల భక్తులు హాజరవుతుంటారు.

## యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి

యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం నల్గొండ జిల్లాలో ప్రముఖ మైన దివ్య క్షేత్రం: యాదగిరి గుట్టకు సంబంధించిన కథ కు మూలం వాల్మీకి రామాయణంలో ఉంది. విభాండక ఋషి కుమారుడు ఋష్యశృంగుడు. అతని కుమారుడు హాద ఋషి. అతనినే హాదర్షి అని కూడా అంటారు. అతను నరసింహ స్వామి భక్తుడు. అతనికి స్వామి వారిని ప్రత్యక్షంగా చూడాలని కోరిక పుట్టింది. ఆంజ నేయస్వామి సలహా మేరకు తపస్సు చేయగా స్వామి ప్రత్యక్షమవుతాడు. ఆ ఉగ్ర నరసింహమూర్తిని చూడలేక శాంత స్వరూపంతో కనిపించమని

యాదర్షి కోరగా స్వామి వారు కరుణించి లక్ష్మి సమేతుడై దర్శన మిచ్చి "ఏం కావాలో కోరుకో" మంటే యాదర్షి స్వామి వారికి "శాంత మూర్తి రూపంలోనె కొలువై కొండపై ఉండి పొమ్మని కోరాడు. ఆవిధంగా లక్ష్మి నరసింహ స్వామి కొండపై అలా కొలువై ఉండి పోయాడు. కొన్నాళ్ళకు స్వామివారిని వేర్వేరు రూపాల్లో చూడాలనిపించి యాదర్షి మరలా తపస్సు చేశాడు. అతని కోరిక మేరకు స్వామి వారు జ్వాలా, యోగా, నంద, గండబేరుండ, నారసింహ రూపాల్లో దర్శనమి చ్చాడు. అందుకే ఈ క్షేత్రాన్ని పంచ నారసింహ క్షేత్రం అంటారు. ఆ ఋషి కోరిక మీదే ఆ కొండ యాదగిరిగా ఋషి పేరుమీద ప్రసిద్ధికెక్కింది. ఆ ఋషి తపస్సు చేసింది, స్వామి ప్రత్యక్షమైంది కొండ క్రింద వున్న పాత లక్ష్మీ నరసింహస్వామి గుడి దగ్గర అని చెప్తారు.





యాద మహర్షి కోరిక మీదే ఆంజ నేయస్వామి యాదగిరిలో క్షేత్రపాలకుడుగా ఉన్నాడు. చాలా మంది భక్తులు ఆరోగ్యం, గ్రహ పీడా నివారణ, వగైరా కోరికలతో కొన్నాళ్ళ పాటు ఇక్కడ వుండి విష్ణు పుష్కరిణిలో స్నానం చేసి స్వామిని సేవిస్తారు. అంతేగాక ఇప్పటికీ రోజూ రాత్రుళ్ళు ఆ చుట్టుప్రక్కల కొండలమీద తపస్సు చేసుకుంటున్న ఋషులు విష్ణు పుష్కరిణిలో స్నానం చేసి స్వామిని అర్చిస్తారుట. దానికి నిదర్శనంగా వారు వచ్చేటప్పుడు మృదంగ ధ్వనులువినిపిస్తా యట. పాదాల గుర్తులు కొందరు చూశారుట. వారు స్వామిని అర్చించిన గంధ పుష్పాదులు కూడా నిదర్శనమంటారు.

మెట్ల మార్గాన వెళ్తే దోవలో శివాలయం కనబడుతుంది. ఇక్కడ శివుడు లక్ష్మీ నరసింహస్వామి కన్నా ముందు స్వయంభూగా వెలిశాడు. ఇంకో విశేషం .. ఈ మెట్లు ఎక్కి స్వామిని సేవించినవారి కీళ్ళ నొప్పులు తగ్గుతాయని భక్తుల విశ్వాసం.యాదగిరి గుట్ట పుణ్యక్షేత్రములో రెండు లక్ష్మీ నరసింహస్వామి ఆలయాలు ఉన్నాయి. పాత లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం.కొత్త లక్ష్మీనరసింహస్వామివారి ఆలయం.

మరొక కథనం ప్రకారం లక్ష్మీ నరసింహస్వామివారు మొదట పాత లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో వెలసి తరువాత కొత్త లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయమునకు గుర్రముమీద వెళ్ళేవారు. మనము ఇప్పటికీ ఆ గుర్రపు అడుగులు ఆదారిన చూడవచ్చు. ఈ గుర్తులు పాత లక్ష్మీనరసింహస్వామివారి ఆలయం నుండి కొత్తలక్ష్మీనరసింహస్వామివారి ఆలయము వరకు ఉన్నాయి. పాత లక్ష్మీనరసింహస్వామి ఆలయంనందు, ఆంజనేయ స్వామి వారి ఆలయము కూడా ఉంది. అక్కడ గోడ మీద ఉన్న చిత్రములు చాలా అద్భుతముగా ఉన్నాయి. అక్కడ నుండి కొత్త లక్ష్మీనరసింహస్వామివారి ఆలయమునకు వెళ్ళు దారిలో ఆంజనేయ స్వామి వారి మరొక ఆలయము కూడా ఉంది. ఈ ఆలయగర్భగుడిలో స్వామివారి వద్ద నిత్యము ఒక జల ప్రవాహము ఉంది. ఆ జలముతోనే నిత్యం స్వామివారికి అభిషేకం చేస్తారు. రాయగిరి రైల్వేస్టేషను ఇక్కడికి చాలా దగ్గరలో ఉంది. యాదగిరి బస్టాండుకు హైద్రాబాదు, వరంగల్, నల్గొండల నుండి చాలా బస్సులు ఉన్నాయి.

## ఆలంపూర్

ఆలంపూర్, తెలంగాణ రాష్ట్రం, జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ మండలానికి చెందిన గ్రామం. ఇది సమీప పట్టణమైన కర్నూలు నుండి 25 కి. మీ. దూరంలో ఉంది

11, 12 శతాబ్దాల నాటికే ఆలంపూర్ ముఖ్యమైన వ్యాపార కేంద్రంగా, పుణ్యక్షేత్రంగా, సాంస్కృతిక కేంద్రంగా పేరొందింది. కర్ణాటక ప్రాంతానికి వెళ్ళే రాచబాటలో నెలకొనడంతో పట్టణంలో వ్యాపారం వృద్ధి చెందింది. ఉభయ నానాదశ వర్తక కేంద్రం పట్టణంలో నెలకొన్నట్టు ఆలంపూర్లో దొరికిన శాసనాల్లో ఒకటి పేర్కొంది.

ఇది ఒక చారిత్రక ప్రాధాన్యం గల ప్రదేశం.ఇక్కడ ఏడవ శతాబ్దానికి చెందిన ప్రాచీన నవబ్రహ్మ ఆలయం ఉంది. భారతదేశంలోని 18 శక్తి పీఠాలలో ఇది ఒకటి. ఇది హైదరాబాదు నకు సుమారుగా రెండు వందల కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇది శ్రీశైలానికి పశ్చిమ ద్వారంగా భావింపబడింది. తుంగభద్ర, కృష్ణా నదులు అలంపూర్ కు దగ్గరలో కలుస్తాయి. ఇక్కడి తొమ్మిది నవ బ్రహ్మ దేవాలయములు కూడా శివాలయాలే.

అలంపురం సమీపంలో కృష్ణ, తుంగభద్ర నదులు సంగమించడం వల్ల ఈ ప్రాంతాన్ని దక్షిణకాశీగా అభివర్ణిస్తూ ఉంటారు. అలనాటి ఆంధ్ర రాష్ట్ర రాజధాని కర్నూలుకు 27 కిలో మీటర్ల దూరంలో ఉంది. మహబూబ్‌నగర్‌కి 90 కిలోమీటర్ల దూరంలోనూ, హైదరాబాద్‌కి 200 కిలో మీటర్ల దూరంలోనూ నెలకొని ఉన్న అలంపురం అష్టాదశ శక్తి పీఠాల్లో ఐదవది. అలాగే, ఈ క్షేత్రంలో నవ బ్రహ్మలు కొలువై ఉన్నారు. క్రీస్తు శకం ఏడవ శతాబ్దంలో బాదామీ చాళుక్యులు ఈ ఆలయాలను

నిర్మించారు. అలంపూర్ చుట్టూ నల్లమల అడవులు వ్యాపించి ఉన్నాయి. తుంగభద్ర నది ఎడమ గట్టున అలంపూర్ ఆలయం ఉంది. శాతవాహన, బాదామీ చాళుక్యులు, కాకతీయులు, విజయనగర సామ్రాజ్యాధిపతులు, గోల్కొండకి చెందిన కుతుబ్ షాహీ ల కాలంలో ఈ ఆలయం అభివృద్ధి చెందింది. అలంపురాన్ని పూర్వం హలంపురం గానూ, హటాంపురం గానూ వ్యవహరించే వారని క్రీస్తు శకం 1101 సంవత్సరం నాటి శాసనం తెలియజేస్తోంది. ఈ శాసనం పశ్చిమ చాళుక్య రాజు త్రిభువన మల్ల విక్రమాదిత్య-4 కాలం నాటిది. జోగులాంబ, బ్రహ్మేశ్వరస్వామి వార్ల ఆలయాలు చారిత్రక ప్రసిద్ధి చెందినవి.

## నవబ్రహ్మ ఆలయాలు

- నవబ్రహ్మ దేవాలయములు బాదామి చాళుక్యులు నిర్మించారు. వీరు సుమారుగా ఆరవ శతాబ్ద మధ్య కాలం నుండి రెండువందల సంవత్సరములు పాలించారు. ఈ బాదామి చాళుక్యులు కర్ణాటక, తెలంగాణ లలో చాలా దేవాలయములు నిర్మించారు. ఇక్కడి కొన్ని శిల్పాలను దగ్గరలోని ఆలంపూర్ మ్యూజియంలో ఉంచారు. తారక బ్రహ్మ, స్వర్గ బ్రహ్మ, పద్మ బ్రహ్మ, బాల బ్రహ్మ, గరుడ బ్రహ్మ, కుమార బ్రహ్మ, అర్క బ్రహ్మ, వీర బ్రహ్మ, విశ్వ బ్రహ్మ అనునవి ఆ తొమ్మిది దేవాలయములు. ఇవి అన్నీ కూడా తుంగభద్రానది ఒడ్డున ఉన్నాయి. వీటిలో బాల బ్రహ్మేశ్వరాలయం పెద్దది, ఇక్కడి శాసనాల ఆధారంగా దీనిని క్రీస్తు శకం 702 కాలం నాటిదిగా గుర్తించారు. ఇక్కడ శివరాత్రి పండుగను ఘనంగా చేస్తారు.

## తారక బ్రహ్మ దేవాలయం

- ఈ ఆలయం పాక్షికంగా శిథిలాలలో ఉంది. దీని గర్భగుడిలో ఎటువంటి విగ్రహంకూడా లేదు! దీనియందు ఆరు, ఏడవ శతాబ్దాలకు చెందిన తెలుగు శాసనాలు ఉన్నాయి.

## స్వర్గ బ్రహ్మ దేవాలయం

- అలంపూర్‌లోని దేవాలయాలలో సుందరమైందిగా చెప్పబడు తుంది. ఇది చాళుక్య ప్రభువుల నిర్మాణ కౌశల్యానికి ఓ మచ్చుతునక. ఇందులో ఎనిమిదవ శతాబ్దానికి చెందిన చాలా శాసనాలు ఉన్నాయి.

## పద్మ బ్రహ్మ దేవాలయం.

- ఇది కూడా పాక్షికంగా శిథిలమైంది, ఇందులో ఓ అద్భుతమైన స్ఫటిక శివలింగం ఉంది.

## విశ్వబ్రహ్మ దేవాలయం

- చాలా మంచి చూడ చక్కని నిర్మాణం, ఇక్కడ రామాయణ మహాభారత దృశ్యాలను శిల్పాలపై మహాకావ్యాలుగా చెక్కారు.

## బాల బ్రహ్మేశ్వరాలయం

- నవ బ్రహ్మ ఆలయాలలో ముఖ్యమైంది. జోగులాంబాలయం పునర్నిర్మాణం జరిగే వరకు ఇక్కడ ప్రధానార్చకాలయం ఇదే. జోగులాంబ పూర్వపు గుడి విధ్వంసం జరిగాకా, కొత్త ఆలయం నిర్మించేదాకా ఈ స్వామి ఆలయంలోనే పూజలందుకుంది. ఈ దేవాలయం చుట్టూ బహిఃప్రదిక్షణాపథాన్ని, ప్రాకారాన్ని, ముఖమంటపాన్ని చాళుక్య విజయాదిత్యుడు కట్టించినట్లు తెలుస్తుంది. ఈ నిర్మాణాలలో శిల్పి ఈశాన్యాచారుడి కృషి చెప్పుకోదగినదని అంటారు.



## జోగులాంబ దేవాలయం, అలంపూర్

జోగులాంబ ఆలయం అలంపురంలో ఆగ్నేయదిశగా నెలకొని ఉంది. జోగులాంబ ఆలయాన్ని 14వ శతాబ్దంలో బహమనీ సుల్తానులు ధ్వంసం చేయగా, జోగులాంబ, చండి, ముండి విగ్రహాలను బ్రహ్మేశ్వరస్వామి ఆలయంలో భద్రపర్చారు. కొద్ది సంవత్సరాల క్రితం జోగులాంబ ఆలయాన్ని ప్రత్యేకంగా నిర్మించారు. ఇక్కడ అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటైన (ఐదవ శక్తిపీఠం) జోగుళాంబ ఆలయం ఉంది. అమ్మవారిపై దవడ పంటితో ఇక్కడ పడినట్టు పురాణకథనం. జోగులాంబ మహాదేవి, రౌద్ర వీక్షణ లోచన, అలంపురం స్థితమాత, సర్వార్థ ఫల సిద్ధిద అని జోగులాంబ దేవిని ప్రార్థిస్తారు. అమ్మవారు ఉగ్రరూపంతో ఉన్నప్పటికీ, ఆలయంలో గల కోనేరు ఈ ప్రాంతంలో వాతావరణాన్ని చల్లబరుస్తూ ఉంటుందని స్థానికుల విశ్వాసం. ఇక్కడ అమ్మవారు ఉగ్రస్వరూపిణి. మొదట అమ్మవారి విగ్రహం బాల బ్రహ్మేశ్వరాలయంలో ఉండేది. 2008 లో ప్రత్యేకంగా ఆలయ నిర్మాణం చేసి అమ్మవారిని అక్కడకు తరలించారు. బాల బ్రహ్మేశ్వరాలయంలో ఉన్నప్పుడు అమ్మవారిని కిటికీ గుండా చూసేవారు.

## సూర్యనారాయణస్వామి దేవాలయం

– 9వ శతాబ్దానికి చెందిన సూర్యనారాయణస్వామి దేవాలయం కూడా ఇదే ప్రాంగణంలో ఉంది. ఇక్కడ విష్ణుమూర్తికి చెందిన సుందరమైన విగ్రహాలు ఉన్నాయి. ఇంకా ఇక్కడ విజయనగర రాజు అయిన కృష్ణదేవరాయలకు చెందిన ఒక నరసింహస్వామి దేవాలయం కూడా ఉంది. అలంపూర్ దగ్గరలో పాపనాశనం అను ఇరవైకి పైబడిన శివాలయములు వివిధ ఆకారం, పరిమాణాలలో ఉన్నాయి. ఇందులో పాపనాశేశ్వర దేవాలయం ప్రధానమైనది. శక్తిపీఠాన్ని సందర్శించడానికి వివిధ జిల్లాలు, రాష్ట్రాల నుంచి భక్తులు వస్తుంటారు.

## సంగమేశ్వరాలయం

– అలంపూర్‌కు ఈశాన్యంలో కృష్ణా, తుంగభద్ర నదుల సంగమ ప్రాంతంలో కూడవెల్లి అను గ్రామం ఉండేది. ఇక్కడే సంగమేశ్వరాలయం ఉండేది. ఈ గ్రామం, ఆలయం శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం వలన ముంపుకు గురయ్యాయి. ఈ గ్రామంలోని ప్రజలు సమీప గ్రామాలలో పునరావాసాన్ని ఏర్పాటు చేసుకోగా, ఇక్కడి సంగమేశ్వరాలయాన్ని తరలించి అలంపూర్‌లో పునర్నిర్మించారు. గ్రామంలో జూనియర్ కళాశాలకు సమీపంలో ఈ ఆలయాన్ని పునఃనిర్మించారు. ఈ ఆలయ శిల్పసంపద ఆకట్టుకుంటుంది. ఈ దేవాలయం కూడా చాళుక్యుల నిర్మాణ శైలిలోనిదే. శివరాత్రి పర్వదినాన ఇక్కడ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. విశాలమైన తోటలో ఆలయం అలరారుతుంది.

## తారక బ్రహ్మేలయం

ఈ ఆలయము గోపురములు శిథిలమై పోయినవి. ఇందలి గోడలపై అద్భుతమైన శిల్పములు ఉన్నాయి. ఇందొక



ముఖమండపము, దానివెనుక ఒక ప్రవేశమంటపము, దానిని చేరి గర్భాలయము ఉన్నాయి. ప్రవేశమంటపము చుట్టును సన్నను వసారా ఉంది. దీనిలో నడుచుచు ప్రదక్షిణము చేయవచ్చును. ఆలయములో స్తంభములు బలిష్ఠముగా కట్టబడినవి.

## శూలక బ్రహ్మేలయం

–ఈ దేవాలయం ప్రాఙ్ముఖంగా ఉంది. దీని యెదుట ఒక ప్రాంగణం ఉంది. అటుపై ఒక వసార ప్రవేశ మంటపె ఉంది. దీనిలో ప్రదక్షిణం చేయవచ్చును. పిమ్మట అంతరాళమంటపం, అటుపై గర్భాలయం ఉన్నాయి. ఈ గుడిలో ఒక వేదికపై లింగం ప్రతిష్ఠింపబడింది. ఈవేదిక కు నాలుగు వైపులను రాతిస్తంభాలు ఉన్నాయి. వేదిక చుట్టూన్న ప్రదేశం రెండవ ప్రదక్షిణ మార్గంగా ఉంది. ఈ ఆలయెలో తాండవనృత్యం చేయు శివుని విగ్రహ శిల్పం, ప్రణయగోష్ఠిలోనున్న గంధర్వ దంపతుల బొమ్మలు ఉన్నాయి.

## కుమార బ్రహ్మేలయం

ఆలయం ఒక రాతిచపటాపై ప్రాఙ్ముఖంగా నిర్మింపబడింది. ఇందు ముఖమంటపం, ప్రవేశమంటపం, వానివెనుక గర్భాలయాలు ఉన్నాయి. ఇచటి స్తంభాలపై చెక్కడపుపని ఎల్లోరా అజంతా శిల్పాలను స్మృతికి తెచ్చును.

## అర్క బ్రహ్మేలయం

– ఈ ఆలయం కుమారబ్రహ్మ గుడివలెనే నిర్మించబడింది. ఇందులో ప్రదక్షిణకుపయోగించు చుట్టువసారా ఒక విశేషము. గోడలి వెలుపలి భాగమున చక్కని నగిషీ పని కల స్తంభములతో నిర్మింపబడిన గూళ్ళు కలవు వీనినడుమ హిందూదేవతల విగ్రహము లున్నవి.

## మసీదు దేవాలయం

– ఇది పూర్వమొక శివాలయంగా ఉండేది. ఇందు ముఖమంటపం ను, ప్రవేశమంటపంను, దీనిచుట్టను ప్రదక్షిణార్థం ఉపయోగించెడి వసారా, వానివెనుక గర్భాలయం ఉండేవి. గర్భాలయాలలో వేదిక ఉండేది. స్థలంలో ఒక అడ్డగోడ పెట్టబడింది. దీని కెదురుగనే నేడు మహమ్మదీయులు నమాజ్ చేస్తున్నారు. ఈకట్టడపు గోడవెలుప భాగాన నాల్గు శాసనాలు చెక్కబడినవి.

## బాల బ్రహ్మాలయం

– అలంపురం ఆలయాలలో కెల్లా ఇది ముఖ్యమైంది.ఇందు నిత్యపూజాదికాలు జరుగుతాయి.తూర్పుముఖంగా నున్న ఈఆలయంలో చిన్న నంది మంటపంను, దానివెనకల విశాలమగు ముఖమంటపం, అటుపై అంతకంటే పెద్దదైన ప్రవేశ మంటపం, అటుపై అంతరాళ మంటపం దానిని చేరి గర్భాలయం ఉన్నాయి.గర్భాలయం చుట్టూనున్న వసార ప్రదక్షిణకు ఉపయోగిస్తారు. ఈగుడిలో సప్తర్షులు విగ్రహములు, ఇతర శైవదేవతల విగ్రహాలున్నవి. ఈఆలయం చుట్టను చిన్నచిన్న గుడులు ఉన్నాయి. ఈ ఆలయంలోని లింగం వింతగా నుండును. వేదికపై నున్న శిలాలింగం మధ్యనొక బిలం ఉంది. దానిలో మరియొక లింగం ఉంది. పైకవచంను తీసి సవిమర్శనగా చూచినగాని ఈ అంతర్లింగం కనబడదు.ఈ ఆలయపు ఆవరణలో నున్న విగ్రహములలో కెల్లా ఒక విగ్రహం వింతగానున్నది. ఒక నల్లరాతిపైన నగ్నమై, రెండు మోకాళ్ళను దౌడలకు తగులునట్లు మడచుకొని కూర్చొని ఉన్న స్త్రీ మూర్తి చెక్కబడి ఉంది. ఇది భూదేవి విగ్రహమట.



## పాపనాశనం

– అలంపురం సమీపంలోని పాపనాశంలో ఇరవై దేవాలయాలు ఒకేచోట ఉండటం వల్ల అలంపురం ఆలయాల పట్టణంగా కూడా ప్రసిద్ధి చెందింది. ఏడవ శతాబ్ది నుంచి 17వ శతాబ్ది వరకూ దక్షిణాపథాన్ని పరిపాలించిన రాజవంశీయుల శాసనాలు ఇక్కడ ఉన్నాయి. ప్రాచీన శిల్పకళకు కాణాచి అయిన ఈ ఆలయం అడుగడుగునా విజ్ఞాన విశేషాలకు ఆలవాలంగా ఉంది. వైదిక మతానికి చెందిన ఆలయాలు, జైన, బౌద్ధుల కాలం నాటి శిల్పనిర్మాణాలు ఇక్కడ ఎన్నో దర్శన మిస్తాయి. ఆలయం తోటను ఆనుకుని ఉన్న ప్రదేశంలో ఇటీవల త్రవ్వకాలు జరపగా, శాతవాహనుల కాలం నాటి నాణాలు, పూసలు, శంఖాలు, పాత ఇటుకలు, మట్టి పాత్రలు బయటపడ్డాయి. ఈ ఆలయం మహా ద్వారాన్ని రాష్ట్ర కూటుల హయాంలో నిర్మించినట్టు చారిత్రక కథనం. కాకతీయుల కాలంలో ఇక్కడ మండపాలను నిర్మించారు. శ్రీకృష్ణ దేవరాయులు రాయచూర్ నుంచి ఈ ఆలయానికి వచ్చి కొన్ని దానాలు చేసినట్టు కూడా చారిత్రక కథనం. గతంలో ఇక్కడ ప్రసిద్ధమైన విద్యాపీఠం ఉండేదనీ, మహావిద్వాంసులు ఎంతో మంది ఉండేవారని కూడా చారిత్రక ఆధారాలు తెలుపుతున్నాయి.

## శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయం (అనంతగిరి)

శ్రీ అనంతపద్మనాభస్వామి దేవాలయం వికారాబాదు సమీపంలో ఉంది. దీనిని అనంతగిరి అనంతపద్మనాభస్వామి దేవాలయం అని అంటారు. ఇది ప్రాచీన దేవాలయాల్లో ఇది ఒకటి ., ఇది హైదరాబాద్‌కి 75 కిలో మీటర్ల దూరంలో, వికారాబాద్ పట్టణానికి 6 కిలోమీటర్ల దూరంలో ఉన్న అనంతగిరి కొండల్లో వెలసింది. స్కంద పురాణం ప్రకారం ఈ దేవాలయం ద్వాపరయుగంలో "మార్కండేయ" ఋషి నిర్మించాడని ప్రతీతి. ఈ ప్రాంతంలోని ప్రశాంతమైన వాతావరనానికి ఆకర్షితుడైన మార్కండేయ ముని అనంతగిరి కొండలలో యోగ సాధన చేయుటకు సంకల్పిస్తాడు. ప్రతి రోజూ మార్కండేయ ముని తన యోగ సాధనతో అనంతగిరి నుండి కాశీ వెళ్ళి గంగా నదిలో పవిత్ర స్నానమా చరించేవాడు. ఒక రోజు ఉదయం ప్రాతః కాలంలో ద్వాదశి ప్రవేశించుట వలన ఆయన కాశీకి వెళ్లలేకపోతాడు. శివుడు ఆయన స్వప్నంలో దర్శనమిచ్చి ఆయనకు గంగా జలాన్ని స్నానమాచరించుటకు ఏర్పాట్లు చేస్తాడు. రాజర్షి ముచికుందుడు అనేక సంవత్సరాల పాటు రాక్షసులతో యుద్ధం చేసి అనంతగిరిలో విశ్రాంతి తీసుకొనుటకు వచ్చి పూర్తి నిద్రలోనికి వెళ్తాడు. ఆయన దేవేంద్రుని ద్వారా "ఎవరు ఆయన నిద్రా భంగం కలిగిస్తారో వారు అగ్నికి ఆహుతి అవుతారు" అనే వరాన్ని పొంది యున్నాడు. కాలయవనుడు అనే రాక్షసుడు ద్వారకా నగరాన్ని చేరుకుని కృష్ణుడు, బలరాములను తీసుకుని అనంతగిరి ప్రాంతానికి వచ్చి ముచికుందుని నిద్రాభంగం కలిగించి ఆయన మరణ ిస్తాడు. కృష్ణుడు ముచికుందునకు "అనంత పద్మనాభస్వామి" రూపంలో దర్శనమిస్తాడు.

కృష్ణుడు ముచికుందునికి శాశ్వత స్థానం ప్రపంచంలో కల్పించుటకు ఒక నది రూపం అనుగ్రహిస్తాడు. అదే నది ప్రస్తుతం మూసీ నదిగా పిలువబడుతుందని ప్రజల నమ్మకం.

ప్రతీనిత్యం ఇక్కడకు వచ్చే భక్తులకు స్వామివారిని దర్శించుకొని తరిస్తారు. అనంత పద్మనాభ స్వామి దేవాలయం సుమారు 1300 సంవత్సరంలో నిర్మించి ఉండవచ్చని స్థానికులు అంటున్నారు . దేవాలయం పక్కనే ఉన్న భగీరథ గుండంలో స్నానం చేస్తే పాపాలు హరిస్తాయని భక్తుల నమ్మకం. దేవాలయానికి వచ్చే భక్తులు ముందుగా భవనాశిని అని పేరున్న భగీరథ గుండంలో స్నానం ఆచరించి స్వామి వారిని దర్శించుకుంటారు. ఈ భగీరథ గుండంలో స్నానం ఆచరిస్తే కోర్కెలు తీరడమే కాకండా సంతాన ప్రాప్తి కలుగుతుందని ప్రజల నమ్మకం.

ప్రతీ సంవత్సరం రెండు సార్లు ఇక్కడ జాతరను నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజలేకాకుండా ఇతర రాష్ట్రాల వారు పెద్ద ఎత్తున పాల్గొంటారు. కార్తీక పౌర్ణమికి రథోత్సవంతో పాటు,11 రోజుల పాటు జాతరను నిర్వహిస్తారు. ఆషాఢ మాసంలో 5 రోజుల పాటు ఉత్సవాలు జరుపుతారు.

## బిర్లా మందిరం, హైదరాబాదు

బిర్లా మందిరం ప్రసిద్ధి చెందిన వెంకటేశ్వర స్వామి ఆలయం. హైదరాబాదులో రవీంద్రభారతి సమీపాన లకిడీ-కా-పూల్ బస్టాండ్ నుండి దగ్గరగా కల చిన్న కొండపై నిర్మించిన ఈ మందిరం హైదరాబాదు దర్శనీయ ప్రదేశాలలో ఒకటి. ఇది పూర్తిగా పాలరాతితో నిర్మింపబడింది. ఈ ఆలయ నిర్మాణం 1966లో మొదలై, 1976 కల్లా పూర్తైంది. హైదరాబాదులోని హుస్సేన్ సాగర్ సరస్సు దక్షిణపు వైపు బిర్లా మందిర్ ఉంది. ఇది నౌబత్ పహడ్ జంట కొండ కళా పహడ్ పైన ఉన్నది. 1976లో బిర్లా కుటుంబం హైదరాబాదులో ఈ ఆలయాన్ని నిర్మించడానికి రాజస్థాన్ నుండి దిగుమతి చేసుకున్న తెల్లటి పాలరాయిని వినియోగించారు. ఈ కొండ 280 అడుగుల ఎత్తు ఉంది. దాని మీద అలయం 13 అడుగుల ఎత్తులో నిర్మించబడింది. స్వామి రంగనాథనంద చేత ఈ నిర్మాణం పూర్తయ్యేందుకు దాదాపు ఒక దశాబ్దం పట్టింది. బిర్లా




ఫౌండేషన్ భారతదేశంలోని దేవాలయాలను నిర్మించటంలో ప్రసిద్ధి చెందింది. ఈ బిర్లా మందిర్ నిర్వహణ బిర్లా ఫౌండేషన్ చూసుకుంటోంది.

శ్రీ వెంకటేశ్వరస్వామి రూపంలో విష్ణువు దేవాలయంలో కొలువయ్యాడు. త్యాగరాజ, అన్నమయ్య, రామదాసుల కీర్తనలు ఉదయం ఒక నీలి ఆకాశం నేపథ్యంలో ప్రతిధ్వనిస్తుంది. ఈ దేవాలయం ఉత్కల్ (ఒరియా), దక్షిణ భారతీయ శైలి శిల్ప శైలిని కలిగి ఉంటుంది. రాజగోపురం సౌత్ ఇండియన్ వాస్తుశిల్ప శైలిని సూచిస్తుంది, జగదనంద వైమానం అని పిలువబడే ప్రధాన మందిరం మీద టవర్ ఒరియా శైలిని సూచిస్తుంది. ఈ ఆలయంలో రామాయణం, మహాభారతం వంటి గొప్ప పురాణాలను చిత్రీకరించిన సరసంగా చెక్కిన పాలరాయి చిత్రాలు ఉన్నాయి. 42 అడుగుల ఎత్తైన గర్భగునం (గర్భ గుడి)లో వెంకటేశ్వర స్వామి, తిరుమల లోని దేవుడువలే ఆకట్టుకునే ప్రతిరూపం. సాయంకాలం వేళల్లో బిర్లా మందిర్ ప్రశాంతంగాను, ఆహ్లాదకరం గానూ ఉంటుంది. పర్యాటకులకు బిర్లా మందిర్ చూడకుండా హైదరా బాదు పర్యటన పూర్తికాదు. మంత్రముగ్ధమైన బిర్లా మందిర్ యాత్ర అద్భుతమైన నిర్మాణం, పనితనానికి గుర్తుగా, మిళితమై పర్యటన. ఆధ్యాత్మిక కేంద్రం.



# ACTTA First Picnic 3rd Feb 2017







# చరిత్ర పుటల్లో తెలంగాణ



చరిత్రలో షోడశ మహాజనపదాలలో ఒకటైన అశ్మక జనపదం విలసిల్లిన ప్రాంతమిది. రామాయణ-మహాభారత కాలానికి చెందిన చారిత్రక ఆనవాళ్ళు దొరికాయి. కాకతీయుల కాలంలో వైభవంగా వెలుగొందింది. తెలుగులో తొలి రామాయణ కర్త బమ్మెర పోతన, దక్షిణ భారతదేశంలో తొలిమహిళా పాలకురాలు రుద్రమదేవి, ప్రధానమంత్రిగా పనిచేసిన పి.వి.నరసింహారావు ఈ ప్రాంతానికి చెందిన ప్రముఖులు.

## పేరు చరిత్ర

శ్రీశైలం, కాళేశ్వరం, ద్రాక్షారామం ఈ మూడు దేవాలయాల మధ్య భూభాగాన్ని కాకతీయులు పాలించిన ప్రాంతం త్రిలింగ దేశం, తెలుగు మాట్లాడే కాకతీయుల రాజ్యం, తెలుగు దేశం ం ఆణెం అంటే దేశం, కాలగమనంలో "తెలంగాణ" అనే పదంగా మారింది.

### సా.శ.1150 నాటికి తెలంగాణలో పాలించే రాజ్యాలు

పురాతన రాతియుగం నుంచే తెలంగాణ ప్రాంతం ఉనికిని కలిగియుంది. పూర్వ రాతియుగం కాలం నాటి ఆవాసస్థలాలు వేములపల్లి, ఏటూరునాగారం, బాసర, బోథ్, హాలియా, క్యాతూర్ తదితర ప్రాంతాలలో బయటపడ్డాయి. వాడపల్లి, వెల్టూరు, పోచంపాడు, ఎల్లారెడ్డిపేట తదితర ప్రాంతాలలో బృహశ్శిలాయుగం నాటి ఆనవాళ్ళను పురావస్తు శాస్త్రవేత్తలు సేకరించారు. షోడశ మహాజనపదాల కాలంలో దక్షిణాదిలోని ఏకైక జనపదం అశ్మక జనపదం ఈ ప్రాంతంలోనిదే. పోదన్ (నేటి బోధన్) దీని రాజధానిగా ఉండింది. బౌద్ధ గ్రంథాలలో కూడా ఈ సమాచారం నిక్షిప్తమైయుంది. బుద్ధుడి కాలంలో సుజాతుడు బోధన్ పాలకుడిగా ఉన్నట్లు బౌద్ధ వాఙ్మయం తెలియజేస్తుంది. బుద్ధి సమకాలికుడు బావరి స్థిరపడ్డ ప్రాంతం నేడు బావనకుర్తి (ఆదిలాబాదు జిల్లాలో నదీద్వీపం) గా పిలుబడుతున్నది. మత్స్యపురాణంలో మంజీరక దేశం (నేటి మంజీరా నది పరీవాహప్రాంతం) ప్రస్తావన కూడా ఉంది. ప్రతిష్ఠానపురం (పైఠాన్) రాజధానిగా పాలించిన ములక రాజ్యం గోదావరి నది సరిహద్దు వరకు ఉండగా అందులో నేటి ఆదిలాబాదు జిల్లా ప్రాంతం భాగంగా ఉండింది. అప్పుడు ఉత్తర-దక్షిణ ప్రధానమార్గం ఈ రాజ్యం గుండా ఉండేది. విదేశాలలో ఉండే బౌద్ధులు దీనిని మంజీరకమని పిలిచారు (నేటి మంజీరా నది పరీవాహక ప్రాంతం). షోడశ మహాజనపదాలలో మగధ రాజ్యం బలపడి చాలా రాజ్యాల్ని ఆక్రమించగా అప్పుడు అశ్మక రాజ్యం కూడా మగధలో విలీనమైంది. ఆ తర్వాత నంద రాజులు, ఆ పిదప మౌర్యులు ఈ ప్రాంతాన్ని పాలించారు.

## మౌర్యుల కాలం

మౌర్యుల కాలంలో ఈ ప్రాంతం భాగంగా ఉండేదనడానికి అశోకుని 13వ శిలాశాసనం ఆధారంగా చరిత్రకారులు నిర్ణయించారు. మౌర్యుల కాలంలో పర్యటించిన విదేశీ యాత్రికుడు మెగస్తనీసు ఆంధ్రులకు 30 దుర్గాలున్నాయని పేర్కొనగా అందులో కదంబపూర్ (కరీంనగర్), పౌదన్యపురం (బోధన్), పిధుండ, ముషిక, ధూళికట్ట, పెద్దబొంకూర్, ఫణిగిరి, కొండాపురం, కోటిలింగాల, గాజులబండ ముఖ్యమైనది. ఇవన్నీ నేటి తెలంగాణ రాష్ట్రంలోనివే. ఇంకనూ బయటపడాల్సిన ప్రాంతాలు ఎన్నో ఉన్నాయి. మెగస్తనీసు ఎంతో బలవంతమైనదిగా వర్ణించిన ఆంధ్రరాజ్యం బహుశా ములక అస్సక లేదా ప్రతిష్ఠాన రాజ్యమే అయి ఉంటుందని చరిత్రకారుడు బి.ఎస్.ఎల్.హనుమంతరావు పేర్కొన్నారు.

## శాతవాహనులు

శాతవాహనుల కాలంలో కోటిలింగాల ఒక వెలుగు వెలిగిన ప్రాంతం.

శాతవాహనుల తొలి రాజధాని కూడా ఇదే. అయితే కొన్ని దశాబ్దాల వరకు కూడా ప్రతిష్ఠానపురం, ధరణికోటనే తొలి రాజధానిగా పరిగణించారు. శాతవాహనులకు సంబంధించిన పలు నాణేలు కోటిలింగాల, దాని పరిసరాలలో లభ్యమయ్యాయి. కాబట్టి శాతవాహనుల తొలి కేంద్రస్థానం గోదావరి తీరంలోని తెలంగాణ ప్రాంతమేనని పరిశోధకులు నిర్ణయించారు. శాతవాహనుల అనంతరం తెలంగాణ ప్రాంతం మొత్తం కలిపి పాలించిన రాజ్యాలులేవు. విజయపురి కేంద్రంగా పాలించిన ఇక్ష్వాకుల రాజ్యంలో తెలంగాణ తూర్పు ప్రాంతాలు భాగంగా ఉండేవి. ఇదే కాలంలో ఉత్తర తెలంగాణ ప్రాంతాన్ని వాకాటకులు పాలించారు. వాకాటక రాజు ప్రవసేనుడి కాలంలో మొత్తం తెలంగాణ ప్రాంతం వాకాటక రాజ్యంలో కలిసిపోయింది. ఇక్ష్వాకులకు సామంతులుగా ఉన్న విష్ణుకుండినులు కూడా ఇక్ష్వాకుల తర్వాత స్వతంత్రంగా ఏర్పడి రాజ్యపాలన చేశారు. ఈ విష్ణుకుండినుల జన్మభూమి తెలంగాణయేనని ప్రసిద్ధ చరిత్రకారుడు బి.ఎన్.శాస్త్రి పరిశోధనల ద్వారా నిరూపించాడు. ఇంద్రపాలనగరంలోని అమరేశ్వర, రామేశ్వర, మల్లికార్జున ఆలయాలు, కీసరలోని రామలింగేశ్వర, షాద్‌నగర్ సమీపంలోని రామలింగేశ్వర ఆలయాలు విష్ణుకుండినుల కాలం నాటివి.

## బాదామి చాళుక్యులు

బాదామి చాళుక్యుల కాలంలో తెలంగాణ మొత్తం వీరి పాలనలో ఉండేది. అష్టాదశ శక్తిపీఠాలలో ఒకటైన ఆలంపూర్ ఆలయాలు ఈ కాలంలోనే నిర్మించబడ్డాయి. ఆలంపూర్‌లో పలు సంఖ్యలో వీరి రాతిశాసనాలు ఉన్నాయి. మొదటి పులకేశి యొక్క శాసనం నల్గొండ జిల్లా ఏలేశ్వరంలో లభ్యమైంది. భవభూతి ఈ కాలం నాటి తెలంగాణ కవి.

## రాష్ట్రకూటులు



రెండో కీర్తివర్మతో చాళుక్యవంశం అంతంకాగా మాన్యఖేతం రాజధానిగా రాష్ట్రకూటులు పాలన సాగించారు. దంతిదుర్గుని కాలంలో తెలంగాణ మొత్తం రాష్ట్రకూటుల పాలనలో ఉండేది. తెలంగాణలో తొలి గద్యశాసనం "కొరివి శాసనం" ఈ కాలం నాటిదే. రాష్ట్రకూటుల సామంతులుగా ఉన్న వేములవాడ చాళుక్యులు బోధన్, వేములవాడలలో స్వతంత్ర పాలన చేశారు.

## కళ్యాణి చాళుక్యులు

రాష్ట్రకూట రాజు రెండోకర్కరాజును ఓడించి రెండో తైలపుడు కళ్యాణి చాళుక్య రాజ్యం స్థాపించాడు. కవి రన్నడు ఇతని ఆస్థాన కవి.

మహబూబ్‌నగర్ జిల్లా గంగాపురంలోని చెన్నకేశ్వస్వామి ఆలయాన్ని ఈ కాలంలోనే నిర్మించబడింది. ఈ ప్రాంతంలోవీరి పలు శాసనాలున్నాయి. ఇదే కాలంలో ఖమ్మం ప్రాంతంలో ముదిగొండ చాళుక్యులు పాలించారు. పాలమూరు జిల్లా మధ్యభాగంలో కందూరి చోడుల పాలన కిందకు ఉండేది.

## కందూరి చోడులు

క్రమక్రమంగా కందూరు చోళరాజ్యం విస్తరించింది. తొలి కాకతీయుల కాలం నాటికి ఇది కాకతీయ రాజ్యం కంటే పెద్ద రాజ్యంగా విలసిల్లింది. కందూరు, మగతల (నేటి మక్తల్), వర్ధమానపురం (నేటి నంది వడ్డెమాన్), గంగాపురం, అమరాబాద్, భువనగిరి, వాడపల్లి, కొలనుపాక ఈ కాలంలో పెద్ద పట్టణాలుగా విలసిల్లాయి. విక్రమాదియుని కుమారుడు తైలపుని కాలంలో రాజ్యాన్ని రెండుగా చేసి ఇద్దరు కుమారులను రాజులుగా చేశాడు. దానితో ఇప్పటి నల్గొండ, పాలమూరు జిల్లా ప్రాంతాలలోవేర్వేరు పాలన సాగింది. గోకర్ణుడు తన రాజధానిని పానగల్లు నుంచి వర్ధమాన పురానికి తరలించాడు. కందూరు చోడుల శాసనం ఒకటి మామిళ్ళపల్లిలో కూడా లభ్యమైంది. ఇదే కాలంలో వరంగల్ ప్రాంతంలో పోలవాస పాలకులు రాజ్యం చేశారు. అనుమకొండ (నేటి హన్మకొండ ప్రాంతం) మాత్రం కొలనుపాక రాజధానిగా కళ్యాణి చాళుక్యులే పాలించారు.

## కాకతీయులు

తొలి కాకతీయుల కాలంలో కాకతీయ సామ్రాజ్యం ఉత్తర తెలంగాణకే పరిమితమై ఉండగా రుద్రదేవుని కందూరు చోడ రాజ్యంపై దండెత్తి వర్ధమానపురాన్ని నాశనం చేసి తన సామంతులను పీఠం అధిష్టింపచేశాడు. తెలుగులో తొలి రామాయణం రంగనాథ రామాయణం రచించిన గోన బుద్ధారెడ్డి ఈ కాలం వాడే. ఈయన సోదరి కుప్పాంబిక తొలి



తెలుగు కవి యిత్రిగా ఖ్యాతిచెందింది. సా.శ1323లో ఢిల్లీ సుల్తానుల దాడితో కాకతీయ సామ్రాజ్యం అంతం కాగా తెలంగాణ ప్రాంతం సుల్తానుల వశమైంది. అయితే కొంతకాలానికే ప్రతాపరుద్రుని సేనానిగా పనిచేసిన రేచర్ల సింగమ నాయకుడు స్వతంత్రించి పద్మనాయక రాజ్యాన్ని స్థాపించాడు. ఇది దక్షిణ తెలంగాణ ప్రాంతంలో పాలన సాగించగా, ముసునూరి పాలకులు ఈశాన్య తెలంగాణలో కొంతవరకు పాలించారు. ఆ తర్వాత కృష్ణానదికి దక్షిణభాగం ఉన్న తెలంగాణ ప్రాంతం విజయనగర సామ్రాజ్యంలో భాగమైంది. ఉత్తర భాగం మాత్రం గోల్కొండ సుల్తానుల అధీనంలో ఉండేది.

## కుతుబ్‌షాహీలు

సా.శ1565లో విజయనగర సామ్రాజ్యం అంతం కాగా, దక్షిణ తెలంగాణ ప్రాంతం కుతుబ్‌షాహీల పాలనలోకి వచ్చింది. ఉత్తర ప్రాంతంలో అంతకు క్రితమే బహమనీలు పాలించారు. బహమనీ సామ్రాజ్యం ఐదు ముక్కలు అయిన పిదప గోల్కొండ ప్రాంతాన్ని కుతుబ్‌షాహీలు రాజ్యమేలారు. కుతుబ్‌షాహీల ఉచ్ఛదశలో కూడా కృష్ణానదికి దక్షిణాన ఉన్న తెలంగాణ ప్రాంతం (రాయచూర్ డోబ్‌లోని నడిగడ్డ ప్రాంతం) ఆదిల్‌షాహీల పాలన కిందకు ఉండేది. అయితే ఇది తరచుగా చేతులు మారింది. 1687లో ఈ ప్రాంతం మొఘలుల వశమైంది.

## ఆసఫ్‌జాహీలు

సా.శ1724 నుంచి తెలంగాణ ప్రాంతాన్ని ఆసఫ్‌జాహీలు పాలించారు. రాజభాషగా పర్షియన్ స్థానంలో ఉర్దూ ప్రవేశపెట్టారు. స్థానిక ప్రజలను అణకద్రొక్కి ఢిల్లీనుంచి ఉద్యోగస్తులను రప్పించడంతో ముల్కీ ఉద్యమం తలెత్తింది. క్రమక్రమంగా ప్రజలలో తలెత్తిన స్వేచ్ఛా భావనలతో 20వ శతాబ్ది ప్రారంభం నుంచి పలు రచయితల మూలంగా ప్రజలలో చైతన్యం వచ్చింది. సురవరం ప్రతాపరెడ్డి 1925లో గోల్కొండ పత్రికను స్థాపించడం, 1930 నుంచి నిజాం రాష్ట్ర ఆంధ్రమహాసభలు జరగడంతో ప్రజలలో చైతన్యం అధికమైంది. సురవరంతో పాటు బూర్గుల రామకృష్ణారావు, పులిజాల వెంకటరావు, కొండా వెంకట రంగారెడ్డి, మాడపాటి హన్మంతరావు, మందుముల నరసింగరావు, రావి నారాయణరెడ్డి, జమలాపురం కేశవరావు తదితరులు ఉద్యమాన్ని ఉధృతం చేశారు.

## తెలంగాణ విమోచనోద్యమం


హైదరాబాద్ సంస్థానాధీశుడు ఏడవ నిజాం నవాబు ఉస్మాన్ ఆలీ ఖాన్ నుంచి విముక్తి కోసం సంస్థాన ప్రజలు 1946 నుంచి 1948 మధ్య వీరోచిత పోరాటం చేశారు. దీన్నే తెలంగాణ విమోచనోద్యమంగా పిలుస్తారు. రెండు వందల సంవత్సరాల దోపిడి, అణిచివేతకు నలభై ఏడు సంవత్సరాల తిరుగుబాటు, సాయుధపోరాటం ఒక దశ మాత్రమే. వివిధ సంఘాల, పార్టీల, ప్రజాస్వామికవాదుల, రచయితల, ప్రజల సంఘటిత క్రమ-పరిణామపోరాటమది.

హైదరాబాద్ సంస్థానంలో ప్రస్తుత తెలంగాణాతో పాటు మరాఠ్వాడ (మహారాష్ట్ర), బీదర్ (కర్ణాటక) ప్రాంతాలు ఉండేవి. 3 భాషా ప్రాంతాలకు చెందిన మొత్తం 16 జిల్లాలకు గాను 8 జిల్లాలు తెలంగాణా ప్రాంతానికి చెందినవి కాగా, మరాఠా, కన్నడ ప్రాంతాలకు చెందినవి 8 జిల్లాలుండేవి. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిననూ నిజాం సంస్థానంలోని ప్రజలకు మాత్రం స్వాతంత్ర్యం లేకపోవడాన్ని ఇక్కడి ప్రజలు జీర్ణించుకోలేకపోయారు. దేశమంతటా స్వాతం త్ర్యోత్సవాలతో ప్రజలు ఆనందంతో గడుపుచుండగా నిజాం సంస్థాన ప్రజలు మాత్రం నిరంకుశ బానిసత్వంలో కూరుకుపోయారు. హైదరాబాదు రాజ్యాన్ని పాలిస్తున్న ఏడవ నిజామ్ మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ రాజ్యాన్ని సొంతం చేసుకోవడానికి విశ్వప్రయత్నం చేస్తూ రజాకార్లను ఉసిగొల్పాడు. నిజాంకు అండగా ఖాసిం రజ్వీ నేతృత్వం లోని రజాకార్లు గ్రామాలపైబడి దోపిడిచేయడం, ఇండ్లు తగల బెట్టడం, నానా అరాచకాలు సృష్టించారు. అతని మతోన్మాద చర్యలు కోరలా ల్చి వెయ్యి నాల్కలతో విషంకక్కాయి. హీనమైన బతుకులు వెళ్ళదీస్తున్న జనం గురించి అస్సలు పట్టించుకోకుండా ప్రజల నుండి బలవంతంగా వసూలుచేసుకున్న సొమ్ముతో విలాసాలు, జల్సాలు, భోగభాగ్యాలు చేసుకొనేవారు. దీనితో రామానందతీర్థ నేతృత్వంలో ఆర్యసమాజ్ ఉద్యమాలు, కమ్యూనిష్టుల ఆధ్వర్యంలో సాయుధ పోరాటాలు ఉధృతమయ్యాయి. మొదట నల్గొండ జిల్లాలో ప్రారంభమైన ఉద్యమం శరవేగంగా నైజాం సంస్థానం అంతటా విస్తరించింది. రావి నారాయణరెడ్డి, చంద్ర రాజేశ్వరరావు, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి, బొమ్మగాని ధర్మభిక్షం, మాడపాటి హనుమంతరావు, దాశరథి రంగాచార్య, కాళోజి నారాయణరావు, షోయబుల్లాఖాన్, సురవరం ప్రతాపరెడ్డి తదితర తెలంగాణ సాయుధ పోరాటయోధులు వారికి స్ఫూర్తినిచ్చే కవులు, రచయితలు మూలంగా 1948లో ఉధృతరూపం దాల్చి చివరికి భారత ప్రభుత్వం సైనిక చర్యతో నైజాం సంస్థానాన్ని 1948 సెప్టెంబరు 18న భారత్ యూనియన్‌లో విలీనం చెంది హైదరాబాదు రాష్ట్రంగా ఏర్పడింది. వెల్లోడి, బూర్గుల రామకృష్ణారావు ఈ కాలంలో ముఖ్యమంత్రులుగా వ్యవహరించారు.

1956లో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా రాయచూర్, గుల్బర్గా, బీదర్ కర్ణాటక ప్రాంతం కన్నడ మాట్లాడే ప్రాంతాలు, మరాఠీ మాట్లాడే ప్రాంతాలు కర్ణాటకలకు వెళ్ళిపోగా. ఔరంగాబాద్, బీడ్, పర్భణీ, నాందేడ్, హుస్నాబాద్ మహారాష్ట్రలకు వెళ్ళి పోగా, తెలుగు భాష మాట్లాడే జిల్లాలు అప్పటి ఆంధ్ర రాష్ట్రంతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గా ఏర్పడింది.

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి వేర్పాటు ఉద్యమాలు

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన కొన్నా ళ్ళకే మళ్ళీ వేర్పాటు ఉద్యమాలు తలె త్తాయి. 1969లో మర్రి చెన్నా రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక తెలం గాణ రాష్ట్ర ఉద్యమం ఉధృతరూపం దాల్చింది. అప్పుడు ప్రత్యేక తెలంగాణ నేపథ్యంలో ఏర్పడిన తెలంగాణ ప్రజా సమితి పార్టీ 1971లో 11 లోకసభ స్థానలలో విజయం సాధించింది. 2001, ఏప్రిల్ 27న కె. చంద్రశేఖర్‌రావు ప్రత్యేక తెలం గాణ లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని ఏర్పాటు చేశారు. 2009లో కే.సి.ఆర్ నిరాహారదీక్ష విరమింపచేయడానికి కేంద్రప్రభుత్వం తెలంగాణా ఏర్పాటు ప్రారంభిస్తున్నట్లు ప్రకటించ డంతో ఈ ఉద్యమాలు మరింత బలం పుంజుకున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి అందరికీ ఆమోదమైన లక్ష్యంకొరకు శ్రీకృష్ణ కమిటీని నియమించగా ఆ కమిటీ ఆరు ప్రతి పాదనలు చేసినా ఫలితం లేకపోయింది. 2011 నుంచి తెలంగాణ ఉద్యమ నాయకత్వం "ఐక్య కార్యాచరణ సమితి" చేతుల్లోకి వెళ్ళడంతో విద్యార్థులు, ఉద్యోగ సంఘాలు చురుకుగా పాల్గొన్నారు. తెలంగాణ అంతటా ఉద్యోగులు, కార్మికులు 2011లో 42 రోజుల సమ్మె చేశారు. 2013 జూలై 30న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ 10 జిల్లాలతో కూడిన తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. తదుపరి సమైక్యాంధ్ర ఉద్యమం ఊపందుకుంది. ప్రభుత్వ ఉద్యోగసంఘాల నాయకత్వంలో రెండు నెలలపైబడి సమైక్యాంధ్ర ఉద్యమం నడిచింది. 2013 అక్టోబరు 3న జరిగిన కేంద్రప్రభుత్వ మంత్రివర్గ సమావేశంలో తెలంగాణా ఏర్పాటును ఆమోదించారు. తదుపరి చర్యగా మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి, రెండు రాష్ట్రాల సమస్యలపై చర్చించి, వాటి పరిష్కార వివరాలతో కేబినెట్ నోట్, బిల్లు తయారీ జరిగింది. ఆ తరువాత రాష్ట్రపతి పంపిన ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లును శాసనసభ, శాసనమండలిలో సుదీర్ఘ చర్చలు పూర్తికాక ముందే, ముఖ్యమంత్రి ప్రతిపాదించిన తిరస్కరించే తీర్మానం పై మూజువాణీ వోటుతో సభలు అమోదముద్ర వేశాయి. 2014, ఫిబ్రవరి 18న ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లుకు లోకసభ ఆమోదం లభించింది. 2014 ఫిబ్రవరి 20న రాజ్యసభ ఆమోదం తెలిపింది. 2014 జూన్ 2 నాడు దేశంలో 29వ రాష్ట్రంగా అవతరించింది.



# సాహిత్య తెలంగాణం





ప్రాచీనకాలం నుంచే తెలంగాణ ప్రాంతంలో సాహిత్యం విలసిల్లింది. ఆలంపూర్‌కు చెందిన మంథాన భైరవుడు 10వశతాబ్దంలోనే ప్రసిద్ధ "భైరవతంత్రం"అనే సంస్కృత గ్రంథం రచించాడు. 13వ శతాబ్దిలో గోన బుద్ధారెడ్డి "రంగనాథ రామాయణం" ద్విపద ఛందస్సులో రచించాడు. ఇది తొలి తెలుగు రామాయణంగా ప్రసిద్ధి చెందినది. గోన బుద్ధారెడ్డి సోదరి కుప్పాంబిక తొలి తెలుగు కవయిత్రిగా ఖ్యాతి పొందింది. ఈమె వేయించిన బూదపురం శాసనం నేటి భూత్పూర్‌లోని దేవాలయంలో ఉంది. తెలంగాణ సాహిత్యంలో కాకతీయ యుగం స్వర్ణయుగంగా భావించ బడుతుంది. గణపతిదేవుని బావమరిది జాయపసేనాని నృత్యరత్నావళి ని రచించాడు. తొలిసారిగా స్వతంత్ర రచన చేసిన పాల్కుర్కి సోమ నాథుడు తెలుగు సాహిత్యంలోనే ఆదికవిగా నిలిచాడు. వేములవాడ భీమకవి ఈ కాలం నాటివాడే. 13వ శతాబ్దికే చెందిన బద్దెన కాకతీ యుల కాలంలో సుమతీ శతకము రచించాడు. తొలి పురాణ అనువాద మహాకవి మారన ఇదే కాలానికి చెందినవాడు. ప్రతాపరుద్రుని ఆస్థానకవి విద్యానాథుడు రచించిన పలు గ్రంథాలలో ప్రతాపరుద్ర యశోభూషణం ప్రఖ్యాతిచెందింది. మూడు తరాల కాకతీయ చక్రవర్తుల వద్ద మంత్రిగా పనిచేసిన శివదేవయ్య కూడా మహాకవి. 14వ శతాబ్దికి చెందిన కాచ-విఠలులు తొలి తెలుగు జంట కవులుగా ప్రసిద్ధి చెందారు. చమత్కార చంద్రిక రచించిన విశ్వేశ్వరుడు కూడా 14వ శతాబ్దికి చెందిన కవి. తెలుగులో తొలి యక్షగాన రచయిత సర్వజ్ఞ సింగభూపాలుడు కూడా ఇదే కాలానికి చెందినవాడు. అనపోత నాయకుని కుమారుడు రెండో సింగభూపాలుడు స్వయంగా కవి, బహుముఖ ప్రజ్ఞాశాలి. విజయనగర రాజు బుక్కరాయల కోడలైన గంగాదేవి కాకతీయుల ఆడబిడ్డ, ఈమె కవయిత్రిగా పేరుపొందింది. తొలి తెలుగు వచనకర్త కృష్ణమాచార్యులు కూడా 14వ శతాబ్దికి చెందినవాడు. కాకతీయ చక్రవర్తి గణపతి దేవుడు స్వయంగా కవి అయి శివ యోగసారం లాంటి పలు రచనలు చేశాడు. సింహాసన ద్వాత్రిం శిక రచించిన కొరవి గోపరాజు కూడా ఇదే కాలానికి చెందినవారు. సిగ్మండ్ ఫ్రాయిడ్ కంటే ముందే మాన సిక సమస్యలు విశ్లేషించిన వాడిగా గోపరాజు ప్రఖ్యాతి చెందారు. చిత్రవిచిత్రాలతో కూడిన "చిత్రభారతం" రచయిత చరిగొండ ధర్మన్న 15-16వ శతాబ్దికి చెందిన కవి.

కాకతీయ సామ్రాజ్య పతనానంతరం తెలంగాణలో తెలుగు సాహిత్య ప్రభ తగ్గిననూ మరింగంటి సింగరాచార్యులు తన కవిత్వంతో ఇబ్రహీం కుతుబ్‌షానే మెప్పించి అగ్రహారాన్ని పొందాడు. అప్పటి కవులు ఇతనిని మల్కిభరాముడని అభివర్ణించారు. ఇబ్రహీం కుతుబ్‌షా ఆస్థానకవి అద్దంకి గంగాధరుడు ప్రతిభావంతుడైన కవి. ఇతను రచించిన తపతి సంవర్ణోపాఖ్యానం ప్రఖ్యాతిచెందింది. పొన్నెగంటి తెలగనాచార్యుడు 16వ శతాబ్దికి చెందినకవి. కులీకుతుబ్‌షా ఫారసీ కవులను ఆదరించాడు. ఇతని కాలంలో ఫారసీ, ఉర్దూలలో పలు రచనలు వెలువడ్డాయి. కులీకుతుబ్‌షా సంస్కృత "శుకసప్తతి"ని "యాతి నామా" పేరుతో ఫారసీలోకి అనువాదం చేయించాడు. ఈ కాలంలోనే దోమకొండ సంస్థానం సాహిత్యానికి పేరుగాంచింది. 1600 ప్రాంతానికి చెందిన కాసే సర్వప్ప "సిద్దేశ్వర చరిత్ర" రచించాడు. సురభి మాధవరాయల ఆస్థానకవి ఎలకూచి బాలసరస్వతి తెలుగులోనే మొట్టమొదటి మహామహోపాధ్యాయ కవిగా గణతికెక్కాడు. కొందరు గుంటూరు జిల్లా కవిగా భావించే కాకునూరి అప్పకవి తెలంగాణ వాడేనని బూర్గుల నిరూపించాడు. తానీషా వద్ద పనిచేసే అక్కన్న-మాదన్నల మేనల్లుడు కంచెర్ల గోపన్న (భక్తరామదాసు) కీర్తనలు తెలుగువారికి శతాబ్దాల నుంచి సుపరిచితమే.

ఆసఫ్‌జాహీల కాలంలో (1724-1948) తెలంగాణ సాహిత్యం కుంటుపడింది. తెలుగుభాషను అణగద్రొక్కి బలవంతంగా ప్రజలపై ఉర్దూభాష రుద్దడం, తెలుగు కవులకు ఎలాంటి ప్రోత్సాహం లేకపోవడంతో కాకతీయుల కాలంలో వెలుగులు విరజిమ్మిన తెలంగాణ సాహిత్యం ఆసఫ్‌జాహీల కాలంలో దారుణంగా దెబ్బతిన్నది. అక్కడక్కడా తెలుగులో రచించిన గ్రంథాలు కూడా వెలుగులోకి రాకుండా చేశారు. ఈ కాలంలో స్థానిక స్థల మహాత్మ్యాలు, దేవాలయ చరిత్రల విశేషాలు రచించినవి తర్వాతి కాలంలో బయటపడ్డాయి. భజనకీర్తనలు కూడా ఈ కాలంలో వ్రాయబడ్డాయి. మన్నెంకొండ హనుమద్దాసు, రాకమచర్ల వేంకటదాసు, వేపూరు హనుమద్దాసు ఈ కాలంలోని సంకీర్తన త్రిమూర్తులుగా పరిగణించబడతారు. రాజవోలు ప్రభువు ముష్టిపల్లి వేంకటభూపాలుడు వేలాది సంకీర్తనలు రచించాడు. ఆసఫ్‌జాహీలు స్వయంగా కవిపండితులకు ఆదరణ ఇవ్వకున్ననూ స్వతంత్రంగా పాలన కొనసాగించిన సంస్థానాలలో మాత్రం సాహిత్యం బాగా అభివృద్ధి చెందింది. ముఖ్యంగా ఆధునిక కాలంలో కవిపండితులకు నిలయమైన గద్వాల సంస్థానం ప్రత్యేకతను కలిగియుంది. సాహితీవేత్తలు ఈ సంస్థానాన్ని విద్వత్గద్వాలగా అభివర్ణించేవారు. గద్వాల సంస్థానాధీశులు కూడా స్వయంగా కవులుగా ఉండి పలు రచనలు చేశారు. తరుచుగా కవితా గోష్టులు నిర్వహించేవారు. గద్వాల సంస్థానాధీశులు కవులను ఎంతగా అభిమానించేవారంటే, వారి కోసం ఒక ప్రత్యేక ద్వారాన్నే ఏర్పాటు చేసి, వారు నడిచే మార్గంలో తెల్లటి వస్త్రాన్ని పరిచి, కవిపండితుల పాదధూళిని భరిణెలో భద్రపర్చి వాటిని తిలకంగా నుదుటికి పెట్టుకొనేవారు. గద్వాల సంస్థానంతో పాటు పరిసర సంస్థానాలైన వనపర్తి సంస్థానం, జటప్రోలు సంస్థానాధీశులు కూడా గద్వాల సంస్థానంతో పోటీపడ్డారు. వీరి మధ్య తరుచుగా కవితా గోష్టులు జరిగేవి. తిరుపతి వేంకటకవులను కూడా ఓడించిన ఘనత వనపర్తి సంస్థాన కవులకు దక్కింది.

1920 తర్వాత తెలంగాణలో నీలగిరి, గోల్కొండ పత్రిక లాంటి తెలుగు పత్రికలు రాకతో సాహిత్యం మరింత అభివృద్ధి చెందింది. అది వరకు వెలుగులోకి రాని కవులు, వారి రచనలను సురవరం ప్రతాపరెడ్డి తన గోల్కొండ పత్రికలోనే, దానికి అనుబంధమైన సుజాత సాహిత్య పత్రికలోనూ ప్రచురించేవారు. తెలంగాణలో కవులే లేరనే ఒక ఆంధ్రుడి సవాలును తీసుకొని 356 కవుల చరిత్ర, వారి రచనలతో "గోల్కొండ కవుల సంచిక" పేరుతోఒక గ్రంథాన్నే ప్రజల ముందుకు ఉంచిన తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి. తెలుగులో తొలి సాహిత్య అకాడమీ అవార్డు కూడా ఇతనికే లభించింది. గ్రంథాలయోద్యమం సమయంలో ప్రతి ప్రాంతంలో గ్రంథాలయాలు ఏర్పాటు చేయడం, సాహిత్య గ్రంథాలు ఉంచడంతో సాహితీ అభిమానులు కూడా అధికమయ్యారు. దాశరథి కృష్ణమాచార్య, దాశరథి రంగాచార్య లాంటి కవులు నిజాం దురాగతాలను ఎలగెత్తడానికి పద్యాలనే ఆధారం చేసుకోగా, కాళోజీ నారాయణరావు తెలంగాణ భాషలోనే కవితలు చేసి ప్రజలను జాగృతం చేశారు. వట్టికోట ఆళ్వారుస్వామి, మందుముల నరసింగరావు, బూర్గుల రామకృష్ణారావు లాంటి వారు విమోచనోద్యమ కాలంలోనే సాహిత్య రచన చేశారు. సామల సదాశివ బహుభాషావేత్త, సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత. జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత సి.నారాయణరెడ్డి ఆధునిక తెలుగు సాహితీవేత్తలలోనే అగ్రగణ్యులుగా ప్రసిద్ధి చెందారు. నందిని సిద్ధారెడ్డి, అందెశ్రీ, గోరటి వెంకన్నలు తెలంగాణపై కవితలు రచించారు.



## గోన బుద్ధారెడ్డి

గోన బుద్ధారెడ్డి ఒక తెలుగు కవి. పదమూడవ శతాబ్దమునకు చెందిన ఇతను కాకతీయుల సామంతరాజుగా పనిచేశాడు. కందూర్ రాజధానిగా పాలిస్తూ తన తండ్రి పేర రంగనాథ రామాయణ మూ గ్రంథాన్ని రచించాడు. ఇది పూర్తిగా ద్విపద ఛందస్సులో సా.శ. 1294-1300 కాలంలో రచించ బడింది. యుద్ధకాండ వరకు ఇతను రచించగా మిగిలిన భాగాన్ని ఇతని కుమారులు పూర్తిచేశారు. ఇతని కుమారుడు గోన గణపతిరెడ్డి తండ్రి పేరిట బుద్దేశ్వరాలయాన్ని నిర్మించాడు. ఉత్తర కాండ కర్తలయిన కాచ, విఠలనాథులు ఇతని కుమారులేనని కొందరు పరిశోధకులు పేర్కొన్నారు. ఐతే ప్రముఖ సాహిత్య విమర్శకుడు వేటూరి ప్రభాకరశాస్త్రి గోన బుద్ధారెడ్డి పినతండ్రి కుమారుడైన మరో గన్నారెడ్డి కుమారులే ఉత్తర రంగనాథరామాయణ కర్తలను పరిశోధన వెలువరించారు. గోన బుద్ధారెడ్డి రచించిన రామాయణమే తెలుగులో తొలి రామాయణ కావ్యంగా ప్రశస్తి వహించింది. కాకతీయుల సైన్యంలో సేవలందించే ఉన్నతో ద్యోగాలకు చెందిన కుటుంబంలోనివారు గోన గన్నారెడ్డి రచించిన రంగనాథ రామాయణం అనుసరించి ఆయన పూర్వీకుల విశేషాలు తెలుసు కోవచ్చు. రంగనాథ రామాయణాన్ని ద్విపద ఛందస్సులో రాశారు. తెలుగులో ద్విపద ఛందస్సును ఉపయోగించి ప్రధానమైన కావ్యాన్ని రచించడంలో పాల్కురికి సోమనాథుని తర్వాత రెండవవారిగా బుద్ధారెడ్డి నిలుస్తున్నారు.



## బోయ జంగయ్య

బోయ జంగయ్య (అక్టోబరు 1, 1942 - మే 7, 2016) ప్రముఖ రచయిత. నాటికలు, కవిత్వం, కథ, నవలలు మొదలైన ప్రక్రియల్లో ఆయన రచనలు చేశాడు. దళిత సాహిత్య స్ఫూర్తి ప్రధాతగా నిలిచా డు. జంగయ్య నల్గొండ జిల్లా, రామన్నపేట తాలూకాలోని పంతం గి గ్రామంలో ఎల్లమ్మ, మల్లయ్య దంపతులకు 1942 అక్టోబరు 1 న జన్మించారు. బి.ఏ, డి.లిట్ చదివారు. వృత్తి

రీత్యా ప్రభుత్వ ఖజానాలు, లెక్కల శాఖలో చాలాకాలం పనిచేసి పదవీ విరమణ చేశారు. ఆయన చదువుకున్న చదువు చేసిన ఉద్యోగం సాహిత్యంతో ఏమాత్రం సంబంధం లేకున్నా హృదయంలో సాహిత్యానుబంధం ఏర్పడింది. బోయ జంగయ్య యాభై సంవత్సరాలుగా నిరంతరం సాహిత్య కృషి చేశాడు. ఆయన ఎన్ని ప్రక్రియల్లో రచనలు చేసినా అతని ప్రతిభ కథలు వ్రాయటంలో నవలలు రచించటంలో ఎక్కువగా ప్రకాశించిందని చెప్పాలి. ఆయన వ్రాసిన కథలు మానవతా వాదాన్ని చిత్రిస్తున్నాయి. దళిత వాదాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఆయన రచించిన నవలల్లోనూ దళితవాద దృక్కోణం చోటు చేసుకున్నది. బోయ జంగయ్య కథల్లోగాని నవలల్లోగాని వచన రచన సమగ్రంగా వుంటుంది. చక్కని శైలిలో ఆయన వచన రచన చేశాడు.

డా. బోయ జంగయ్య బాలల కోసం అనేక పుస్తకాలు ప్రచురించారు. పిల్లల కోసం కథలు, గేయాలు, కవితలు, నాటికలు రాశారు. 2006లో వీరు ప్రచురించిన 'మన వడు చెప్పిన కథలు' మంచి గుర్తింపు పొందింది. 1999లో 'గుజ్జనగూళ్ళు' అదే సంవత్స రం పిల్లల కోసం 'ఆటలు-పాటలు' పుస్తకాలు ప్రచురితమయ్యాయి. 2002లో 'మాటల ఆటలు', 2003లో 'చిలకల పలుకులు', 2004లో 'మన నేతలు', అదే సంవత్సరం 'టీవీ ముచ్చట్లు', 2005లో 'మనం మారాలి' పుస్తకాలు ప్రత్యేకంగా పిల్లల కోసం రాసినవే. ఈ పుస్తకాలన్నీ డా బోయ జంగయ్యను బాల సాహితీశిల్పిగా నిలబెట్టాయి. జంగయ్యగారిని సాహితీ ప్రియులు, సన్నిహితులు ముద్దుగా 'బోజ' అని పిలుచుకుంటారు.


## కుప్పాంబిక

తొలి తెలుగు రామాయణ కర్త అయిన గోన బుద్దారెడ్డి కుమార్తె కుప్పాంబిక మల్యాల గుండనాథుని భార్య. ఈమె తొలి తెలుగు కవయిత్రిగా గుర్తింపు పొందినది. తన భర్త మల్యాల గుండనాథుడు మరణించిన తర్వాత బూదపురం (నేటి భూత్పూరు) లో సా.శ.1276లో ఒక శాసనం వేయించింది. ఈమె రచనలు కాని, వాటిపేర్లు కాని లభ్యం కాలేవు. అయి ననూ అయ్యలరాజు తన సంకలన గ్రంథంలో కుప్పాంబిక పద్యాలను ఉదహరించాడు. గోన బుద్ధారెడ్డి కూతురు కుప్పాంబిక. కుప్పాంబిక చరిత్ర కేవల కల్పనా కథ కాదు. శాసనస్తమయిన ఆధారాలు



ఉన్న అస్తిత్వం ఆమెది. బుద్ధారెడ్డి రంగనాథ రామాయణంలో అత్యధిక భాగం ద్విపదగా రాసిన మహాకవి. అతని కొడుకులిద్దరూ కూడా (జంట) కవులే. కాచ భూపతి, విట్టల రాజు ద్విపద లోనే ఉత్తర రామాయణం రాశారని ఆ కావ్యంలోనే ఉంది. వాళ్ల సోదరి కుప్పాంబిక. ఈమె మల్యాల గుండన మంత్రి భార్యామణి. భూస్వామ్య భావజాలం ప్రభావంలో పుట్టిపెరిగిన పదజాలం ప్రకారం కుప్పాంబిక వీరపుత్రి - వీర పత్ని కూడా. అయితే 1270 దశకం లో గుండయ్య చనిపోయిన తర్వాత, కుప్పాం బికే పాలన పగ్గాలు చేపట్టిం దంటారు. అప్పటికామెకి 35-40 సంవత్సరాల వయసుంటుందేమో. అంచేత ఆమెని వీర వనిత అనడం సబబు.

## బమ్మెర పోతన



బమ్మెర పోతన గొప్ప కవి, ప్రజా కవి, పండిత పామరులను ఇద్దరినీ మెప్పించే విధంగా రాసిన కవి. ఇతను సంస్కృతంలో ఉన్న శ్రీమద్భాగవతం ఆంధ్రీకరించి అతని జన్మనీ, తెలుగు భాషని, తెలుగు వారిని ధన్యులను చేసాడు. శ్రీమదాంధ్ర భాగవతంలోని పద్యాలు వినని తెలుగు వాడు లేదంటే అతిశయోక్తి కాదు. అతను నేటి జన గామ జిల్లాలోని బమ్మెర గ్రామంలో లక్కమాంబ, కేసయ్య దంపతులకు జన్మించాడు. అతని అన్న తిప్పన. ఇతను బమ్మెర వంశానికి చెందినవాడు, శైవ కుటుంబం. ఇతని గురువు ఇవటూరి "సోమనాథుడు".అతను ఆఋవేల నియోగులు, కౌండిన్యస గోత్రులు. తెలంగాణాపై మహమ్మదీయ దండయాత్రలు ప్రారంభ మైన దశలోనే ఆ ప్రాంతానికి చెందిన ప్రజలు అనేక మంది రాయలసీమ ప్రాంతాలకుబీ కోస్తా ఆంధ్ర ప్రాంతాలకు తరలిపోయారు.బహమనీల కాలంలో ఈ వలసలు మరింత ఉధృతమయ్యాయి.అభినవ పోతన బిరుదాంకితులు వానమామలై వరదాచార్యులు పోతన జన్మస్థలం బమ్మెర అయినప్పటికీ ఒంటిమిట్ట లోనే తన భాగవతాన్ని రచించాడని అభిప్రాయపడ్డాడు. కాని, అతని భాగవత రచనను రాచకొండలో ప్రారంభించి ఒంటిమిట్టలో పూర్తి చేసాడు. ఒక రోజు గోదావరి నదిలో స్నానమాచరించి ధ్యానం చేస్తుండగా శ్రీ రాముడు కనిపించి వ్యాసులవారు రచించిన సంస్కృతంలోని భాగవతాన్ని తెలుగులో రాయమని ఆదేశించారని ఒక కథ. పోతన భాగవత రచనకు సంబంధించి చాలా కథలు ప్రచారంలో ఉన్నాయి. 'అల వైకుంఠపురంబులో' అనే పద్యాన్ని ప్రారంభించి దాన్ని పూర్తి చేయలేని పక్షంలో, ఆ భగవంతుడే మిగతా పద్యాన్ని పూర్తిచేశాడన్న గాథ ఒకటి ప్రచారంలో ఉంది. ఓరుగల్లుకి ప్రభువైన సింగరాయ భూపాలుడు భాగవతాన్ని తమకి అంకితమివ్వమని అడగగా పోతన అందుకు నిరాకరించి శ్రీ రామునికి అంకితం ఇచ్చాడు. శ్రీమదాంధ్ర భాగవతం మొత్తం పోతన రచించినా, తరువాతి కాలంలో అవి



పాడవడంతో 5వ స్కంధం (352 పద్యగద్యలు) గంగన, 6వ స్కంధం (531 పద్యగద్యలు) సింగయ, 11, 12 స్కంధాలు (182 పద్యగద్యలు) నారయ రచన అనీ ఎక్కువ ప్రచారంలో ఉంది.

## బద్దెన



చిరకాలంగా తెలుగు ప్రజల నాలుకల మీద నానుచూ వారి అంత శ్చేతనలో భాగంగా కరిగిపొయిన సుమతీ శతకము పద్యాలను, సరస మూ, సరళమూ, సామాన్యులకు సైతం సూటిగా, సులభంగా అర్థము య్యే శైలిలో రాసిన గొప్ప పద్య కారుడు బద్దెన. 162 పద్యాలు గల మరో లఘుకృతి నీతిశాస్త్ర ముక్తావళి వీరి రచనే. ఈయన కాకతీయ రాజ్యంలో ఒక చిన్నసామంత రాజు. సా.శ.1260 ప్రాంతంలో జీవించి ఉంటారని భావిస్తున్నారు. తిక్కనకు శిష్యునిగా భావిస్తున్నారు. కమలాసన, కవిబ్రహ్మ అను బిరుదులు కలవాడు.

## వేములవాడ భీమకవి

వేములవాడ భీమకవి, తొలి తరం తెలుగు కవి. ఇతని కాలం గురించి, స్థలం గురించి స్పష్టంగా తెలియడం లేదు. ఇతని రచనలు ఏవీ లభించక పోవడం తెలుగువారి దురదృష్టం. అయినా ఇతర కవులు అతనిని పేర్కొనడం వలనా, అతని వని చెప్పబడే కొన్ని చాటువుల వలనా భీమకవి పేరు తెలుగు సాహిత్యంలో సుపరిచితమైనదిగా ఉంది. ఇతడు వాక్పటుత్వం కలిగినవాడని, శాపానుగ్రహ సమర్థుడని కూడా ప్రజాబాహుళ్యంలో కథలున్నాయి. భీమకవి నన్నయ కాలానికి చెందిన వాడని, కాదు తరువాతి కాలంవాడని అభిప్రాయాలున్నాయి.

శ్రీనాథుడు, పింగళి సూరన, అప్పకవి తమ కవితలలో భీమకవిని ప్రస్తావించారు. ఇతడు తూర్పు గోదావరి జిల్లా ద్రాక్షారామంకు సమీప ములొనున్న వేములవాడకి చెందినవాడు" అని కొందరు భావించినా, అత్యధిక పండితులు,సాహిత్య చరిత్రకారులు ఇతనిని ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలోని సిరిసిల్ల జిల్లాలోని వేములవాడకు చెందినవాడుగా నిర్ధా రించారు. ఇక్కడ ప్రసిద్ధమైన రాజరాజేశ్వరాలయం తోబాటు అతి పురాత నమైన భీమేశ్వరాలయం కూడ ఉన్న విషయం అందరికీ విదితమే!

## చరిగొండ ధర్మన్న

చరిగొండ ధర్మన్న పాలమూరు జిల్లాకు చెందిన కవి. చరికొండ గ్రామానికి చెందిన ధర్మన్న జనన, మరణ సంవత్సరాలపై కచ్చితమైన ఆధారం లేదు కాని అతని రచనలు, మంత్రి పోషణల ప్రకారం జీవితకాలం సా.శ.1480-1530గా నిర్ణయించారు. పూర్వం చరిగొండ సీమగా పిలుబడి ప్రస్తుతం కల్వకుర్తి మండలంలో ఉన్న చారికొండ గ్రామానికి చెందిన ధర్మన్న "చిత్రభారతం" కావ్యం ద్వారా ప్రసిద్ధి చెందాడు. ఈ కావ్యాన్ని కరీంనగర్ జిల్లా ధర్మపురికి చెందిన పెద్దన మంత్రికి అంకితం ఇవ్వడం వల్ల అతడిని ఆ జిల్లావాడుగా పరిగణించడం జరిగింది. షితాబుఖానుగా పేరుపొందిన సీతాపతి మంత్రి ఎనుమలూరి పెద్దన పోషణలో ఉండి ఈ కావ్యాన్ని రచించాడు. ధర్మన్న రచించిన చిత్రభారతం 8 ఆశ్వాసాల ప్రబంధం. ఇందలి కథ చిత్రవిచిత్రమైనది. అందుకే గ్రంథానికి ఆ పేరుపెట్టబడింది. చరిగొండ ధర్మన్న వంటి కవులను సాహిత్యకారులు పట్టింకోలేరు. ధర్మన్న గంటకు వందపద్యాలు చెప్పగలిగే అవధాన విద్యాప్రవీణుడని అతని పద్యాలే చెబుతాయి. ధర్మన్న 'శతలేఖిన్యవధాన పద్యరచనా సంధాన సురవూతాణ చిహ్నిత నాయుడు, శతఘంట సురవూతాణుడు' అన్న బిరుదులు గలవాడు. గంటకు నూరు పద్యాలు అల్ల గలిగిన శతావధాని అని దీని అర్థం. 17వ శతాబ్దిలో జ్యోతిష్యరత్నాకరం రచించిన చరిగొండ హొన్నయ్య కూడా ధర్మన్న వంశీయుడు. ఈయన రాసిన చిత్ర భారతము పద్యకావ్యం ప్రసిద్ధి చెందినది.

## మరింగంటి సింగరాచార్యులు

మరింగంటి సింగరాచార్యులు తెలం గాణలోని నల్లగొండ జిల్లా, దేవర కొండ ప్రాంతానికి చెందిన 16వ శతాబ్దపు కవి. ఇతని తండ్రి వేంగళా చార్యులు. ఇతడు తన కవిత్వంతో ఇబ్రహీం కుతుబ్‌షానే మెప్పించి ముత్యాలహారాలు, గుర్రాలు, మదపు వెల్లగొడుగులు, అగ్రహారాలు కాను కలుగా పొంది సత్కరింపబడ్డాడు. దశరథరాజనందన చరిత్ర అను నిరోష్ఠ రామాయణం, సీతాకళ్యాణం ఇతని ముద్రిత రచనలు. తెలుగులో తొలి చతురర్థి కావ్యం నలరాఘవ యాదవ పాండవీయం వ్రాసింది ఇతనే. ఏక కాలంలో నాలుగు కథలను బోధించే ఈ కావ్యం ప్రస్తుతం అలభ్యం. ఇతడే రచించిన బిల్హణీయము అనే మరొక కావ్యంలో చిత్రకవిత్వం, బంధ కవిత్వం కనిపిస్తుంది. ఇంకా ఇతడు రామకృష్ణ విజయము అనే ద్వ్యర్థికావ్యాన్నీ, అనేక శతకాలను రచించాడు. ఇతడి జీవితకాలము సా.శ.1520-1590 అని మరింగంటి కవుల సాహిత్యసేవపై పరిశోధన కావించిన శ్రీరంగాచార్య నిర్ధారించారు. సింగరాచార్యులు అష్టభాషాప్రవీణుడు.తన సోదరుడు మరింగంటి జగన్నాథాచార్యులతో కలిసి జంటగా శతావధానాలు చేసేవాడు. ఇతడు అబ్దుల్ కరీం, ఇబ్రహీం కుతుబ్‌షాల ఆస్థానములో కవిగా ఆశ్రయం పొందాడు.

## ఎలకూచి బాలసరస్వతి

ఎలకూచి బాలసరస్వతి జన్మతః పాలమూరు జిల్లా వాడు కాకపోయినా, కాకలుదీరిన కవిగా ఘనతికెక్కినది మాత్రం పాలమూరు జిల్లాకు చెందిన జటప్రోలు సంస్థానములోనే. నెల్లూరు జిల్లా పొదిలి తాలుకాలోని ఎదవిల్లి అగ్రహారం వీరి జన్మస్థానం. ఇతడు సా.శ. పదునారవ శతాబ్దము చివరను పదునేడు పుర్వార్థమున ఉండినట్లు చారిత్రక ఆధారములున్నవి. వీరు కొంత కాలం విజయనగరంలో గడిపారు. తరువాత తెలంగాణలోని పర్తియాల సంస్థానానికి

చేరుకొని రాజా జూపల్లి వెంకటాద్రి దగ్గర కొంత కాలం పనిచేసి, సురభి ముమ్మడి మల్లానాయుడి కాలంలో జటప్రోలు సంస్థానానికి చేరుకోని వారి కుమారుడైన సురభి మాధవరాయల ఆస్థాన కవిగా పనిచేస్తూ అక్కడే స్థిరపడిపోయాడు. ఎలకూచి బాలసరస్వతి అసలు పేరు "ఎలకూచి వెంకటకృష్ణయ్య". బాల్యంలోనే అసమాన్యమైన ప్రతిభా పాండిత్యం చూపడం వలన వీరికి బాల సరస్వతి అను బిరుదు వచ్చింది. ఆ బిరుదునామమే వీరి వ్యవహార నామంగా స్థిరపడిపోయింది.

## కాకునూరి అప్పకవి

కాకునూరి అప్పకవి తెలుగు లాక్షణిక కవిగా సుప్రసిద్ధుడు. ఇతను మహబూబ్ నగర్ జిల్లా కల్వకుర్తి తాలుకాలోని కాకునూరి అగ్రహారానికి చెందినవాడు. అప్పకవి నన్నయభట్టు రచించిన 'ఆంధ్రశబ్ద చింతామణి ' ఆధారంగా 'ఆంధ్రశబ్దచింతామణి ' అను ఛందో గ్రంథాన్ని రచించాడు. తెలుగుభాషలో లక్షణగ్రంథాలను వాటి రచయితల పేర్లతో పిలిచే రివాజుగా ఈ పుస్తకం తెలుగు సాహితీ లోకంలో ' అప్పకవీయం ' గానే స్థిరపడిపోయింది. ఈ గ్రంథాన్ని అప్పకవి ' సారపాదపం 'అని కూడా అన్నాడు. అప్పకవి పూర్వికులది కాకునూరికి సమీపంలోని ' లేమామిడి ' గ్రామం. వీరి తాత గారి తాత అక్కడే ఉండేవాడు. అప్పకవి తాతముత్తాతలంతా పండితులే. వీరి తాత పెద సోమయ్య పండితుడే కాక శ్రీమంతుడు కూడా. అప్పకవి తండ్రి వెంగన్న గొప్ప వేదపండితుడు. అప్పకవి పల్నాడుసీమలోని కామేపల్లిలో తనమేనమామల ఇంట పెరిగాడు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త కాకునూరి సూర్యనారాయణ మూర్తి వీరి వంశానికి చెందిన వారు. కాకునూరి అప్పకవి మన్మథ నామ సంవత్సరం శ్రావణ బహుళ అష్టమి (1656 ఆగస్టు 3న) నాడు జన్మించినట్లు తానే స్పష్టంగా తన అప్పకవీయంలో పేర్కొన్నాడు.

## మన్నెంకొండ హనుమద్దాసు

మన్నెంకొండ హనుమద్దాసు 19వ శతాబ్దపు తెలుగు వాగ్గేయకారుడు. మహబూబ్‌నగర్ ప్రాంతంలో పాలమూరు తిరుపతిగా ప్రసిద్ధి చెందిన మన్యంకొండ లక్ష్మీనరసింహస్వామిని తన కీర్తనల ద్వారా ప్రశక్తిలోకి తెచ్చాడు. హనుమద్దాసు మన్యంకొండ సమీపంలోని కోటకదిర గ్రామంలో శ్రీముఖ నామ సంవత్సరం శ్రావణ మాసం, కృష్ణాష్టమి రోజు (1814) జన్మించాడు. హనుమద్దాసు, మన్నెంకొండ వెంకయ్య, కృష్ణాంబ దంపతులకు జన్మించాడు.

ఎనిమిది సంతానంలో చివరివాడు హనుమద్దాసు. నిత్యం హరినామ సంకీర్తన చేస్తూ పెరిగిన హనుమద్దాసుకు చదువు అంతగా అబ్బలేదు. కొంతకాలం తర్వాత తత్త్వదర్శనం మీద కోరిక కలిగి కోటకదిర గ్రామంలో నివసిస్తుండే యోగిని మైసూరు లక్ష్మాంబను ఆశ్రయించి తత్త్వార్థ రహస్యాలను తెలుసుకున్నాడు. నిత్యరామనామ జపంతో భజనలోనే గడుపుతుండేవాడు. హనుమద్దాసు ఎక్కడికి వెళ్ళినా ఈయన వెంట ఎల్లప్పుడూ సోదరుడు పాపయ్య ఉండేవాడు. హను మద్దాసు 1874లో మరణించాడు.

## రాకమచర్ల వేంకటదాసు



రాకమచర్ల వేంకటదాసు తెలంగాణ ప్రాంత వాగ్గేయకారుడు. పూర్వం ముచుకుంద మహర్షి అంశ. ఎన్నో భక్తి కీర్తనలను రచించి ప్రచారం చేసాడు. ఈయన రంగారెడ్డి జిల్లా వికారాబాద్ సమీపాన గల రాకమచర్ల కేంద్రంగా ఆశ్రమాన్ని స్థాపించి భక్తి ప్రచారం చేసిన మహానుభావుడు. భక్తి ఉద్యమ కర్త తెలంగాణ తాత్వికుడు, దాదాపు లక్ష కీర్తనలు రాసినట్లుగా ప్రతీతి.

లభ్యమైన దాసుగారి కీర్తనల పుస్తకములో అనేక తప్పులతో ఉన్నందుకు చింతించి ప్రస్తుతం పీఠాన్ని అలంకరించిన గోవిందయ్య గారు చాలా ఆవేదన చెంది సుమారు 800 సంవత్సరాల క్రిందట ముద్రించబడిన పురాతన గ్రంథము లభించినందువలన భక్తుల సహాయ సహకారములతో పునర్ముద్రించిరి.

## వేపూరు హనుమద్దాసు




వేపూరు హనుమద్దాసు (19వ శతాబ్దం) భక్తకవి. ఆయన గ్రామీణ ప్రాంత సంకీర్తన కవి. ఆయన బతుకమ్మ పాటగా రామాయణం రచించాడు. మొత్తానికి రామాయణం ఎంత సనాతనమో అంత నిత్య నూతనంగా ఉంటుంది. ఆసఫ్ జాహీల కాలంలో (1724-1948) మన్నెంకొండ హనుమద్దాసు, రాకమచర్ల వేంకటదాసు, వేపూరు హనుమద్దాసు ఈ కాలంలోని సంకీర్తన త్రిమూర్తులుగా పరిగణించబడతారు. హనుమద్దాసు మహబూబ్‌నగర్ జిల్లా జిల్లా - కల్వకుర్తి తాలూకా వేపూరు గ్రామనివాసి. 'ముతరాసి' కులం, తల్లిదండ్రులు బారమ్మ - అచ్చయ్య... సంజన్న... వెంకట నారాయణలు అన్నతమ్ములు. వీరుగాక ముగ్గురు అప్పజెళ్ళెల్లు. హనుమద్దాసు తాత తిప్పరామన్నకి సంగీతంలో మంచి పరిజ్ఞానం ఉండేది! అదే మన వాడికి అబ్బింది! ఎప్పుడు జూసినా రామనామ గానమే! 'హనుమద్దాసు' రచనలూ, ఆయన గానం ఎంత ప్రసిద్ధాలై పోయాయంటే.. ఆయన 35 ఏటే...ఊళ్లలో చాలామంది హనుమద్దాసు వేషం వేసి...కీర్తనలు అవీ పాడేస్తూ తామే నిజమైన హనుమద్దాసులం అని చెప్పుకునేవారట. అంత ప్రాచుర్యం పొందాడాయన.

## దాశరథి కృష్ణమాచార్య (దాశరథి)




దాశరథిగా పేరు గాంచిన దాశరథి కృష్ణమాచార్య (జూలై 22, 1925 - నవంబర్ 5, 1987) తెలంగాణకు చెందిన కవి, రచయిత. నిజాం ప్రభువును ఎదిరిస్తూ రచనలు చేశాడు. తెలంగాణ విముక్తి కోసం కృషి చేశాడు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అని గర్వంగా ప్రకటించి ఇప్పటి ఉద్యమానికీ ప్రేరణ నందిస్తున్న కవి దాశరథి. పలు సిని మాలకు గేయరచయితగా పని చేశాడు. దాశరథి కృష్ణమాచార్య 1925 జూలై 22 న వరంగల్ జిల్లా చిన్న గూడూరు గ్రామంలో జన్మించాడు. ప్రస్తుతం ఈ గ్రామం మహబూబాబాద్ జిల్లాలో ఉంది. బాల్యం ఖమ్మం జిల్లా మధిరలో గడిచింది. ఉర్దూలో మెట్రిక్యులేషను, భోపాల్ విశ్వవిద్యాలయం నుండి ఇంటర్మీడియెట్, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఇంగ్లీషు సాహిత్యంలో బి.ఎ చదివాడు. సంస్కృతం, ఆంగ్లం, ఉర్దూ భాషల్లో మంచి పండితుడు. చిన్నతనంలోనే పద్యం అల్లటంలో ప్రావీణ్యం సంపాదించాడు. ప్రారంభంలో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగా ఉండి రెండో ప్రపంచయుద్ధం సమయంలో ఆ పార్టీ వైఖరి నచ్చక ఆ పార్టీ నుంచి బయటకు వచ్చి హైదరాబాదు సంస్థానంలో నిజాం అరాచక ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో పాలుపంచుకున్నాడు. ఉపాధ్యాయుడిగా, పంచాయితీ ఇన్‌స్పెక్టరుగా, ఆకాశవాణి ప్రయోక్తగా ఉద్యోగాలు చేసాడు. సాహిత్యంలో దాశరథి అనేక ప్రక్రియల్లో కృషి చేసాడు. కథలు, నాటికలు, సినిమా పాటలు, కవితలు రాసాడు. నిజాం పాలనలో రకరకాల హింసలనుభవిస్తున్న తెలంగాణాను చూసి చలించిపోయాడు. పీడిత ప్రజల గొంతుగా మారి నినదించాడు.

## కాళోజీ నారాయణరావు



ప్రజాకవి రఘువీర్ నారాయణ్ లక్ష్మీకాంత్ శ్రీనివాసరాం రాజా కాళోజీ (సెప్టెంబరు 9, 1914 - నవంబరు 13, 2002) "కాళోజీ నారాయణ రావు లేదా కాళోజీ లేదా కాళన్న"గా సుపరిచితులు. అతను తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమం యొక్క ప్రతిధ్వనిగా కొనియాడబడతాడు. అతను రాజకీయ సాంఘిక చైతన్యాల సమాహారం. కవిత్వం వ్రాసిన ప్రజాకవి. హక్కులడిగిన ప్రజల మనిషి. ఉద్యమం నడిపిన ప్రజావాది. మొత్తంగా తెలంగాణ జీవిత చలనశీలి కాళోజీ. పుట్టుక, చావులు కాకుండా బతుకంతా తెలంగాణకిచ్చిన మహనీయుడు, వైతాళికుడు కాళోజీ. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా అతను తన కలం ఎత్తాడు. అతను స్వాతంత్ర్యసమరయోధుడు, తెలంగాణా ఉద్యమకారుడు. అతను 1992లో భారతదేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్ పొందాడు. అతని జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా చేసి గౌరవించింది. అతను 1914, సెప్టెంబరు 9న (కర్ణాటక) రాష్ట్రం, బీజాపూర్ జిల్లాలోని రట్టిహళ్లి గ్రామంలో జన్మించాడు. అతని తల్లి రమాబాయమ్మ, కన్నడిగుల ఆడపడుచు. తండ్రి కాళోజీ రంగారావు మహారాష్ట్రీయుడు. కాళోజీ తెలుగు, ఉర్దూ, హిందీ, మరాఠీ, కన్నడ, ఇంగ్లీషు భాషల్లో రచయితగా ప్రఖ్యాతి గాంచాడు. రాజకీయ వ్యంగ్య కవిత్వం వ్రాయడంలో కాళోజీ దిట్ట. 'నా గొడవ' పేరిట సమకాలీన సామాజిక సమస్యలపై నిర్మొహమాటంగా, నిక్కచ్చిగా, కటువుగా స్పందిస్తూ పాలకులపై అక్షరాయుధాలను సంధించి ప్రజాకవిగా కీర్తిగడించాడు. తెలంగాణ ప్రజల ఆర్తి, ఆవేదన, ఆగ్రహం అతను గేయాల్లో రూపుకడతాయి. బీజాపూర్ నుంచి వరంగల్ జిల్లాకు తరలివచ్చిన కాళోజీ కుటుంబం మడికొండలో స్థిరపడింది.

## వట్టికోట ఆళ్వారుస్వామి



వట్టికోట ఆళ్వారుస్వామి తెలంగాణ ప్రజాసాహిత్యానికి పాదులు వేసి ప్రాణం పోసినవాడు. ఆయన రచయిత, సేవాశీలి, ఉద్యమకర్త, కమ్యూనిస్టు నేత, ప్రచురణకర్త, పాత్రికేయుడు, ప్రచారకుడు. భాషాసాహిత్యాల దగ్గర్నుంచి పౌరహక్కుల దాకా వట్టికోట అన్ని ఉద్యమాల్లో పాలుపంచుకున్నాడు. తెలుగులో రాజకీయ నవలలకు ఆద్యుడు.

1915 నవంబర్ 1 తేదీన నల్లగొండ జిల్లా నకిరేకల్ సమీపంలోని చెరువు మాదారంలో సింహాద్రమ్మ, రామచంద్రాచార్యులకు జన్మించాడు. తండ్రి చిన్ననాట చనిపోవడంతో సీతారామారావు అనే ఉపాధ్యాయుడికి వండిపెడుతూ విద్యాభ్యాసం, సారస్వతాభ్యాసం చేశాడు. గ్రంథాల యోద్యమంతో మొదలైన ప్రేరణ ఆళ్వారుస్వామిని నిజాం వ్యతిరేకోద్యమం దాకా నడిపించింది. ప్రజల్లో కలిసి ఆయన పనిచేసిన తీరు నిజాంకు కోపం తెప్పించింది. దానితో ఆయన జైలు పాలు అయ్యాడు. వంటపనిలో, ప్రూఫ్ రీడింగ్‌లో, హొటల్ సర్వర్‌గా పనిచేస్తున్నప్పుడు ఆయన పొందిన అనుభవాలు ఆయన ప్రజల మనిషిగా నిలబడేట్టు చేశాయి. నిజాంను గడగడ లాడించిన 'ఆంధ్రమహాసభ' నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా, కమ్యూనిస్టు పార్టీ నాయకుడుగా ప్రజాచైతన్యాన్ని కూడగట్టాడు. వట్టికోట జైలు

జీవితం జైలు లోపల పేరుతో కథల సంపుటిగా వెలువడింది. తెలంగాణ ప్రజాజీవిత నేపథ్యంతో 1952లోప్రజల మనిషి నవల రచించిండు. కనువిప్పు నాటికతోపాటు 14 ఏకాంకికలు రచించాడు.

## మందుముల నరసింగరావు



పాలమూరు జిల్లాకు చెందిన సమరయోధుడు మందుముల నరసింగరావు మార్చి 17, 1896 న ప్రస్తుత రంగారెడ్డి జిల్లా చేవెళ్ళలో జన్మించాడు. తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన నరసింగరావు న్యాయశాస్త్రంలో పట్టభద్రుడయ్యాడు. పర్షియన్ భాషలో కూడా ఇతను గొప్ప పండితుడు, పత్రికా రచయిత గా పేరుపొందాడు. 1921లో ఆంధ్ర జనసంఘాన్ని స్థాపించిన వారిలో ఒకడు. 1927లో న్యాయవాదవృత్తికి స్వస్తి చెప్పి పత్రికారచన, రాజకియాలుచేపట్టారు. 1927లో రయ్యత్ అనే ఉర్దూ వార్తాపత్రిక స్థాపించి సంపాదక బాధ్యతలు చేపట్టాడు. మందుముల సమరరంగంలో కూడా కీలకపాత్ర వహించి 1937లో ఇందూరు (నిజామాబాదు) లో జరిగిన 6వ ఆంధ్రమహాసభకు అధ్యక్షత వహించాడు. 1938–42 కాలంలో నిజాం లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులుగా ఉన్నాడు. 1947లో జాయిన్ ఇండియా ఉద్యమంలో పాల్గొని అరెస్టు అయ్యాడు. ఇవేకాక బాల్యవివాహాల రద్దుకు, వితంతు వివాహాలకు బాగా కృషిచేశాడు. 1952లో కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున హైదరాబాదు శాసనసభకు ఎన్నికయ్యాడు. 1957–62 కాలం లో రాష్ట్ర మంత్రివర్గంలో పనిచేశాడు. నిజాం కాలంలోని దుష్పరి పాలనను వర్ణిస్తూ “50 సంవత్సరాల హైదరాబాదు” గ్రంథాన్ని స్వీయజీవిత చరిత్రగా రచించాడు. మార్చి 12, 1976న మందుముల మరణించాడు.

## సామల సదాశివ



సామల సదాశివ (మే 11, 1928 – ఆగష్టు 7, 2012) కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత. తెలంగాణకు చెందిన తెలుగు, ఉర్దూ రచయిత, హిందుస్తానీ సంగీత పండితుడు. హిందుస్తానీ సంగీతాన్ని తొలిసారిగా తెలుగు పాఠక లోకానికి పరిచయం చేసిన తొలి తెలుగు రచయిత. సదాశివ కొమరంభీం జిల్లా, దహెగావ్ మండలం తెలుగుపల్లెలో 1928, మే 11న జన్మించాడు.

సామల సదాశివ పేరు వినగానే మనకు మలయ మారుతాలు, సంగీత శిఖరాలు, యాది వంటి వ్యాస సంకలనాలు గుర్తుకొస్తాయి. ఇంక అంజద్ రుబాయీలు, ఉర్దూ సాహిత్య చరిత్ర, మౌలానా రూమీ మస్నవీ, ఉర్దూ కవుల కవితా సామగ్రి, మిర్జా గాలిబ్ పుస్తకాలు కూడా గుర్తుకొస్తాయి. మిర్జా గాలిబ్ (జీవితము, రచనలు), ఉర్దూ సాహిత్య చరిత్ర (అనువాదము) వంటి రచనలలో మనకు తెలియని ఎన్నో కొత్త విషయాలు గోచరిస్తాయి. ఆమూలాగ్రం చదివిస్తాయి. సదాశివకు తెలుగు, సంస్కృతం, హిందీ, ఇంగ్లీషు, ఉర్దూ, పార్సీ, మరాఠీ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉంది. ఉర్దూ పత్రిక సియాసత్‌లో సదాశివ వ్యాసాలు అనేక ఏళ్ళుగా ప్రచురించబడ్డాయి.

## కపిలవాయి లింగమూర్తి



కపిలవాయి లింగమూర్తి (మార్చి 31, 1928–నవంబర్ 6, 2018) పాలమూరు జిల్లాకు చెందిన ప్రముఖ కవి, రచయిత, సాహితీ పరిశోధకుడు. పద్య రచనతో ఆయన ప్రస్థానం ఆరంభమైనా కథా రచన, విమర్శ ప్రక్రియతో వెలుగులోకి వచ్చాడు. జానపద సాహిత్యం, పాలమూరు జిల్లా లోని దేవాలయాలపై విస్తృత పరిశోధనలు చేశాడు. 70 కి పైగా పుస్తకాలు రచించాడు. ఈయనకు కవి కేసరి అనే బిరుదు ఉంది. తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత తెలుగు విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేటు అందుకున్న తొలివ్యక్తి కపిలవాయి లింగమూర్తి. 2016లో తెలంగాణ ప్రభుత్వం నుండి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ పురస్కారం అందుకున్నాడు.

## సింగిరెడ్డి నారాయణరెడ్డి



సి.నా.రె. గా పేరొందిన సింగిరెడ్డి నారాయణరెడ్డి (జూలై 29, 1931 – జూన్ 12, 2017) తెలుగు కవి, సాహితీవేత్త. తెలుగు సాహిత్యానికి ఆయన చేసిన ఎనలేని సేవలకు గాను అతనికి 1988లో విశ్వంభర కావ్యానికి ప్రతిష్ఠాత్మకమైన జ్ఞానపీఠ పురస్కారం లభించింది. సినారె రాజ్యసభ సభ్యునిగా పనిచేసాడు. తెలుగు చలన చిత్ర రంగంలో అతను రాసిన పాటలు ఎంతో ప్రసిద్ధి చెందాయి. సి.నారాయణరెడ్డి 1931, జూలై 29 న కరీంనగర్ జిల్లాలోని మారుమూల గ్రామం హనుమాజీపేట్లో జన్మించాడు. తండ్రి మల్లారెడ్డి రైతు. తల్లి బుచ్చమ్మ గృహిణి. నారాయణరెడ్డి ప్రాథమిక విద్య గ్రామంలోని వీధిబడిలో సాగింది. బాల్యంలో హరికథలు, జానపదాలు, జంగం కథల వైపు ఆకర్షితుడయ్యాడు. ఉర్దూ మాధ్యమంలో సిరిసిల్లలో మాధ్యమిక విద్య, కరీంనగర్లో ఉన్నత పాఠశాల విద్య అభ్యసించాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయము నుండి

శేషజీవితమును గడిపాడు. త్యాగరాజాదులకు అతను ఆద్యుడు, పూజ్యుడు. త్యాగరాజు కీర్తన – "ధీరుడౌ రామదాసుని బంధము దీర్చి నది విన్నానురా రామా?" – ఇంకా ప్రహ్లాదవిజయములో "కలియుగ మున వర భద్రాచలమున నెలకొన్న రామచంద్రుని పాదభక్తులకెల్ల వరుదనందగి వెలసిన శ్రీరామదాసు వినుతింతు మదిన్" – అన్నాడు .

తెలుగు సాహిత్యములో పోస్టుగ్రాడ్యుయేట్ డిగ్రీ, డాక్టరేటు డిగ్రీ పొందాడు. ఆరంభంలో సికింద్రాబాదులోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో అధ్యాపకుడిగా చేరి, అటు తర్వాత నిజాం కళాశాలలో అధ్యాపకుడి గా పని చేశాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయములో ఆచార్యునిగా పనిచేస్తూ అనేక ఉన్నత పదవులు, బహుమతులు పొందాడు. విశ్వనాథ సత్యనా రాయణ తరువాత జ్ఞానపీఠ పురస్కారం పొందిన తెలుగు సాహితీ కారుడు అతనే. విశ్వంభర కావ్యానికి ఈ అవార్డు లభించింది.

అతను ప్రధానంగా కవి అయినప్పటికీ ఆ కలం నుంచి పద్య కావ్యాలు, గేయ కావ్యాలు, వచన కవితలు, గద్య కృతులు, చలనచిత్ర గీతాలు, యాత్రా కథనాలు, సంగీత నృత్య రూపకాలు, ముక్తక కావ్యాలు, బుర్ర కథలు, గజళ్ళు, వ్యాసాలు, విమర్శన గ్రంథాలు, అనువాదాలు మొదలైనవి వెలువడ్డాయి. కళాశాల విద్యార్థిగా శోభ పత్రికకు సంపాదకత్వం వహించారు. రోచిస్, సింహేంద్ర పేరుతో కవితలు రచిం చేవాడు. పరిశోధన గ్రంథం ఆధునికాంధ్ర కవిత్వము – సంప్రదా యములు, ప్రయోగములు అత్యంత ప్రామాణిక గ్రంథంగా పేరు పొందింది. సినారె గ్రంథాలు ఇంగ్లీషు, ఫ్రెంచ్, సంస్కృతం, హిందీ, మలయాళం, ఉర్దూ, కన్నడం మొదలైన భాషల్లోకి అనువాద మయ్యాయి. అతన్ను స్వయంగా హిందీ, ఉర్దూ భాషల్లో కవితలల్లారు. అమెరికా, ఇంగ్లండు, ఫ్రాన్స్, రష్యా, జపాన్, కెనడా, ఇటలీ, డెన్మార్క్, థాయ్ ల్యాండ్, సింగపూర్, మలేషియా, మారిషస్, యుగోస్లోవియా, ఆస్ట్రేలియా, గల్ఫ్ దేశాలను సందర్శించారు. 1990 లో యుగోస్లేవియా లోని స్రూగాలో జరిగిన అంతర్జాతీయ కవి సమ్మేళనంలో భారతీయ భాషల ప్రతినిధిగా పాల్గొన్నాడు.

## దాశరథి రంగాచార్య



దాశరథి రంగాచార్యులు 1928, ఆగస్టు 24న మహబూబాబాదు జిల్లా, చిన్నగూడూర్ మండలం, చిన్నగూడూర్‌లో గ్రామం జన్మించారు. ఆయన అన్న కవి, సాయుధ పోరాట యోధుడు దాశరథి కృష్ణమాచార్యు లు. తెలంగాణ సాయుధ పోరాటం లో పాల్గొన్నారు. సాయుధ పోరాట కాలంలో ఉపాధ్యాయునిగా, గ్రంథ పాలకునిగా పనిచేశారు. సాయుధ పోరాటం ముగిసాకా సికిందరాబాద్ పురపాలక కార్పోరేషన్ లో 32 ఏళ్ళు పనిచేసి ఉద్యోగవిరమణ చేశారు.

తెలంగాణాసాయుధ పోరాటం నాటి స్థితిగతులు, ఆ కాలంలోని దారుణమైనబానిస పద్ధతులను దాశరథి రంగాచార్యులు చిల్లర దేవుళ్ళు, మోదుగుపూలు, జనపదం నవలల్లో చిత్రీకరించారు. చిల్లర దేవుళ్లు నవలలో సాయుధపోరాటం ముందు స్థితిగతులు, మోదుగుపూలు నవల లో తెలంగాణ సాయుధ పోరాటకాలం నాటి పరిస్థితులు, అనంతర పరిస్థితులు "జనపదం"లో అక్షరీకరించారు. దాశరథి రంగాచార్యులు రాసిన "చిల్లర దేవుళ్లు" నవల సినిమాగా తీశారు. టి.మాదవరావు దర్శకత్వంలో నిర్మించిన ఈ చిత్రం ఘనవిజయం సాధించింది. పలు భాషలలోకి అనువాదమైంది. రేడియో నాటకంగా ప్రసారమై బహుళ ప్రాచుర్యం పొందింది. తెలంగాణ పోరాట క్రమానికి నవలల రూపం కల్పించడం, తెలంగాణ ప్రాంత చారిత్రిక, సామాజిక, రాజకీయ పరిణామాలకు ప్రతిబింబంగా రచించిన ఆత్మకథ "జీవనయానం" వంటివి సాహిత్యంపై చెరగని ముద్ర వేశాయి. వేదం లిపిబద్ధం కారాదనే నిబంధనలు ఉండగా ఏకంగా తెలుగులోకి అనువదించడం వంటి విప్లవాత్మకమైన పనులు చేపట్టారు. తెలుగులోకి వేదాలను అనువదిం చిన వ్యక్తిగా ఆయన సాహిత్యచరిత్రలో స్థానం సంపాదించుకున్నారు. అనారోగ్యానికి గురై దాశరథి (86) 2015, జూన్ 8న కన్నుమూశారు.

## రామదాసు



భద్రాచల రామదాసుగా ప్రసిద్ధి పొందిన ఇతని అసలు పేరు కంచెర్ల గోపన్న. 1620లో, ఖమ్మం జిల్లా నేల కొండపల్లిలో లింగన్నమూర్తి, కామాంబ దంపతులకు జన్మించాడు. వీరి భార్య కమలమ్మ శ్రీరాముని కొలిచి, కీర్తించి, భక్త రామదాసుగా సుప్రసిద్ధుడైనాడు. భద్రాచల దేవస్థానమునకు, ఇతని జీవిత కథకు అవినాభావ సంబంధము. తెలుగులో కీర్తనలకు ఆద్యుడు. దాశ రథీ శతకము, ఎన్నో రామ సంకీర్త నలు, భద్రాచలం దేవస్థానము – ఇవన్నీ రామదాసు నుండి తెలుగు వారికి సంక్రమించిన పెన్నిధులు. ఇతని గురువు శ్రీ రఘునాథ భట్టాచార్యులు.

భద్రాచల ఆలయనిర్మాణానికి ధనం సేకరించాడు గాని, అది చాల లేదు. జనులు తమ పంటలు పండగానే మరింత విరాళమలిచ్చెదమని, గుడి కట్టే పని ఆపవద్దనీ కోరినారు. అప్పుడు అతను తాను వసూలు చేసిన శిస్తునుండి కొంతసొమ్ము మందిరనిర్మాణ కార్యమునకు వినియోగించెను. కోపించిన నవాబు గోపన్నకు 12 ఏండ్ల చెరసాల శిక్ష విధించాడు. గోల్కొండ కోటలో ఆయన ఉన్న చెరసాలను ఇప్పటికీ చూడ వచ్చును. ఖైదులో నున్న రామదాసు గోడపై సీతారామలక్ష్మణాంజ నేయులను చిత్రంచుకొని, వారిని కీర్తించుచూ, ఆ కరుణా పయోనిధి శ్రీ రాముని కటాక్షమునకు ఆక్రోశించుచూ కాలము గడిపినాడు. రామదాసు యొక్క మార్దవభరిత మైన ఎన్నో ప్రసిద్ధ సంకీర్తనలు ఈ

కాలములోనే వెలువడినాయి. "నన్ను బ్రోవమని చెప్పవే సీతమ్మ తల్లి", "పలుకే బంగారమాయెనా", "అబ్బబ్బో దెబ్బలకునోర్వలేనురా" వంటివి. అతని బాధను వెళ్ళగక్కిన "ఇక్ష్వాకు కులతిలక, ఇకనైన పలుకవే రామచంద్రా", కీర్తన బాగా ప్రసిద్ధి చెందినది- "నీకోసము ఇంతింత ఖర్చు పెట్టాను. ఎవడబ్బ సొమ్మని కులుకుచున్నావు? నీబాబిచ్చాడా? నీ మామిచ్చాడా?" - అని వాపోయి, మరలా - "ఈ దెబ్బలకోర్వలేక తిట్టాను. ఏమీ అనుకోవద్దు. నా బ్రతుకిలాగయ్యింది. నీవే నాకు దిక్కు" - అని వేడుకొన్నాడు. అతను సీతమ్మ వారికి చేయించిన చింతాకు పతకము, లక్ష్మణునకు చేయంచిన హారము, సీతారాముల కళ్యాణమునకు చేయించిన తాళి వంటి ఆభరణాలు ఇప్పటికీ దేవస్థానములోని నగలలో ఉన్నాయి. శ్రీ రాముని సేవలో, సంకీర్తనలో రామదాసు తమ శేష జీవితమును గడిపాడు. త్యాగరాజాదులకు అతను ఆద్యుడు, పూజ్యుడు. త్యాగరాజు కీర్తన - "ధీరుడౌ రామదాసుని బంధము దీర్చినది విన్నాను రా రామా?" - ఇంకా ప్రహ్లాదవిజయములో "కలియుగమున వర భద్రాచలమున నెలకొన్న రామచంద్రుని పాదభక్తులకెల్ల వరుడనందగి వెలసిన శ్రీరామదాసు వినుతింతు మదిన్" - అన్నాడు.

## ACTTA Cultural Night 3rd June 2017





# తెలంగాణ పండుగలు జాతరలు

సెప్టెంబరు, అక్టోబరు నెలలు తెలంగాణ ప్రజలకు పండుగల నెలలు. నెలలలో రెండు పెద్ద పండుగలు జరపబడతాయి. ఈ పండుగలకు కనీసం పదిహేను రోజులు అటు వైపు, ఇటువైపు అంతా పండుగ సంబరాలు, కుటుంబ కోలాహలాలు, కలయకలతో నిండి పోయుంటుంది. ఈ పండుగలలో ఒకటి 'బతుకమ్మ పండుగ', మరియొకటి దసరా (విజయ దశమి). అయితే బతుకమ్మ పండుగ మాత్రం, తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమయిన పండుగ. తెలంగాణ సాంస్కృతిక ప్రతీక.

## బతుకమ్మ

'బతుకమ్మ' పండుగను తెలంగాణా రాష్ట్రంలో ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి నుండి తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారు. ఈ బతుకమ్మ (గౌరి) పండుగ లేదా సద్దుల పండుగ దసరాకి రెండు రోజుల ముందు వస్తుంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారు.

### విశిష్టత

రంగు రంగుల పూలను త్రికోణాకారంలో పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు చరుస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలు అనే పాటలను పాడతారు. బొడ్డెమ్మతో మొదలు ఎంగిలిపువ్వ బతుకమ్మ, సద్దుల బతుకమ్మ.. ఇలా దేని ప్రత్యేకత దానిదే.. తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మలను బావిలో లేదా నీటి ప్రవాహంలో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళలు తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం, తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఈ పండుగ ఎంతో ప్రాచుర్యంలోకి వచ్చిన గత వెయ్యి ఏళ్లుగా బతుకమ్మను ఇక్కడి ప్రజలు తమ ఇంటి దేవతగా పూజిస్తున్నారు. ఎన్నో చరిత్రలు, పురాణాలు మేళవిస్తారు. ఎన్నో చారిత్రక పాటలు పాడుతారు. ఈ పాటలు చాలా వినసొంపుగా ఉంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ. తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉంది. తెలంగాణ నేలపై బతుకమ్మ పండుగను శతాబ్దాలుగా జరుపుకుంటున్నారు. ఈ సాంప్రదాయం ఎలా మొదలైందో చెప్పడానికి ఎన్నో కథలు ప్రచారంలో ఉన్నాయి. నవాబులు, భూస్వాముల పెత్తందారీ తనంలో నలిగిపోతున్న తెలంగాణ గ్రామీణ సమాజంలో మహిళల బతుకులు దుర్భరంగా ఉండేవి. వారి అకృత్యాలకు నలిగిపోయిన వారిని, తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్నవారిని తలచుకొని తోటి మహిళలు విచారించేవారు. వారికి ప్రతీకగా పూలను పేర్చి బతుకవమ్మా లేదా బతుకు అమ్మా అంటూ దీవిస్తూ పాటలు పాడేవారు. "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో" పాటల వెనుక ఉండే మర్మం ఇదే.

ఈ పండుగ వర్షాకాలపు చివరిలో, శీతాకాలపు తొలి రోజులలో వస్తుంది. అప్పటికే వర్షాలతో చెరువులన్నీ మంచి నీటితో నిండి ఉంటాయి. రకరకాల పువ్వులు రంగు రంగులలో ఆరుబయలలో పూసి ఉంటాయి. వీటిలో గునుగు పూలు, తంగేడు పూలు బాగా ఎక్కువగా పూస్తాయి. బంతి, చేమంతి, నంది వర్ధనం లాంటి పూలకు కూడా ఇదే సమయం. సీతాఫలాలు (షిత్పాలా పండ్లు అంటారు) కూడా ఈ సమయంలో ఒక పెద్ద ఆకర్షణ. సీతాఫలాన్ని పేదవాని ఆపిల్ అంటారనేది తెలిసినదే. అలాగే జొన్న పంట కోతకు సిద్ధంగా తలలూపుతూ ఉంటుంది. వీటన్నింటి నేపథ్యంలో తెలంగాణ ఆడపడుచులు ప్రకృతి సౌందర్యాన్ని అద్భుతమయిన రంగురంగుల పువ్వులతో కీర్తిస్తూ బతుకమ్మ పండుగను జరుపుకుంటారు



తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ పాత్ర ఎంతో విశిష్టమైంది. ఉద్యమ సందర్భాల్లో బతుకమ్మతో ఊరేగింపులు చేసిన తెలంగాణ ప్రజలు తమ తమ అస్తిత్వాన్ని సగర్వంగా ప్రకటించుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరుణంలో బతుకమ్మ ఖండాంతరాలు దాటి ప్రాధాన్యత మరింతగా పెరిగిపోయింది.

## బోనాలు

బోనాలు అమ్మవారుని పూజించే హిందువుల పండుగ. ఈ పండుగ ప్రధానంగా హైదరాబాదు, సికింద్రాబాదు, తెలంగాణ, రాయలసీమలోని కొన్ని ప్రాంతాలలో జరుపుకోబడుతుంది. సాధారణంగా జూలై లేక ఆగష్టులో వచ్చు ఆషాఢ మాసంలో ఈ పండుగను జరుపుకుంటారు. పండుగ మొదటి, చివరి రోజులలో ఎల్లమ్మ దేవికి ప్రత్యేక పూజలు చేస్తారు.

భోజనం అని అర్థం కలిగిన బోనం దేవికి సమర్పించే నైవేద్యం. మహిళలు వండిన అన్నంతో పాటు పాలు, పెరుగు, బెల్లం, కొన్నిసార్లు ఉల్లిపాయలతో కూడిన బోనాన్ని మట్టి లేక రాగి కుండలలో తమ తల పై పెట్టుకుని, డప్పుగాళ్ళు, ఆటగాళ్ళు తోడ్కొని రాగా దేవి గుడికి వెళ్తారు. మహిళలు తీసుకెళ్ళే ఈ బోనాల కుండలను చిన్న వేప రెమ్మలతో, పసుపు, కుంకుమ లేక కడి (తెల్ల ముగ్గు) తో అలంకరించి, దానిపై ఒక దీపం ఉంచడం కద్దు. మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మ, డొక్కాలమ్మ, అంకాలమ్మ, పోలేరమ్మ, మారెమ్మ మున్నగు పేర్లు కల ఈ దేవి గుళ్ళను దేదీప్యమానంగా అలంకరిస్తారు.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత బోనాలను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారు.

## మేడారం జాతర

భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే దేవతలను గౌరవించే గిరిజన పండుగ సమ్మక్క సరలమ్మ జాతర లేదా మేడారం జాతర. ములుగు జిల్లాలోని తాడ్వాయి వై మండలంలోని మేడారంలో జాతర ప్రారంభమవుతుంది. ఇది అన్యాయమైన చట్టానికి వ్యతిరేకంగా పాలించిన పాలకులతో తల్లి మరియు కుమార్తె సమ్మక్క మరియు సారలమ్మల పోరాటాన్ని జ్ఞాపకం చేస్తుంది. కుంభమేళా తరువాత, మేడారం జాతర దేశంలో అత్యధిక సంఖ్యలో భక్తులను ఆకర్షిస్తుందని నమ్ముతారు. 2012 లో 10 మిలియన్ల మంది ప్రజలు సందర్శించినారు అని ఒక అంచనా. గిరిజనుల దేవతలు వారిని సందర్శిస్తారని నమ్ముతున్న సమయంలో మేడారంలో దీనిని జరుపుకుంటారు. ములుగులో మిగిలి ఉన్న అతిపెద్ద ఫారెస్ట్ బెల్ట్, దండకారన్యలో భాగమైన ఏటూర్ నాగారం వన్యప్రాణుల అభయారణ్యంలో మరం ఒక మారుమూల ప్రదేశం. సమ్మక్క యొక్క అద్భుత శక్తుల గురించి అనేక ఇతిహాసాలు ఉన్నాయి. ఒక గిరిజన కథ ప్రకారం, సుమారు 6-7 శతాబ్దాల క్రితం, అంటే 13 వ శతాబ్దంలో, వేట కోసం వెళ్ళిన కొందరు గిరిజన నాయకులు పులుల మధ్య అపారమైన కాంతిని వెదజల్లుతున్న కొత్తగా పుట్టిన అమ్మాయిని (సమ్మక్క) కనుగొన్నారు. ఆమెను వారి నివాసానికి తీసుకెళ్లారు. తెగ అధిపతి ఆమెను దత్తత తీసుకొని చీఫ్ టైన్ గా పెరిగారు (తరువాత ఆమె ఈ ప్రాంత గిరిజనుల రక్షకురాలిగా మారింది) ఆమె కాకిటియన్ యొక్క భూస్వామ్య గిరిజన చీఫ్ పగిదిద్ద రాజును వివాహం చేసుకుంది (వీరు వరంగల్ సిటీ నుండి ఆంధ్రా దేశాన్ని పాలించారు క్రీ.శ 1000 - క్రీ.శ 1380) .ఆమెకు వరుసగా 2 కుమార్తెలు మరియు ఒక కుమారుడు సారాక్క, నాగులమ్మ మరియు జంపన్న ఉన్నారు.

### జంపన్న వాగు

జంపన్న వాగు గోదావరి నదికి ఉపనది. చరిత్ర ప్రకారం, జంపన్న గిరిజన యోధుడు మరియు గిరిజన దేవత సమ్మక్క కుమారుడు. ఆ ప్రవాహంలో కాకటియన్ ఆర్మీకి వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో అతను మరణించడంతో జంపన్న వాగు తన పేరును తీసుకున్నాడు. జంపన్న వాగు ఇప్పటికీ జంపన్న రక్తంతో గుర్తించబడిన ఎరుపు రంగులో ఉంది (శాస్త్రీయంగా నీటి ఎరుపు రంగు నేల కూర్పుకు



ఆపాదించబడింది). జంపన్న వాగు యొక్క ఎర్రటి నీటిలో పవిత్రంగా ముంచడం వారిని రక్షించే వారి దేవతల త్యాగాన్ని గుర్తు చేస్తుందని మరియు వారి ఆత్మలలో ధైర్యాన్ని ప్రేరేపిస్తుందని గిరిజనులు నమ్ముతారు. జంపన్న వాగు వంతెన అని పిలువబడే జంపన్న వాగు పైన నిర్మించిన వంతెన ఉంది.



## సదర్ పండగ

సదర్ పండగ హైదరాబాద్ మహానగరంలో జరిగే ప్రధాన ఉత్సవాల్లో ఒకటి. ఈ పండగను నగరంలోని యాదవ కులస్తులు మాత్రమే జరుపుకుంటారు. దీపావళి ఉత్సవాల్లో భాగంగా, దీపావళి ముగిసిన రెండో రోజున అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. దీనిని దున్నపోతుల ఉత్సవంగా కూడా వ్యవహరిస్తారు. 'సదర్' అంటే హైదరాబాదీ వ్యవహారికం ప్రకారం 'ప్రధానమైనది' అని అర్థం. యాదవ కులస్తులు ఒక ప్రత్యేకమైన ప్రధాన ఉత్సవంగా ఈ సదర్‌ను నిర్వహించుకుంటారు. అలంకరించిన దున్నపోతులతో యువకులు కుస్తీ పట్టడం ఈ ఉత్సవ ప్రత్యేక విశేషం.

హైదరాబాద్‌లో తప్ప సదర్ పండగ దేశంలో మరే ఇతర ప్రాంతాల్లో జరగదు. తమ జీవనాధారమైన మేకలు, గొర్రెలు, ఆవులు, గేదెలను కూడా వేడుకలు జరిగే ప్రాంతాలకు తీసుకువస్తారు. నగరంలోని కాచిగూడ, నారాయణగూడ, ఖైరతా బాద్, సైదాబాద్, బోయిన్‌పల్లి, ఈస్ట్‌మారెడ్ పల్లి, చప్పల్‌బజార్, మధురాపూర్, పాతబస్తీ తదితర మరికొన్ని ప్రాంతాల్లో ఈ ఉత్సవాలు జరుగుతాయి. ఇప్పటి వరకూ నారాయణగూడలో జరిగే ఉత్సవాలు నగర దృష్టిని ఆకర్శించే స్థాయిలో సాగుతున్నాయి. యాదవ కులస్తులు ఎక్కువగా ఉండే మున్సిపల్ డివిజన్లు, కాలనీలు, అపార్టుమెంట్ల ప్రాంగణాల్లో ఎక్కువ జరుగుతున్నాయి. రియల్ ఎస్టేట్ ప్రభావం నేపథ్యంలో 2009 నుండి ఈ ఉత్సవాలు కొత్త పుంతలను తొక్కాయి. ఇందుకోసం ఉత్తర భారతదేశం లోని పంజాబ్, హర్యానాల నుంచి భారీ శరీరం కలిగిన దున్నపోతులను నగరానికి తీసుకువస్తారు. సదర్ పండగను దృష్టిలో పెట్టుకొని దున్నపోతులను పెంచుతారు. అవి దృఢంగా ఉండడంకోసం కొన్ని నెలలపాటు వాటికి పోషక విలువలు కలిగిన తవుడు, దాన, గానుగ, పచ్చగడ్డి, కుడితి వంటివి పెడుతారు. పండగకు వారం ముందుగానే అలంకరణ ప్రారంభిస్తారు. దున్నపోతు శరీరంపై ఉన్న వెంట్రుకలను తొలగించి నల్లగా నిగనిగలాడేలా తయారు చేస్తారు. అందుకు వెన్న లేదా పెరుగు ఉపయోగిస్తారు. కొమ్ములను రంగురంగుల రిబ్బన్లతో చుడతారు. నెమలి ఈకలను అమర్చుతారు. అలంకరించిన తరువాత సుగంధ ద్రవ్యాలను చల్లుతారు.

పండగకోసం అలంకరించిన దున్నపోతులతో యువకులు కుస్తీ పడతారు. ముక్కుతాడును చేతబట్టు కొని అదుపు చేస్తారు. ఈ క్రమంలో దున్నపోతు తన ముందరి కాళ్లను పెకెత్తి యువకుడిపైకి ఉరికి వస్తుంది. అయితే భారీ శరీరం కావడం వలన అది తప్పించుకుపోయే అవకాశం ఉండదు. కొన్నింటిని సుతారంగా గంగిరెద్దులా ఆడించే ప్రయత్నం చేస్తారు. ఎంపిక చేసిన ఆవరణలో గానీ, ఖాళీ ప్రదేశంలో గానీ, బస్తీల్లో గానీ ఈ వేడుకలను నిర్వహిస్తారు. యువకులు, మహిళలు, విద్యార్థులు అంతా ఈ ఉత్సవాలను చూసేందుకు అమిత ఆసక్తిని కనబరుస్తారు. యువకులు తీన్మార్ డాన్స్‌లతో హోరెత్తిస్తారు.



## తెలంగాణ జాతరలు

తెలంగాణ రాష్ట్రం లోని జాతరలన్నీ జానపదుల జీవన విధానానికి, విశ్వాసాలకు, ధార్మిక జీవనానికి అద్దం పడుతాయి. తెలంగాణలోని పల్లెపల్లెలో జాతరలు జరుగుతుంటాయి. వాటిలో కొన్ని మాత్రమే ప్రముఖంగా కనిపిస్తాయి.

1. **సమ్మక్క సారలమ్మజాతర:** ములుగు జిల్లా, తాడ్వాయి మండలం, మేడారంలో జరిగే జాతర.

2. **నాగోబా జాతర:** ఆదిలాబాద్ జిల్లా, ఇంద్రవల్లి మండలం, కేస్లాపూర్ గ్రామంలోని గోండు గిరిజన తెగవారు జరుపుకునే జాతర.

3. **గొల్లగట్టు జాతర:** సూర్యాపేట జిల్లా, దురజ్‌పల్లి గ్రామంలో పాలశెర్లయ్య గట్టు మీద జరిగే జాతర.

4. **కొండగట్టు జాతర:** జగిత్యాల జిల్లా, మాల్యాల మండలం, ముత్యంపేట గ్రామ సమీపంలో ఉన్న అంజనేయస్వామి దేవాలయంలో జరిగే జాతర.

5. **కొమురవెల్లి మల్లన్న జాతర:** సిద్ధిపేట జిల్లా, కొమురవెల్లి గ్రామంలో శివరాత్రి రోజున మల్లికార్జునస్వామికి జరిగే జాతర.

6. **ఏడుపాయల జాతర:** మెదక్ జిల్లా, నాగసాన్‌పల్లి గ్రామం లోని మంజీరానది దగ్గర శివరాత్రి రోజున జరిగే జాతర.

7. **గంగమ్మ జాతర:** సూర్యాపేట జిల్లా, నూతనకల్లు మండ లం, చిక్కమల్ల గ్రామంలో ఉగాది రోజున జరిగే జాతర.



**8. మల్లూర్ జాతర:** ములుగు జిల్లా, మంగపేట మండలం, మల్లూర్ లో జరిగే జాతర.

**9. వేలాల జాతర:** మంచిర్యాల జిల్లా, చెన్నూర్ మండలం, వెలాల్ గ్రామంలో శివరాత్రి రోజున జరిగే జాతర.

**10. అయినవోలు జాతర:** వరంగల్ (పట్టణ) జిల్లా, ఐనవోలులో జరిగే జాతర.

**11. కొరివి జాతర:** మహబూబాబాదు జిల్లా, కొరివి శ్రీ వీరభద్రస్వామికి జరిగే జాతర.

**12. నల్లగొండ జాతర:** జగిత్యాల జిల్లా, కొడిమ్యాల మండలం, నల్లగొండ గ్రామంలో నరసింహస్వామికి జరిగే జాతర.

**13. తుల్జాభవాని జాతర:** నల్లగొండ జిల్లా, చందంపేట మండలం పెద్దమునిగల్ గ్రామంలో జరిగే జాతర.

**14. గద్వాల్ జాతర:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కోటలో ఉన్న శ్రీ చెన్నకేశవస్వామికి జరిగే జాతర.

**15. మల్దకల్ జాతర:** జోగులాంబ గద్వాల జిల్లా, మల్దకల్ లో తిమ్మప్ప శ్రీవేంకటేశ్వరస్వామికి జరిగే జాతర.

**16. చేవెళ్ళ జాతర:** రంగారెడ్డి జిల్లా, చేవెళ్ళలోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామికి జరిగే జాతర.

**17. జోగినాథుని జాతర:** మెదక్ జిల్లా, జోగిపేటలోని కొండపై జోడులింగాలుగా వెలసిన జోగినాథునికి జరిగే జాతర.

**18. కేతకి సంగమేశ్వరస్వామి జాతర:** సంగారెడ్డి జిల్లా, ఝురాసంగం గ్రామంలో శ్రీకేతకి సంగంమేశ్వరస్వామి ఆలయంలో నల్లగొండ నరసింహస్వామికి జరిగే జాతర.

**19. సింగరాయ జాతర:** సిద్ధిపేట జిల్లా, కోహెడ మండలంలోని కూరేళ్ళలో లక్ష్మీనరసింహస్వామికి జరిగే జాతర.

**20. తేగడ జాతర:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం, తేగడ గ్రామంలో భద్రకాళి, వీరభద్రుల కళ్యాణోత్సవంలో జరిగే జాతర.

**21. బుర్నూరు జాతర:** ఆదిలాబాద్ జిల్లా, ఉట్నూరు తాలూకా లోని బుర్నూరు ప్రాంతంలో జరిగే జాతర.

**22. మన్యంకొండ జాతర:-** మహబూబ్ నగర్ జిల్లా, మన్యంకొండలోని శ్రీవేంకటేశ్వరస్వామికి జరిగే జాతర.

**23. గంగాపురం జాతర:** మహబూబ్ నగర్ జిల్లా, జడ్చర్ల సమీపంలోని గంగాపురంలోని చెన్నకేశవాలయంలో జరిగే జాతర.

**24. కురుమూర్తి జాతర:** మహబూబ్ నగర్ జిల్లా, కురుమూర్తి గ్రామంలోని శ్రీవేంకటేశ్వరస్వామికి జరిగే జాతర.

**25. సిరసనగండ్ల జాతర:** నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలంలోని చారకొండ వద్ద సిరసనగండ్లలో జరిగే జాతర.

**26. సలేశ్వరం జాతర:** నాగర్ కర్నూల్ జిల్లా, లింగాల మండలం అప్పాయిపల్లిలోని సలేశ్వరస్వామికి జరిగే జాతర.

**27. కోటంచ జాతర:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా, రేగొండ మండలంలోని కొడవతంచ గ్రామంలో లక్ష్మీనరసింహస్వామికి జరిగే జాతర.

**28. కూడెల్లి జాతర:** సిద్దిపేట జిల్లా, దుబ్బాక మండలం, కూడవెల్లి గ్రామంలో రామలింగేశ్వరస్వామికి జరిగే జాతర.



**29. పుల్లూరు జాతర:** సిద్దిపేట జిల్లా, పుల్లూరు గ్రామంలో త్రికూటేశ్వరస్వామికి జరిగే జాతర.



**30. దుద్దెడ జాత:** సిద్దిపేట జిల్లా, కొండపాక మండలంలోని దుద్దెడలో శంభుదేవుడికి జరిగే జాతర.

**31. భేతాళ జాతర:** మెదక్ జిల్లా, ఆళ్ళదుర్గ మండలంలో జరిగే భేతాళ జాతర.

**32. చెర్వుగట్టు జాతర:** నల్గొండ జిల్లా, నార్కట్‌పల్లి మండలం లోని యెల్లారెడ్డిగూడలో శ్రీ జడల రామలింగేశ్వరస్వామికి జరిగే జాతర.

**33. మేళ్లచెరువు జాతర:** సూర్యాపేట జిల్లా, హుజూర్‌నగర్ తాలూకాలోని మేళ్లచెరువు గ్రామంలో శంభులింగేశ్వరస్వామికి జరిగే జాతర.



**34. అడవి దేవునిపల్లి జాత:** నల్లగొండ జిల్లా, దామరచర్ల మండలంలోని అడవిదేవులపల్లి గ్రామంలో కనకదుర్గమ్మకి జరిగే జాతర.

**35. కార్నేపల్లి జాతర:** భూపాలపల్లి జిల్లా, ములుగు కార్నేపల్లి గ్రామంలోని నంద్రగూడెంలో జరిగే జాతర.

**36. భూపతి జాతర:** భూపాలపల్లి జిల్లా, భూపతిపురంలో కోయల కొండసారలమ్మకు జరిగే జాతర.

**37. మునీశ్వరుల జాతర:** యాదాద్రి - భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలో జరిగే జాతర.

**38. శంభులింగేశ్వరస్వామి జాతర:** నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండలంలోని చిత్తలూరు గ్రామంలో మూసీ నది ఒడ్డున శంభులింగేశ్వరస్వామికి జరిగే జాతర.

**39. అర్వపల్లి జాతర:** సూర్యాపేట జిల్లా, జాజిరెడ్డిగూడెం మండలంలోని అర్వపల్లి గ్రామంలో లక్ష్మీనరసింహస్వామికి జరిగే జాతర.



# తెలంగాణ రుచులు



తెలంగాణ వంటకాలు అనేవి తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రత్యేకమైన ఆహార సంస్కృతి. దక్కన్ పీఠభూమిపై ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ వరి, చిరుధాన్యం, రోటి ఆధారిత వంటకాలు ఉంటాయి.

తెలంగాణ రాష్ట్రంలో అనేక రకాల వంటకాలు ఉన్నాయి. తెలంగాణ గ్రామాల్లోని ప్రజలు ఇప్పటికీ వంటలో సాంప్రదాయ పద్ధతులనే ఉపయోగిస్తున్నారు. ఇందులో కట్టెల పొయ్యి, గ్యాస్ పొయ్యి వంటకాలు ఉన్నాయి.

## ముఖ్య ఆహారం

తెలంగాణలో వరిబియ్యం ముఖ్యమైన ఆహారం. జొన్న నుండి తయారుచేసిన రోటి, సర్వపిండిలను కూడా ఆహారంగా తీసుకుంటారు. చింతపండుతో చేసిన పచ్చి పులుసు తెలంగాణ ప్రత్యేకత. కోడి, మేక, చేపల పులుసు, వేపుడు మాంసాహారం ముఖ్య వంటకాలు. ఇవేకాకుండా అనేక రకాల కూరగాయల వంటకాలు కూడా ఉన్నాయి

తెలంగాణలోని వంటకాలు వారి స్వంత రుచి ప్రకారం తయారు కాబడుతున్నాయి. దసరా, సంక్రాంతి వంటి పండుగలలో బియ్యపు పిండితో చేసిన అత్యంత ప్రజాదరణ పొందిన సకినాలు, గరిజెలు, చేబిళ్ళలు, మురుకులు చాలా రుచికరమైనవిగా ఉంటాయి.

తెలంగాణలోస్థానికంగా దొరికే అనేక పదార్థాలు ఇక్కడి వంటకాల్లో ప్రధానమైనవిగా ఉంటాయి. టమాటాలు, వంకాయలు, చేదు పొట్లకాయలు, పప్పులు, చింతపండు వంటి తాజా కూరగాయలు శాఖాహార వంటకాల్లో పెద్ద పాత్ర పోషిస్తాయి. వంటలలో కోడిమాంసం కంటే మేక, గొర్రెపిల్ల ఆధారిత, చేపల వంటకాలకు అధిక ప్రాధాన్యత ఉంటుంది.

## శాఖాహార భోజనం

తెలంగాణలోని అనేక ప్రాంతాలలో చింతపండు, ఎర్ర మిరపకాయలు (కొర్రైవికారం), ఇంగువ ప్రధానంగా తెలంగాణ వంటలో ఉపయోగిస్తారు. పుంటికూర (గోంగూర) అనేది కూరలు, పచ్చళ్ళలో విస్తృతంగా ఉపయోగించే ఒక ప్రధానమైన ఆకుకూర.

-సర్వప్ప, మసాలా పాన్ కేక్, ప్రధానమైన అల్పాహారం, దీనిని బియ్యం పిండి, శనిగపప్పు, అల్లం, వెల్లుల్లి, నువ్వుల గింజలు, కరివేపాకు, మపచ్చి మిరపకాయలతో తయారు చేస్తారు.

-పుంటికూర శనిగపప్పు: 'గోంగూర ఘోష్ట్'కి శాకాహార ప్రత్యామ్నాయం, శనగపప్పుని సుగంధ ద్రవ్యాలలో వండుతారు. ఆవాలు, కరివేపాకులతో పోపు చేస్తారు.

-**బచ్చలి కూర:** చింతపండు పేస్ట్‌తో వండిన చిక్కటి పాలకూర కూర

-పప్పుచారు

-అనకాయ కూర

-ఆలుగడ్డ కుర్మా

-దోసకాయ - దోసకాయ తొక్కు

-బగారా అన్నం







-కట్టుచారు
-చోర్ద్రా

## రుచికరమైన వంటకాలు

-హైదరాబాదీ బిర్యానీ
-హైదరాబాదీ హలీమ్
-సజ్జ రోటి
-మక్కా రోటి
-సర్వ పిండి
-ఉపుడు పిండి
-కుడుములు
-గైల్ పాలారం
-ఒడపా
-ప్యాలాలు
-మురుకులు
-సాభూధన ఉప్మా
-అంటు పులుసు (బజ్జీ)- (కూరగాయలతో పులుసు)
-కదంబం
-మక్క గూడలు
-బొబ్బర్ల గూడాలు
-సల్ల చారు
-పచ్చిపులుసు
-చల్ల చారు – మజ్జిగను చల్లబరచడం ద్వారా తయారుచేసిన వంటకం
-అటుకులు – పోహా
-మొక్కజొన్న గారెలు
-పొంగనల్లు
-ఉల్లిపాయ చట్నీతో సజ్జ కుడుములు
-సకినాలు – బియ్యం పిండి చిరుతిండి
-గరిజే – పప్పుతో చక్కెర లేదా బెల్లం కలయికతో



నిండిన తీపి
-సాధులు– వరి రకాలు, ప్రధానంగా సద్దుల బతుకమ్మ పండుగ కోసం వండిన వివిధ రుచులు ఈ క్రింది విధంగా ఉన్నాయి– నువ్వులు (నువ్వులు), వేరుశెనగ (పాలీలు), బెంగాల్ గ్రామ్ (పుట్నాలు), కొబ్బరి (కోబారి), తారమిండ్ (చింతపండు పులుసు), నిమ్మకాయ (నిమకాయ), మామిడి (మామిడికాయ), పెరుగు (పెరుగు)
-పాశం (తీపి) – 2 విధాలుగా చేయబడుతుందిబీ ఒకటి బెల్లం-పాలు, మరొకటి పిండితో తయారు చేసినవి
-గుడాల్లు – వివిధ బీన్స్, బ్లాకీ బీన్స్, మొక్కజొన్నలు, శనిగలు, మొలకలు, కొంత మసాల, ఉల్లిపాయలతో తయారుచేయబడింది
-కల్లెగూర ( కల్లెగలపుల కూర) – సంక్రాంతి పండుగ సమయంలో సాధారణంగా తయారుచేసే కూరగాయల కూర
– దాల్చా – పప్పు ఆధారిత వంటకం
– ఖుబానీ కా మీఠా – తీపి పదార్థం

## పచ్చళ్ళు

-రోటీ తొక్కులు – కూరగాయలను సెమీ ఫ్రై చేసి, స్టోన్ గ్రైండర్ టూల్స్‌పై లేదా దానికి తద్కా కలిపి మిక్సీలో రుబ్బుతారు
-మామిడికాయ తొక్కు (అల్లం, ఆవ)
-చింతకాయ తొక్కు
-మునగాకు తొక్కు
-ఉసిరికాయ తొక్కు
-మీరం (రుచి కోసం పొడి మిరపకాయ)

## మాంసాహారం

-ఊరు కోడి పులుసు: తెలంగాణ ప్రత్యేక రుచికరమైన దేశీయ చికెన్ కర్రీ
-గోలిచ్చిన మాంసం: మసాలా మటన్ ఫ్రై
-అంకాపూర్ చికెన్: దేశీయ కోడి కూర (నిజామాబాద్ జిల్లాలోని ఒక గ్రామం పేరు పెట్టబడింది)
-బోటి కూర
-కాళ్ళ కూర (పాయ)
-మటన్ కూర
-మటన్ ఖీమా ముత్తీలు
-దోసకాయ మటన్
-మేక తలకాయ కూర
-మేక లివర్ ఫ్రై
-చింతచిగురు మాంసం




# జానపద కళలు కళాకారులు

తెలంగాణ రాష్ట్రంలో అనేక రకాల జానపద కళాకారులు ఉన్నారు. వీరు తమ కళలనే కులవృత్తులుగా చేసుకొని వాటి ద్వారా జీవనం సాగిస్తున్నారు.

## యక్షగానం

యక్షగానం క్రీ.శ. 13వ శతాబ్దం నాటికే ఎంతో వైభవాన్ని సంతరించుకుంది. పాల్కురికి సోమనాథుడు రచించిన పండితారాధ్య చరిత్రలోని పర్వత ప్రకరణలో యక్ష గానం గురించి ఉంది. ఇందులో 'నా దట గంధర్వ యక్ష విద్యాధరాదులై పాడెదు, నాడెదు వార'ని వివరించాడు.

ఈ కళారూపం 'కురవంజి' లేదా 'కొరవంజి' అనుసరణ వచ్చిందని సాహిత్య చరిత్రకారుల అభిప్రాయం. యక్షగానం మొట్టమొదట గానరూపం లో ఉండి క్రమ



క్రమంగా సంవాదరూపాన్ని సంతరించుకుంది.

తెలుగులో రాసిన తొలి యక్షగానం ప్రోలుగంటి చెన్నశౌరి రచించిన 'సౌభరిచరిత్రం'. సౌభరిచరిత్రం లభించని కారణంగా ఈ కళారూపంలో మొట్టమొదటగా కందుకూరి రుద్రకవి రచించిన సుగ్రీవ విజయాన్ని తొలి తెలుగు యక్షగానంగా పేర్కొన్నారు.

జక్కుల జాతివారు గానం చేసే కళనే 'యక్షగానం' అంటారు. సీతాకల్యాణం, ఉషాపరిణయం వంటి పౌరాణిక గాథలు యక్షగానంలో కని పిస్తాయి. పురాణేతిహాసాల్లో ఒక ప్రసిద్ధ మైన కథను నృత్యసంగీతంలో వినికిడి చేయడం యక్షగాన శైలి.

ఈ కళ పుట్టిల్లు కర్ణాటక. అయిన ప్పటికీ తెలంగాణ, ఆంధ్రలో కూడా దీనికి ఆదరణ

ఉన్నది. తెలంగాణలో ధర్మపురి శేషాచల కవి, యాముజాల శేషాచల కవి, మద్దమ కవి మొదలైన వారు యక్షగానంలో తమ సేవలను అందించారు.

యక్షగానాన్ని తెలంగాణ ప్రజలు 'వీధిభాగోతం' అని పిలుస్తారు. తిరునగరి రామాంజనేయులు పోలీసు చర్య తర్వాత ఒక వీధి భాగవతాన్ని రాశారు. తెలంగాణ యక్షగాన పితామహుడుగా ప్రసిద్ధి చెందిన కవి 'చెర్విరాల భాగయ్య'. ఈయన రచనల్లో ముఖ్యమైనవి కనకతార, కాంతామతి చరిత్ర, అల్లిరాణి, రంభరంపాల, మాయాసుభద్ర మొదలైనవి. సుద్దాల హనుమంతు, సుద్దాల అశోక్‌తేజ రచించిన యక్షగానం 'వీర తెలంగాణ'. యక్షగాన సాహిత్యంపై మొదటిసారి పరిశోధన చేసిన వాళ్లలో డా. ఎస్వీ జోగారావు ముఖ్యులు.

## చిందు యక్షగానం



చిందు అనే కులం వారు ప్రదర్శించేది చిందు యక్షగానం. చిందు అంటే అడుగు. అడుగులు వేసే పద్ధతిలో ప్రత్యేక వైవిధ్యం గల యక్ష గానమే చిందు యక్షగానం. చిందు యక్షగానంలో సామాన్యంగా ఎల్లమ్మ చరిత్ర, లవకుశ, విప్రనారాయణ చరిత్రలను చెబుతారు. దీనిలో ఎల్లమ్మ పాత్ర ధరించి ఆ పాత్రకు వన్నెతెచ్చిన కళాకారిణి చిందు ఎల్లమ్మ.

## గొంధళి



గొంధళి అని పిలుస్తున్న జానపద కళా పూర్వరూపం కుండలి. కుండలి అంటే కుండల ఆకారంలో గుండ్రంగా వేదిక మధ్య తిరుగుతూ ప్రదర్శించే కళ.

సాహిత్య గ్రంథాల్లో గొంధళి శాస్త్రీయ నృత్య రూపకంగా కాకుండా దేశీ నృత్య ప్రదర్శన కళగా ఆదరించబడిన జానపద కళ. దేశీయ కళలను మొట్టమొదట ప్రస్తావించినది హాలుని 'గాథాసప్తశతి'.

నన్నయ 'ఆంధ్రమహాభారతం' మొదలు ప్రధాన తెలుగు సాహిత్య కళగా అభివర్ణించారు. మహబూబ్‌నగర్ జిల్లా అమ్రాబాద్ మండలంలో గొంధళి కళాకారులు ఉన్నారు.

ఈ గొంధళిని కుండలినా పుష్పగంది అనే సుందరి ప్రదర్శించిందని చాలామంది కవులు తెలిపారు. కానీ పాల్కురికి కాకతీయుల కాలంలో పురుషులు ప్రదర్శించారని తన బసవపురాణంలో పేర్కొన్నాడు.

గొందెల నర్సింహారావు బృందం తుల్జాభవాని కథలో పాత్రలను అభినయించారు. అయితే తుల్జాభవాని కథ శివాజీ దండయాత్ర సమయంలో మహారాష్ట్ర నుంచి తెలంగాణకు విస్తరించింది.

## ఒగ్గుకథ



ఒగ్గు అనే వాయిద్యంతో కథ చెప్పే కళారూపమే 'ఒగ్గుకథ' ఈ ఒగ్గుకథ జాతీయ స్థాయిలో తెలంగాణ ప్రాంతానికి గుర్తింపు తెచ్చిన కళారూపం.

ఒగ్గు అనే వాయిద్యం శివుడి ఢమరుకాన్ని పోలి ఉంటుంది. కురుమ కులానికి చెందిన పురోహితులైన వీరశైవారాధకులు ప్రదర్శించిన కళారూపమే ఈ ఒగ్గుకథ. ఒగ్గుకథను చెప్పేవారు దీక్ష తీసుకుంటారు. దీక్ష అంటే శివుని శరణువేడుట.

కురు కులానికి చెందినవారు దీన్ని ప్రదర్శిస్తారు. 'ఒగ్గు' అంటే త్రినేత్రుడైన శివుడిని ప్రార్థించడం. వీరశైవారాధకుల్లో పురోహితులైన వారు శైవ దీక్ష తీసుకుంటారు. ఒగ్గు దీక్ష తీసుకున్నవారు మల్లన్న, వీరన్న కథలను వల్లె వేస్తారు. ఇవే కాకుండా ఎల్లమ్మ కథ, శివకుమా రుని కథ, బల్లూరి కొండయ్య కథ, మాంధాత కథ మొదలైనవి చెబుతారు.

తెలంగాణ ప్రాంతంలో 'గొల్లసుద్దులు' అత్యంత ప్రచారంలో ఉన్న ఒగ్గుకథలు. కోయ తెగలోని చందా వంశస్థులు తెలంగాణలో మేడారం రాజ్యం కోసం పోరాడిన వీర వనిత సమ్మక్క కథ చెబుతారు.

## శారద కథలు



శారద కథ కేవలం వృత్తిగాయకులు పాడే గానక కళారూపం. వీటిని వీరముష్టులు, జంగాల వారు పాడుకుంటారు. వీరు వాయించే తంబూరు పేరు 'శారద' కాబట్టి దీనిని 'శారదకళ' అంటారు. వీరిని 'శారదకాండ్రు' అంటారు. శారదకాండ్రు అనే జానపద కళాకారులు కేవలం తెలంగాణాలోనే కనిపిస్తారు. వీరు ఎక్కువగా వరంగల్ ప్రాంతంలో ఉన్నారు. బుర్రకథ వాయిద్యకారులు, శారద కథకులకు మధ్య పెద్ద వ్యత్యాసమేమీ కనిపించదు. బుర్రకథకుల మాదిరిగానే వీరు కూడా దక్కీలను ఉపయోగిస్తారు. వీరు ఉపయోగించే తంబురాను 'శారద' అంటారు. అందువల్ల వీరికి శారదకాండ్రు అనే పేరు వచ్చింది.

తెలంగాణకు సంబంధించి సర్వాయి పాపన్నగౌడ్, సదాశివారెడ్డి వీరగాథలు చెబుతారు. ఒక స్త్రీ, ఒక పురుషుడు లేదా కుటుంబంలోని ఇద్దరు, ముగ్గురు కలిసిఈ పాట పాడుతూ ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి సంచరిస్తూ యాచిస్తూ వెళ్తుంటారు.

వీరు మున్నూరు, ముత్తరాశి మొదలైన కులాల నుంచి ఉద్భవించిన జాతుల్లో శారదకాండ్రు జాతి ఒకటని బిరుదురాజు రామరాజు తన జానపద వాఙ్మయంలో ఉదహరించారు.ముఖ్యంగా శారద కథలో చారిత్రక, సాంఘిక, పౌరాణిక కథలు గానం చేస్తారు.

## కొలనుపాక భాగవతులు



కొలనుపాక భాగవతులనే గంటె భాగవతులుగా పేర్కొంటారు. వీరికి, ఆంధ్ర ప్రాంతంలో ఉండే గంటె భాగవతులకూ వ్యత్యాసం ఉంది. తెలంగాణలో గంటె భాగవతులు ఎక్కువగా కరీంనగర్ జిల్లా కొలనుపాకలో ఉన్నారు. వీరు రాత్రి వేళల్లోనే ప్రదర్శన చేస్తారు. వీరి ప్రదర్శనలకు సాహిత్యపరంగా అంతగా ప్రాముఖ్యం లేదు. వీరు ప్రదర్శనల్లో ప్రధానంగా గరిటెలను ఉపయోగిస్తారు. అందువల్ల వీరిని గరిటె భాగవతులు, గంటె భాగవతులుగా వ్యవహరిస్తారు. ప్రతి పాత్రధారి చేతిలోనూ ఒక గరిటె ఉంటుంది. అందులో చమురు పోసి, వత్తి వేసి వెలిగిస్తారు. ప్రతి పాత్ర హావభావాలూ, ఆంగిక చలనాలు ఈ గరిటె వెలుతురు వల్ల ప్రేక్షకులకు విశదంగా వెల్లడవుతాయి. ప్రదర్శనలో భాగంగా మధ్య మధ్య నటనను సాగిస్తూ, గరిటెలలోని వత్తిని ఎగదోస్తూ ఉంటారు. గరిట ప్రాముఖ్యంతోనే నాటకాలను ప్రదర్శిస్తారు.

## గంగిరెద్దులాట



ఇది తెలంగాణ రాష్ట్రంలో ఒక చక్కని జానపద కళ. సాధారణంగా పూజగొల్ల కులానికి చెందినవారు గంగిరెద్దులను ఆడిస్తారు. వీరు ఎద్దును చక్కగా అలంకరించి, ఊళ్లలో తిరుగుతూ దాన్ని ఆడిస్తారు. వీరు ప్రధానంగా భిక్షాటన ద్వారా జీవనం సాగిస్తారు. ఒక గంగిరెద్దుతో పాటు ముగ్గురు వ్యక్తులు ఉంటారు. వీరిలో ఒకరు గంగిరెద్దును ఆడిస్తే.. మరో వ్యక్తి డోలు వాయిస్తాడు. మూడో వ్యక్తి సన్నాయి వాయిస్తాడు. ఇది గ్రామస్థులకు మంచి వినోదం. సాధారణంగా వీరు డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి నెలల్లో ఎక్కువగా కనిపిస్తారు.

## బుడబుక్కల వాళ్లు

వీరు తెలంగాణ రాష్ట్రంలో సంచార జాతికి చెందినవారు. వీరు ఊరూరా తిరుగుతూ ఉంటారు. సాధారణంగా వీరు క్షుద్రదేవతలను పూజిస్తారు. తెల్లవారుజామున విచిత్ర వేషధారణతో ఢమరుకం వాయిస్తూ గ్రామాల్లో వీధుల వెంట తిరుగుతారు. జ్యోతిషం చెబుతూ, తాయత్తులు కడుతూ యాచిస్తారు.



## బుడగ జంగాలు



బుడగ జంగాలు శివభక్తులు. ఒక చేతిలో గంట వాయిస్తూ, శివుడి గురించి యక్షగానం చేస్తూ భిక్షాటన చేస్తారు. వినసొంపైన జానపద పాటలు పాడుతారు. ప్రజలకు విభూతిని పంచుతారు. అందువల్ల వీరిని 'జంగమదేవర' అని పిలుస్తారు. వీరు వాయించే గంటపై చిన్న 'నంది' విగ్రహం ఉంటుంది.

## భిక్షుక కుంట్లు

వీరు కూడా తెలంగాణా ప్రాంతానికి చెందిన సంచారజాతి వారే. వీరు సత్యహరిచ్చంద్ర, మార్కండేయ, భక్త ప్రహ్లాద కథలను ఎంతో రమ్యంగా చెబుతారు. ప్రదర్శనలో నలుగురు కళాకారులు ఉంటారు. ప్రధాన కథకుడు చేతిలో 'పన్నుకర్ర' పట్టుకొని అటూ ఇటూ ఊపుతూ కథ చెబుతాడు. మిగిలినవారు మద్దెల, హార్మోనియం, తాళాలు వాయిస్తూ అతడిని అనుకరిస్తారు.

## రుంజ కళాకారులు

విశ్వ బ్రాహ్మణులపై ఆధారపడి రుంజ, పవన, సమయాలు ఇచ్చే ప్రదర్శనలు ఎంతో రమ్యంగా ఉంటాయి. వీరు 'రుంజ' అనే వాయిద్యాన్ని వాయిస్తారు. వీర బ్రహ్మేంద్ర స్వామి కథ, విశ్వకర్మ పురాణం చెబుతారు. వీరు శైవ మతాన్ని అనుసరిస్తారు.

## డోలి కళాకారులు



కోయ జాతికి చెందిన వీరు అడవుల్లో, పర్వత ప్రాంతాల్లో నివసిస్తారు. డోలి కళాకారులు వారి జాతికి చెందిన ఆదిపురుషుల గురించి కథలరూపంలో చెబుతారు. కోయజాతిలో మూడో తరానికి చెందిన 'పేరంబోయరాజు' కథను వల్లె వేస్తారు.

## బండారు కళాకారులు



వీరు పెరిక కులంపై ఆధారపడి ఉంటారు. బండారు కళాకారులు పెరిక జాతి గొప్పతనం గురించి పురాణకథలు చెబుతారు. వీరు ఏ రకమైన వాయిద్యాలను ఉపయోగించరు. ప్రధాన కథకుడు కథ చెబుతూ ఉంటే మరో ఇద్దరు వంత పాడతారు.

## డాడీల ప్రదర్శన



వీరు లంబాడీ తండాలకు వెళ్లి అక్కడి పెద్దలను కలిసి ప్రదర్శనలు ఇస్తారు. వీరిని 'భట్టు' అనే పేరుతో కూడా పిలుస్తారు. వీరు తమ జాతిలో మూలపురుషుల కథలను పాడుతూ సంచారం చేస్తూ భిక్షాటన చేస్తారు. వీరు ఒక బృందంగా ఏర్పడి పాటలు పాడతారు. ఒక్కో బృందంలో అయిదు నుంచి 15 మంది సభ్యులు ఉంటారు.

## అసాదులు



తెలంగాణా ప్రజలకు అనేక గ్రామ దేవతలను పూజించే ఆచారం ఉంది. వీరు ప్రకృతి దేవతలను కూడా పూజిస్తారు. ఎల్లమ్మ, పోచమ్మ, నల్లపోచమ్మ, పెద్దమ్మ పేర్లతో దేవతలను పూజిస్తారు. రాష్ట్రంలో అడుగడుగునా ఇలాంటి దేవాలయాలు కనిపిస్తాయి. ఈ దేవాలయాల్లో అన్ని రకాల శూద్ర కులాలకు చెందినవారు అర్చకులుగా ఉంటారు. వీరినే 'అసాదులు' అంటారు. ఈ అసాదులు అమ్మవార్లను 'తాంత్రిక' పద్ధతిలో పూజిస్తారు. మాల కులంలో మాలదాసరులు ఉన్నట్లుగానే.. మాదిగ కులంలో అసాదులనే తెగకు చెందినవారు ఉంటారు. అసాదులంటే మాల, మాదిగ కులాల్లో పూజారి వర్గానికి చెందినవారని 'ఆరుద్ర' పేర్కొన్నారు. వీరు ప్రధానంగా ఎల్లమ్మ కథను గానం చేస్తూ చిందులు వేస్తారు.

## కప్పతల్లి

అత్యంత ప్రాచీనమైన జానపద కళ ఇది. నృత్యం, పాట, తప్పెట, లయతో ఈ జానపద కళ ఎంతో రమ్యంగా ఉంటుంది. తప్పెటను ఎదురు రొమ్ముపై పెట్టుకొని వాయిస్తారు. తెలంగాణలో ఈ కళను 'కప్పతల్లి'గా వ్యవహరిస్తారు.

## కాటి కాపరులు

వీరు దహన కార్యక్రమాల్లో పాలు పంచుకొంటారు. శ్మశానంలో అన్ని ఏర్పాట్లు చేస్తారు. మరణించిన వారి గురించి కీర్తిస్తూ పాటలు పాడటం ద్వారా యాచిస్తారు. చనిపోయిన వ్యక్తి దుస్తులను కూడా వీరు స్వీకరిస్తారు.

## మాయాజాల కళాకారులు

వీరిని 'విప్ర వినోదులు'గా పేర్కొంటారు. వీరు గారడి ద్వారా అనేక మాయలను ప్రదర్శించి, యాచిస్తారు.

## మందెచ్చు కళాకారులు

వీరు యాదవ కులానికి చెందినవారు. ఈ జానపద కళాకారులు 'ఒల్లమాదేవి' కథను పాడుతూ యాచిస్తారు. వీరిలో ప్రధాన కళాకారుడు ఒక చేతిలో కత్తి, మరో చేతిలో చిరుతలు పట్టుకొని కథకు సంబంధించిన పాటలు పాడతాడు. మరో ఇద్దరు.. ఒకరు కత్తి, మరొకరు కర్ర పట్టుకొని ఇతడికి వంత పాడతారు.

## తోటి కళాకారులు

గిరిజన, అడవి జాతులకు చెందిన కోయ, గోండు, నాయకపోడు కులాలకు ఆశ్రిత కులం తోటివారు. గిరిజన జాతులన్నీ లక్ష్మీదేవి జాతికి చెందినవి. తోటి కళాకారులు కురువంశానికి చెందినవారిగా, వారికి వారసులుగా భావిస్తారు. వీరు కురువంశ మూలపురుషుల కథలు చెబుతారు.

## పెద్దమ్మ కళాకారులు

వీరు సంచార జాతికి చెందిన మహిళా కళాకారులు. సాధారణంగా ముగ్గురు లేదా నలుగురు కలిసి ప్రదర్శనలు ఇస్తారు. పెద్దమ్మ దేవత విగ్రహాన్ని ఒకరి చేతిలో ఉంచుతారు. మరో కళాకారిణి డోలు వాయిస్తుంది. చేతిలో పెట్టిన విగ్రహాన్ని కళాకారిణి తలపై పెట్టుకొని డోలు శబ్దానికి అనుగుణంగా లయబద్ధంగా నృత్యం చేస్తుంది. వీరు నిజాం ప్రభుత్వాన్ని ఎదిరించిన విప్లవ వీరుడు 'పండుగ శాయన్న' గాథను పాడుతూ ప్రదర్శన నిర్వహిస్తారు.

## యానాది భాగవతం



యానాది కులానికి చెందినవారు చెప్పే భాగవతాన్ని 'యానాది భాగవతం' అంటారు. వీరు చెంచులక్ష్మీ కథను ఎంతో రమ్యంగా చెబుతారు. దీన్నే 'గరుడాచల భాగవతం'గా వ్యవహరిస్తారు. వీరు నృత్యం చేస్తూ, పాటలు పాడుతూ కథను వల్లె వేస్తారు.

## పర్ధాన్ కళాకారులు

ఇది గోండు జాతి పుట్టు పూర్వోత్తరాలకు సంబంధించిన జానపద కళ. ఆదిమవాసీలైన పర్ధాన్‌లు 'దేవాల్ పులాక్' పురాణగాథను ఆలపిస్తూ ప్రదర్శనలు ఇస్తారు. వీరు డక్కి, తాళాలు అనే వాయిద్యాలను ఉపయోగిస్తారు.

## జముకులవారు

పోచమ్మ, ఎల్లమ్మ, అక్కమ్మ, సారంగధర మొదలైన గ్రామ దేవతల కథలను వీరు ఎంతో మనోరంజకంగా చెబుతారు. వీరు ఉపయోగించే వాయిద్యాల్లో 'జమిడిక' లేదా 'బవనిక' ముఖ్యమైంది.

## వీరముష్టివారు

వీరు వైశ్యులకు అనుయాయులు. వైశ్యుల ఆరాధ్య దైవమైన శ్రీకన్యకాపరమేశ్వరి గురించి పాటలు పాడతారు. వీరు 'జంగాల' దగ్గర కూడా యాచిస్తారు.

## సాతాను వైష్ణవులు

వీరు వైష్ణవ భక్తులు. విష్ణువును ఆరాధిస్తారు. విష్ణువు గురించి పాటలు పాడుతూ యాచిస్తారు.

## పిట్టల దొర



తెలంగాణాలో ఆదరణ ఉన్న మరో ముఖ్యమైన జానపద కళాకారుడు 'పిట్టల దొర'. ఈ వేషాన్నే 'లత్కోర్ సాబ్', 'బుడ్డర్ ఖాన్', 'తుపాకి రాముడు'గా పేర్కొంటారు. ఇది పగటి వేషాల్లో ఒక రకానికి చెందింది. వీరు ప్రధానంగా గ్రామాల్లో ప్రదర్శనలు ఇస్తారు. పిట్టల దొర వేషగాళ్లు సమాజంలోని లోపాలు, కుతంత్రాలను హాస్యాత్మకంగా, వ్యంగ్య రూపంలో చెబుతారు. ఖాకీ ప్యాంటు లేదా నిక్కరు, చిరిగిన ఖాకీ షర్టు, తలపై దొర టోపి, కాళ్లకు బూట్లు ధరిస్తారు. టోపిపై ఒక పక్కన తెల్లటి ఈక, చేతిలో కట్టె తుపాకీ, మెడలో రుమాలు ఉంటుంది. వీరు ముఖానికంతా తెల్ల రంగు పూసుకుని, ఫ్రెంచ్‌కట్ మీసంతో దొరలా హంగామా చేస్తూ విరామం లేని వాగ్ధోరణితో ప్రజలను అలరిస్తారు.

# తెలంగాణలో జానపద నృత్యాలు

## పేరిణి శివతాండవం :



కాకతీయుల కాలంలో నాట్యమేళం నట్టువమేళం అనే రెండు నృత్య రీతులకు అతీతంగా అభివృద్ధి చెందిన నృత్యకళ పేరిణి శివతాండవం. ఇది పూర్తిగా పురుషులు ప్రదర్శించే నృత్యరీతి. యుద్ధ వీరులు ఉత్తేజాన్ని ఆవహింపజేసుకోవడానికి ప్రత్యేకంగా ఈ నాట్యాన్ని ప్రదర్శించేవారు. వీరులు, మహేశులు, పశుపతులు, మైలారదేవులు శివునికి ప్రేరణగా ప్రదర్శించే ఈ నృత్యం వీరరస ప్రధానమైంది. పేరిణీ నృత్య వర్ణనలు పాల్కురికి సోమనాథుని పండితారాధ్య చరిత్రలో కనిపిస్తాయి .

జాయపసేనాని నృత్యరత్నావళిలో ఈ పేరణి శివతాండవ నృత్య లక్షణాలు, సాధన క్రమం సవివరంగా పేర్కొన్నాడు. ఈ నృత్యరత్నావళి, రామప్పదేవాలయంలోని శిల్పభంగిమలను ఆధారంగా చేసుకొని ఆధునిక యుగంలో ఈ నృత్యాన్ని పునరుద్ధరించిన ఘనుడు - నటరాజ రామకృష్ణ . ఈ నృత్యంలో శిల్పభంగిమలకు అనుగుణంగా నృత్యభంగిమ - మృదంగనాధం , హస్తవిన్యాసాలు గోచరిస్తాయి.

ఈ నృత్యానికి మృదంగ వాద్యం ప్రాచీన ధృపధ బాణిలో ఉంటుంది .

ఈ నృత్యంలో శివపంచముఖ శబ్దం బహుళ ప్రాచుర్యం పొందిది .

దీనిలో మృదంగ వాయిద్యాన్ని ఢమరుక , సమ , విషమ , పిపీలిక జతులతో కూర్చి వాద్యనాదం చేస్తారు . పేరణి శివతాండవంలో వీరరస తాండవం , శృంగారరస సంధ్యాతాండవం ఉంటాయి .

## కోయ నృత్యం

కోయలు పండుగల పెళ్ళి ఉత్సవాలలో బైసన్ హార్న్ డాన్స్ ( పెర్మ కోక్ ) ఆటను ప్రదర్శిస్తారు. పురుషులు ఎద్దుకొమ్ములను తలపై ధరించి, రంగు దుస్తులను ధరిస్తారు. కోయ నృత్యాన్ని ప్రధానంగా ఒరిస్సా మరియు ఆంధ్రప్రదేశ్లోని కోయలు ప్రదర్శిస్తారు. పురుషులు, మహిళలు పాల్గొంటారు . సుమారు 30 నుండి 40 మంది పాల్గొంటారు . ఈ నృత్యాన్ని ప్రధానంగా వరంగల్, ఖమ్మం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని షెడ్యూల్ ఏరియాలో ఉండే కోయలు ప్రదర్శిస్తారు . వీరిని ' దొరల సట్టమ్ ' అని కూడా అంటారు. సమ్మక్క - సారలమ్మ ' జాతర - ములుగు వరంగల్ జిల్లా కోయల యొక్క ఉత్సవం .

## కుర్రు నృత్యం

పురుషులు మాత్రమే పాల్గొంటారు. 25 నుండి 30 మంది పాల్గొంటారు. ముగ్గురు వేణువు, ముగ్గురు డ్రమ్స్ కొడుతుంటే దానికనుగుణంగా వీరు నృత్యం చేస్తారు. పండుగలప్పుడు, పెళ్ళి ఉత్సవాలలో , పంటలు కోసే సమయంలో ఈ నృత్యాన్ని ప్రదర్శిస్తారు . సమ్మక్క - సారలమ్మ జాతరలో ఈ నృత్యాన్ని ప్రముఖంగా చేస్తారు .

## థింసా నృత్యం



థింసా నృత్యాన్ని రాజ్ గోండులు పురుషులు మరియు మహిళలు చేస్తారు. కొన్నిసార్లు యవ్వనంలో ఉన్న యువకులు మహిళలుగా నృత్యం లో పాల్గొంటారు . పండగలు మరియు పెళ్ళిల్లలో ఈ నృత్యాన్ని మహిళలు, పురుషులు ఎవరికి వారే విడిగా సంగీతానికి అనుగుణంగా చేస్తారు .

## గుస్సాడి నృత్యం



నృత్యాన్ని గోండు తెగ పురుషులు చేస్తారు. ఈ జానపద గిరిజన నృత్యాన్ని ఆషాడమాసంలో (జూన్-జూలై ) పౌర్ణమి రోజున ప్రదర్శిస్తారు. ( దేశమంతా ఈరోజుల గురు లేదా వ్యాస పౌర్ణిమ ) ఈ నృత్యాన్ని చేసే వారు సింహం వస్త్రాలు ధరించి, ఒంటినిండా బూడిద మరియు విభూదితో అలంకరించుకుంటారు. వీరు తలపై పాగా లాగా పెట్టుకునే దానిని ' మార్జాలీన టోపీ ' అంటారు. పొడవాటి నెమలి ఈకలు , రంగుల అద్దాలు మొదలైన వాటితో మార్జాలీన టోపీని తయారుచేస్తారు . మేక లేదా గొర్రె కొమ్ములను టోపీ ముందు భాగంలో అమర్చుతారు . చిన్న చిన్న గంటలు మరియు అడవి విత్తనాలతో తయారు చేసిన హారాలను శరీరంపై ధరిస్తారు. ఈ నృత్యం చేసేవారు ' గుస్సాడి రోకలి ' ని తమవెంట ఉంచుకుంటారు. మెడలో గవ్వల హారాలు తుంగకాయల హారాలు ధరించి , కంటి చుట్టూ తెల్లని రంగుతో నృత్యం చేస్తా ఆదిలాబాదు , నిజామాబాదు జిల్లాలు ప్రసిద్ధి .

## లంబాడా నృత్యం



ఉత్సవాలప్పుడు, పెళ్ళిలలో లంబాడా మహిళలు లంబాడా పురుషులు సంగీత పరికరాలు వాయిస్తుంటే దానికనుగుణంగా నృత్యాన్ని చేస్తారు. హోళీ పండుగ సందర్భంగా లంబాడా మహిళలు మంట చుట్టూ ఒక వలయాకారంలో ఒకరి చేయి ఒకరు పట్టుకొని నృత్యం చేస్తారు.కొన్నిసార్లు చేతులు పైకెత్తి సంగీతానికి అనుగుణంగా నృత్యం చేస్తారు.

## చెంచు నాటకం

పండుగల సమయంలో గ్రామ దేవాలయం యందు ఈ నాటకాన్ని ప్రదర్శిస్తారు. చెంచుల యొక్క పెళ్ళిళ్ళు మరియు ఇతర సాంప్రదాయ ఉత్సవాల సందర్భంగా ఎవరైతే నాటకం వేయమని కోరతారో వారి ఇంటిముందు ప్రదర్శిస్తారు. నాటకం ప్రారంభమయ్యే ముందు చెంచమ్మ దేవతను తలుచుకుంటారు. నాటకంలో గాయకుడు పాడుతుంటే మహిళలు దానికనుగుణంగా ఒక రిథమ్లో నృత్యం చేస్తారు . నాటకంలో భాగంగా కథానాయకుడు మరియు కథానాయిక ఇద్దరూ ప్రేమికులుగా నటిస్తారు లేదా భార్యా భర్తలుగా నటిస్తారు లేదా సినిమా హీరో , హీరోయిన్గా నటిస్తూ సినిమా పాటలకు నృత్యం చేస్తారు. విలన్గా నటించే వ్యక్తి కొన్నిసార్లు జంతువుల రూపంలో వేషదారణ ధరించి హీరోయిన్ వెనకాల పడడం జరుగుతుంది. ఇతడు జోకర్గా కూడా నవ్విస్తాడు . నాటకం అయిన తరువాత నాటకం ప్రదర్శించిన వారు ఎవరైతే నాటకాన్ని స్పాన్సర్ చేస్తారో వారి ఇంటికి వెళ్ళి పాటలు పాడి డబ్బులు తీసుకోవడం జరుగుతుంది .

## సిద్ధీ నృత్యం

ఇది ఖడ్గ నృత్యం, వివాహ సందర్భాల్లో రంగు రంగుల లుంగీలు ధరించి నడుముకు బాకు బిగించి చేత్తో కత్తి పట్టుకుని నృత్యం చేస్తారు. డప్పునే వాయిద్యంగా వాడుతారు. ఈ నృత్యం చేసేవారు నైజాం కాలంలో ఆఫ్రికా నుంచి వచ్చి నైజాం అంగరక్షకులుగా ఉంటూ ఉండేవారు. అందుకే ఈ నృత్యం హైదరాబాదు ప్రాంతంలోనే కనిపిస్తుంది.

## గొరవయ్యల నృత్యం



కురుబ వంశస్థులు ఈ నృత్యాన్ని చేస్తారు. ఇది వీరశైవ మతానికి చెందిన కళారూపం. వీరి వంశంలో ప్రతి కుటుంబంలో ఒకరు గొరవ య్యలాగా అలంకరించుకొని అయిదు ఇళ్ళు అడుక్కోవాలి. ఇది వంశ పారంపర్యంగా వస్తున్న ఆచారం .

## ఉరుముల నృత్యం

ఉరుము (డప్పు) అనే వాద్యం కొడుతూ గంగమ్మ దేవతకు మేలు కొలుపు పాటలు పాడుతారు. వీరి వాద్యంతో పూజారికి పూనకం తెప్పిస్తారు. గంగమ్మ, కాటమయ్య, బొమ్మయ్య, వీరనారాయణ స్వామి గుళ్ళవద్ద నృత్యం చేస్తారు. వీరి వంశంలో ఒక్కరు తప్పకుండా ఉరుము ను వాయించడం నేర్చుకోవాలి .

## కీలుగుర్రం నృత్యం

జానపద కథల్లో కీలుగుర్రం పాత్ర ముఖ్యమైనది. జానపదులు కీలుగుర్రాన్ని వెదురుబద్దలు, కాగితాలు, మెంతులు కలిపి తయారు చేస్తారు. స్త్రీ పురుషులు ఇందులో పాల్గొంటారు. రాజు , రాణి పాత్రలు వేసి తప్పెటకు అనుగుణంగా గుర్రాలను మధ్యభాగంలో తిప్పుతూ నృత్యం చేస్తారు .

## రేల నృత్యం

రేలాటని అంటారు . కోయతెగలో మహిళలు ఈ నృత్యం చేస్తారు . ఇది గిరిజనుల సంప్రదాయ నృత్యం. పురుషులు, స్త్రీలు కలిసి ఆడ తారు. ఈ నృత్యంలో రేల పాట కీలకమైనది. లయకు ఎక్కువ ప్రాధా న్యత ఉంటుంది.



## తప్పెట గుళ్ళు

ఇది సంప్రదాయ నృత్యం. గొల్లలు ఎక్కువగా చేస్తారు. దేవతా రాధనలో ఈ తప్పెట గుళ్ళకు ప్రముఖ స్థానం ఉంది ఇది జానపద సంగీత నృత్య రూపకం. పురుషులే పాల్గొంటారు. రేకుతో గుండ్రంగా తయారు చేసిన తప్పెట వాయిద్యాన్ని ఛాతీపై కట్టుకొని కుడిచేతులతో వివిధ వాయిద్యం వాయిస్తూ కాళ్ళకు గజ్జెలు కడతారు .








# తెలంగాణ వైతాళికులు.. ప్రముఖులు

## సురవరం ప్రతాపరెడ్డి



**జననం: 1896 మే 28**

**స్వస్థలం: ఇటికెలపాడు (మహబూబ్‌నగర్)**

**మరణం: 1953 ఆగస్టు 25**

సురవరం ప్రతాపరెడ్డి తొలితరం వైతాళికుల్లో, బహుముఖ ప్రజ్ఞాశాలుల్లో అగ్రగణ్యుడు. ఈయన సంస్కృతాంధ్ర భాషల్లో ప్రావీణ్యం కలవాడు. దేశసేవ, ప్రజల సర్వతోముఖాభివృద్ధి, సంఘసంస్కరణ, మాతృభాషా వికాసం అనే ఉన్నత లక్ష్యాలతో 1926 మే 10న గోల్కొండ పత్రికను స్థాపించాడు. నిజాం వ్యతిరేక పోరాటానికి ఈయన గోల్కొండ పత్రికను ఆయుధంగా చేసుకున్నాడు. గాంధీజీ పిలుపు మేరకు ఇతను స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నాడు. ఈయన గ్రంథాలయోద్యమానికి చేయూతనిచ్చాడు. ఈయన ప్రోత్సాహంతో క్యాతూరు, సూర్యాపేట, జనగాంలో గ్రంథాలయ సభలు జరిగాయి. 1942 ఆంధ్ర గ్రంథాలయ మహాసభ, 1943 ఖమ్మంలో జరిగిన మహాసభకు అధ్యక్షత వహించాడు. తెలంగాణలో కవులు పూజ్యం (శూన్యం) అని ఆంధ్ర పండితుడు ముడుంబాయి వెంకట రాఘవాచార్యులు ఎగతాళి చేస్తే దానికి దీటుగా 350 మంది కవుల రచనలతో గోల్కొండ కవుల సంచిక అనే పేరుతో ప్రచురించి తెలంగాణలో కవులు పూజ్యం కాదు పూజ్యాలని పేర్కొన్నాడు.

1930 మెదక్ జిల్లా జోగిపేటలో జరిగిన నిజాం ఆంధ్రమహాసభకు అధ్యక్షత వహించి సభ తెలుగులోనే జరగాలని తీర్మానం చేశాడు. 1951లో ప్రజావాణి పత్రికను ప్రారంభించాడు. కొంతకాలం తర్వాత ఈ పత్రిక ఆగిపోయింది. 1952లో వనపర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి శాసనసభకు ఎన్నికయ్యాడు, వివేకవర్ధిని పరిషత్‌ను ఏర్పాటు చేసి తెలుగు భాషా సాహిత్యానికి ఎనలేని కృషి చేశాడు. సారస్వత పరిషత్ స్థాపనకు కృషి చేసి 1943లో స్థాపించి దానికి కొంతకాలం అధ్యక్షుడిగా వ్యవహరించాడు. ఈయన రెండు వేలకు పైగా వ్యాసాలు, గేయాలు, కథానికలు, కథలు, సంపాదకీయాలు గోల్కొండ పత్రికలో ప్రచురించాడు.

**రచనలు :**

ఆంధ్రుల సాంఘిక చరిత్ర ( 1952లో కేంద్రసాహిత్య అకాడమీ పురస్కారం పొందిన తొలి తెలుగు గ్రంథం), హైందవ ధర్మవీరులు, హిందువుల పండగలు, భక్త తుకారాం (నాటకం), గ్రంథాలయోద్యమం, ప్రతాపరెడ్డి కథలు ( నిజాం కాలం నాటి ప్రజా జీవితం), రామాయణ విశేషాలు ( పరిశోధన గ్రంథం), శుద్ధాంత కాంత (నవల), మొగలాయి కథలు, సంఘోద్ధరణం (వ్యాసాలు), గ్రామజన దర్పణం, చంపకీ భ్రమర విషాదం, హరిశర్మోపాఖ్యానం, జాగీర్లు, నిజాం రాష్ట్రపాలన, లిపి సంస్కరణ.

**కలం పేర్లు :**

1. అమృత కలశి 2. విశ్వామిత్ర, 3. సంగ్రహసింహ 4. జంగం బసవయ్య, 5. చిత్రగుప్త, 6.భావకవి రామ్మూర్తి

## నవాబ్ అలీ యావర్ జంగ్



**జననం: 1906**

**స్వస్థలం: హైదరాబాద్**

**మరణం: 1976 (గవర్నర్ పదవిలో ఉండగా)**

ఇతను 1945-46, 1948-52 మధ్య కాలంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్‌గా పనిచేశాడు. ఇతను పోలీస్ చర్య అనంతరం వివిధ దేశాలకు రాయబారిగా పనిచేశాడు. 1952-52: అర్జెంటీనా,1954-58: ఈజిప్ట్, 1958-61: యుగోస్లావియా, గ్రీస్, 1961-65: ఫ్రాన్స్, 1968-70: యూఎస్ఏ.

ఇతనికి 1959లో పద్మభూషణ్, 1977లో పద్మవిభూషణ్ అవార్డులు లభించాయి. 1971-76 మధ్య మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేసి. 1976లో బొంబాయిలోని రాజ్‌భవన్‌లో మరణించాడు.

## జమలాపురం కేశవరావు



**జననం: 1908 సెప్టెంబర్ 2**

**స్వస్థలం: ఎర్రుపాలెం**

**(మధిర తాలూకా ఖమ్మం జిల్లా)**

**తండ్రి: వెంకటరామారావు**

**మరణం: 1953 మార్చి 29**

హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గుమాస్తా ఉద్యోగం వదిలి నిజాం నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేసి కాంగ్రెస్‌లో చేరాడు. కాంగ్రెస్ కార్యకర్తలు ఇతనిని హైదరాబాద్ సర్దార్ అని కొనియాడారు. జవహర్‌లాల్ నెహ్రూ కేశవరావుకు 'దక్కన్ సర్దార్' అనే బిరుదు ప్రధానం చేశాడు. గాంధీజీ సిద్ధాంతాల స్ఫూర్తితో కేశవరావు నిజాం వ్యతిరేక సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొన్నాడు. పోలీస్ చర్య అనంతరం హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పనిచేశాడు. జమలాపురం కేశవరావు తెలంగాణ సరిహద్దు గాంధీ లేదా అపర సరిహద్దు గాంధీ అని ప్రసిద్ధి చెందాడు. 1946 మెదక్ జిల్లాలోని కంది ప్రాంతంలో జరిగిన 13వ (చివరి) ఆంధ్రమహా సభకు అధ్యక్షత వహించాడు.

## సంగెం లక్ష్మీబాయి



**జననం: 1911**

**స్వస్థలం: ఘట్‌కేసర్ (హైదరాబాద్ ఈస్ట్ తాలూకా, ప్రస్తుత రంగారెడ్డి జిల్లా)**

**తండ్రి: రామయ్య**

1928లో సైమన్ కమిషన్‌ను బహిష్కరించిన ఫలితంగా వెల్లూర్ జైల్లో ఒక సంవత్సరం జైలు జీవితం గడిపారు. 1930లో ఉప్పు సత్యాగ్రహంలో ఈమె పాల్గొన్నారు. 1932లో

సివిల్ డిస్ ఒబిడియన్స్ ఉద్య మంలో పాల్గొన్నందుకు 1933లో జైలుకు వెళ్లారు. ఇమ్రోజ్ పత్రికా సంపాదకుడు షోయబుల్లాఖాన్‌ను రజాకార్లు కాల్చి చంపగా అతని కుటుంబ సభ్యులను వారి ఇంటికెళ్లి ఓదార్చిన ధీరవనిత.

1951లో ఆచార్య వినోబా భావే తెలంగాణలో ప్రారంభించిన భూదానోద్యమంలో పాల్గొన్నారు. 1952లో హైదరాబాద్‌లోని సైదాబాద్‌లో ఇందిరా సేవా సదన్ ద్వారా అనాథ బాలికల విద్యావ్యాప్తికి కృషి చేశారు. 1952లో హైదరాబాద్ శాసనసభకు ఎన్నుకోబడి బూర్గుల రామకృష్ణారావు మంత్రి వర్గంలో ఉపమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 1957-71 సంవత్సరంలో లోక్‌సభ సభ్యురాలిగా పనిచేశారు. 1972లో తామ్రపత్ర పురస్కారం భారత ప్రభుత్వం నుంచి అందుకున్నారు.

## వట్టికోట ఆళ్వార్‌స్వామి



**జననం: 1915 నవంబర్ 1**

**స్వస్థలం: చెర్వుమాదారం (నకిరేకల్, నల్లగొండ)**

**తల్లిదండ్రులు: సింహాద్రమ్మ, రామచంద్రాచార్యులు**

**మరణం: 1961 ఫిబ్రవరి 6**

ఈయన చిన్నప్పుడే తండ్రి చనిపోవడంతో సీతారామారావు అనే ఉపాధ్యాయునికి వండిపెడుతూ విద్యాభ్యాసం కొనసాగించాడు.

కాంగ్రెస్ కార్యకర్తగా క్విట్ఇండియా ఉద్యమంలో పాల్గొని 1942 అక్టోబర్ 10 నుంచి 1943 అక్టోబర్ 15 వరకు జైలుశిక్ష అనుభవించాడు. ఆళ్వార్‌స్వామి గోల్కొండ పత్రిక ప్రూఫ్ రీడర్‌గా పనిచేశాడు. గ్రంథాలయోద్యమంతో ప్రేరణ పొంది నిజాం వ్యతిరేక ఉద్యమంలో పాల్గొనగా ఇతనిని నిజాం ప్రభుత్వం జైలుకు పంపింది. అక్కడే ఈయన 'జైలు లోపల' అనే పేరుతో జైలు జీవిత కథల సంపుటిని వెలువరించాడు.

ఆళ్వార్‌స్వామి జైలు లోపల అనే గ్రంథానికి ప్రజల మనిషి అనే బిరుదు ప్రజల చేత పొందాడు. ఈయన 1938లో దేశోద్ధారక సూచీ గ్రంథాలయాన్ని సికింద్రాబాద్‌లో స్థాపించాడు. తెలంగాణ చైతన్యం కోసం దేశోద్ధారక గ్రంథమాలను (కాశీనాథుని నాగేశ్వరరావు స్ఫూర్తితో) స్థాపించాడు.

**రచనలు:**

ప్రజల మనిషి (తెలంగాణ ప్రజల జీవిత నేపథ్యం), జైలు లోపల (జైలు జీవిత కథల సంపుటి), గంగు (నవల- 1940-45 మధ్య సాంఘిక ప్రజా ఉద్యమాల చిత్రీకరణ) వట్టికోట ఆళ్వార్‌స్వామి చనిపోయిన తర్వాత దాశరథి.. అగ్నిధార అనే గ్రంథాన్ని రాసి ఆళ్వార్‌స్వామికి అంకితమిచ్చారు.

## భీంరెడ్డి నర్సింహారెడ్డి



**జననం: 1921**


**స్వస్థలం: కొత్తగూడెం (సూర్యాపేట తాలూకా నల్లగొండ జిల్లా)**

**తల్లిదండ్రులు: చొక్కమ్మ, రామిరెడ్డి**

రావి నారాయణ రెడ్డి ప్రభావంతో ఆంధ్రమహాసభ ద్వారా రాజకీయరంగ ప్రవేశం చేసి కమ్యూనిస్టు పార్టీ సభ్యుడయ్యాడు. వీరి ప్రాంతంలో పెద్ద భూస్వామ్య కుటుంబమైన జన్నారెడ్డి ప్రతాపరెడ్డికి, చిన్న భూస్వాములైన గోరంట్ల భూస్వాములకు మనస్పర్థలు ఉండేవి.

భీంరెడ్డి నర్సింహారెడ్డి గోరంట్ల భూస్వాములతో సంబంధాలు కలిగి ఉండి బడుగు బలహీన వర్గాల కష్టాలను చూసి జన్నారెడ్డి ప్రతాపరెడ్డికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశాడు. ఆంధ్రమహాసభ రెండుగా చీలినపుడు ఇతను అతివాదుల పక్షాన నిలబడి ఆంధ్రమహాసభలో పనిచేశాడు. తర్వాత కాలంలో ఇతను పూర్తిస్థాయి కమ్యూనిస్టుగా మారి మొండ్రాయి, కడివెండి, చాకలి ఐలమ్మ పోరాటాల స్ఫూర్తితో ఉద్యమాల్లో పాల్గొన్నాడు. ఇతను సూర్యాపేట నియోజకవర్గం నుంచి శాసనసభ్యుడిగా రెండుసార్లు, మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి మూడుసార్లు లోక్‌సభకు ఎన్నికయ్యాడు. భీంరెడ్డి నర్సింహారెడ్డి వితంతు వివాహం చేసుకొని ఇతరులకు ఆదర్శప్రాయంగా నిలిచాడు.

## బొమ్మగాని ధర్మభిక్షం



**జననం: 1922 ఫిబ్రవరి 15**

**స్వస్థలం: వూకొండి (మునుగోడు మండలం నల్లగొండ)**


**మరణం: 2011, మార్చి 26**

ధర్మభిక్షం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు. ఈయన కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా తరపున నల్లగొండ లోక్‌సభ నియోజవర్గం నుంచి ఎంపీగా 1991లో 10వ లోక్‌సభకు, 1996లో 11వ లోక్‌సభకు ఎన్నికయ్యాడు. విద్యార్థి దశలో నిజాం పట్టాభిషేకం రజతోత్సవాల సందర్భంగా పాఠశాలలో ఉత్సవాలు జరపాలన్న ప్రధానోపాధ్యాయుడి ఆదేశాలను వ్యతిరేకించి తోటి విద్యార్థులతో కలిసి బహిష్కరించాడు.

ఈయన 1942లో సీపీఐలో చేరి పార్టీలో పనిచేస్తూనే పాత్రికేయునిగా తెలంగాణలోని నాటి ప్రముఖ పత్రికలైన మీజాన్, రయ్యత్, గోల్కొండ పత్రికల్లో పనిచేశాడు. 1952లో తొలిసారిగా హైదరాబాద్ రాష్ట్ర శాసనసభకు సూర్యాపేట నియోజక వర్గం నుంచి ఎన్నికయ్యాడు.

ఈయన గీతకార్మికుల సంఘం నేతృత్వంలో గౌడ కులస్థుల హక్కుల కోసం చివరి వరకు పోరాడాడు. భారత ప్రభుత్వం నుంచి తామ్రపత్ర పురస్కారం అందుకున్నాడు.

## నారాయణరావు పవార్



**జననం: 1925**

**స్వస్థలం: వరంగల్**


**మరణం: 2010 డిసెంబర్ 12**

ఈయన ఆర్యసమాజంలో చాలా చురుకుగా వ్యవహరించాడు. 'బ్రతికే స్వరాజ్యం లేకపోతే వీరస్వర్గం' అన్న ధృడసంకల్పంతో పోరాటా

నికి సిద్ధమయ్యాడు. ఈయన తన మిత్రులతో కలిసి ఆర్య యువ క్రాంత్ అనే దళాన్ని ఏర్పాటు చేశాడు.

జగదీష్ ఆర్య, గండయ్య అనే స్నేహితులతో కలిసి నారాయణరావు పవార్ 1947 డిసెంబర్ 4న కింగ్‌కోఠి ప్యాలెస్ దగ్గర నిజాం ఉస్మాన్ అలీఖాన్‌పై బాంబు వేశాడు. ఈ బాంబు దాడిలో నిజాం తప్పించుకున్నాడు. పోలీస్ ఇన్‌స్పెక్టర్ జోసెఫ్ వారిని అరెస్ట్ చేయగా, కోర్టు నారాయణరావు పవార్‌కు మరణశిక్ష, జగదీష్ ఆర్యకు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. 1948 సెప్టెంబర్ 17న జరిగిన పోలీస్‌చర్య తర్వాత పవార్ శిక్షను తగ్గించి జీవితకారాగార శిక్షగా మార్పు చేశారు. స్వామి రామానందతీర్థ మధ్యవర్తిత్వంతో 'మాఫీనామా' (తప్పైందని ఒప్పుకోవడం)కు పవార్ అంగీకరిస్తే విడిచిపెట్టడానికి గవర్నర్ జనరల్ ఒప్పుకొన్నాడు. కానీ పవార్ దానికి అంగీకరించలేదు. చివరకు జైలు శిక్ష అనంతరం 1949 ఆగస్టు 10న విడుదల అయ్యాడు.

## కొండా లక్ష్మణ్‌బాపూజీ



**జననం: 1915 సెప్టెంబర్ 27**

**స్వస్థలం: వాంకిడి (ఆదిలాబాద్)**

**నివాసం: జలదృశ్యం (హైదరాబాద్)**


**మరణం: 2012 సెప్టెంబర్ 21**

ఇతను భారత స్వాతంత్ర్య సమరయోధుడు. గాంధీ ప్రభావంతో వందేమాతరం ఉద్యమం, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నాడు. 1952లో నాన్‌ముల్కీ ఉద్యమంలో పాల్గొన్నాడు. తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాంకు, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేశాడు. ఇతను చేనేత కార్మికులకు ఎంతో సేవచేశాడు. 1949లో పద్మశాలి హాస్టల్‌ను ప్రారంభించాడు. 1952లో జరిగిన మొదటి సార్వత్రిక ఎన్నికల్లో అసిఫాబాద్ నియోజకవర్గం నుంచి శాసనసభకు ఎన్నికయ్యాడు. 1957లో చిన్నకొండూర్ (భువనగిరి) నుంచి గెలిచి 1957-60వరకు డిప్యూటి స్పీకర్‌గా పనిచేశాడు. 1967-69 మధ్యలో మంత్రిగా పనిచేశాడు. 1969లో తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్రం కోసం మంత్రిపదవికి రాజీనామా చేసిన మొదటి వ్యక్తి. 1967-78 మధ్య కాలంలో రెండుసార్లు భువనగిరి నుంచి శాసనసభకు ఎన్నికయ్యాడు.

తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా పనిచేశాడు. మండల కమిషన్ సిఫార్సులను రాజీవ్‌గాంధీ వ్యతిరేకించినందుకు కొండా లక్ష్మణ్ బాపూజీ కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని వదులుకున్నాడు.



## అందెశ్రీ
## కలం మర్చిపోని కవి



తెలంగాణ రాష్ట్రములో ఉన్న ఆధునిక కవులలో అందెశ్రీ ఒకరు. సామాజిక నేపథ్యంలో చాలా చక్కని అవగాహనతో సులభంగా అతిసామాన్యులకు కూడా అర్థమయ్యేలా తెలంగాణ గ్రామీణ భాషను వాడి అద్భుతమైన కావ్యాలను, గీతాలను రాయగల సమర్థుడు మేధావి అయినా నిరక్షరాస్యుడను అని చెప్పుకునే నిగర్వి అందెశ్రీ. పశువుల కాపరిగా పెరిగానని తనకు తానుగా ఎన్నో సభలలో సమా వేశాలలో చెప్పుకున్నారు. అయినా తనలోని దాగి ఉన్న విజ్ఞానాన్ని సమాజం గుర్తించింది.

నేడు గౌరవమైన కవిగా రాణించడమే కాక, డాక్టరేట్ పొందాడు. అందుకు అందెశ్రీకి జేజేలు అందరం చెప్పవలసిందే. ప్రజాకవి, ప్రకృతి కవిగా సుప్రసిద్ధులైన డా.అందెశ్రీ వరంగల్ జిల్లా, జనగాం వద్ద గల రేబర్తి (మద్దూర్ మండలం) అనే గ్రామంలో జన్మించారు. ఈయన అసలు పేరు అందె ఎల్లయ్య ఒక అనాథగా పెరిగారు.

### తొలినాళ్ళుజి

ప్రజాకవి, ప్రకృతి కవిగా సుప్రసిద్ధులైన డా. అందెశ్రీ వరంగల్ జిల్లా, జనగాం వద్ద గల రేబర్తి (మద్దూర్ మండలం) అనే గ్రామంలో జన్మించారు. ఈయన అసలు పేరు అందె ఎల్లయ్య. ఈయన ఒక అనాథగా పెరిగారు. ఏ విధమయిన చదువూ చదవలేదు. కాకతీయ విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ పొందారు.

### గీత రచన

ఈయన గొర్ల కాపరిగా పనిచేసారు. శృంగేరి మఠానికి సంబంధించిన స్వామీ శంకర్ మహారాజ్ ఇతను పాడుతుండగా విని ఇతడిని చేరదీసాడు. రాష్ట్రవ్యాప్తంగా ఈయన పాటలు ప్రసిద్ధం. నారాయణమూర్తి ద్వారా వచ్చిన విప్లవాత్మక సినిమాల విజయం వెనుక ఈ పాటలున్నాయి. తెలంగాణ, ప్రకృతి లాంటి అంశాలపై ఈయన గేయరచన చేసారు. ఈయన అశువు కవిత్వం చెప్పటంలో దిట్ట. 2006లో గంగ సినిమాకు గానూ నంది పురస్కారాన్ని అందుకున్నారు. ఈయన తెలంగాణ మాతృగీతం రచించారు. బతుకమ్మ సినిమా కోసం ఈయన సంభాషణలు కూడా రాసారు.

అందెశ్రీ ఏ విధమైన చదువూ చదువుకోలేదు. కాకతీయ విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ పొందారు. పశువుల కాపరిగా పనిచేశారు. శృంగేరి మఠానికి సంబంధించిన స్వామీ శంకర్ మహారాజ్ ఇతను పాడుతుండగా విని ఇతడిని చేరదీసాడు. రాష్ట్రవ్యాప్తంగా ఈయన పాటలు ప్రసిద్ధి చెందాయి. నారాయణ మూర్తి ద్వారా వచ్చిన సామాజిక విప్లవాత్మక సినిమాల విజయం వెనుక ఈ పాటలున్నాయి. తెలంగాణ, ప్రకృతి లాంటి అంశాలపై గేయరచన చేశారు. ఈయన అశు కవిత్వం చెప్పటంలో దిట్ట. 2006లో గంగ సినిమాకు గాను నంది పురస్కారాన్ని అందు కున్నారు. తెలంగాణ మాతృగీతం రచించా రు. బతుకమ్మ సినిమా కోసం ఈయన సం భాషణలు కూడా రాశారు. అందెశ్రీ రాసిన గీతం తెలంగాణ రాష్ట్ర మాతృ గీతంగా కీర్తి గడించింది.

### ఈ గీతం

జయ జయహే తెలంగాణ జననీ జయ కేతనం
ముక్కోటి గొంతుకలు ఒక్కటైన చేతనం
తరతరాల చరిత గల తల్లీ నీరాజనం
పది జిల్లాల నీ పిల్లలు ప్రణమిల్లిన శుభతరుణం
జై తెలంగాణ! జై జై తెలంగాణ!!

పోతనదీ పురిటిగడ్డ – రుద్రమదీ వీరగడ్డ
గండర గండడు కొమురం భీముడే నీబిడ్డ
కాకతీయ కళా ప్రభల కాంతిరేఖ రామప్ప.
గోల్కొండ నవాబుల గొప్ప వెలుగె చార్మినార్
జై తెలంగాణ! జై జై తెలంగాణ!!

జానపద జనజీవన జావళీలు జాలువార
కవి గాయక వైతాళిక కళల మంజీరాలు
జాతిని జాగృతి పరిచే గీతాల జనజాతర
జై తెలంగాణ! జై జై తెలంగాణ!!

సిరి వెలుగులు విరజిమ్మే సింగరేణి బంగారం
అణువణువున ఖనిజాలె నీ తనువుకు సింగారం
సహజమైన వన సంపద సక్కనైన పువ్వుల పొద
సిరులు పండే సారమున్న
మాగాణమె కదనీయద
జై తెలంగాణ! జై జై తెలంగాణ!!

గోదావరి కృష్ణమ్మలు మన బీళ్ళకు మళ్ళాలే
పచ్చని మాగాణాల్లో పసిడి సిరులు పండాలే
సుఖ శాంతుల తెలంగాణ సుభిక్షంగా ఉండాలే!
స్వరాష్ట్రమై తెలంగాణ స్వర్ణ యుగం కావాలే!
జై తెలంగాణ! జై జై తెలంగాణ!!

అలాగే
పల్లెనీకు వందనములమ్మో
మాయమై పోతున్నాడమ్మా మనిషన్నవాడు
గలగల గజ్జెలబండి
కొమ్మ చెక్కితే బొమ్మరా,
జన జాతరలో మన గీతం
యెల్లిపోతున్నావా తల్లి చూడ చక్కని తల్లి

లాంటి ప్రజాదరణ పొందిన చాలా చాలా చక్కని గీతాలు రాసారు అందెశ్రీ.

తెలంగాణ ప్రభుత్వము ఈయనను భారత అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ అందుకొనుటకు ప్రతిపాదించినది. ఎర్ర సముద్రం సినిమా కోసం రచించిన మాయమైపోతుండమ్మా మనిషన్నవాడు ఆంధ్రప్రదేశ్ లోని విశ్వవిద్యాలయాల తెలుగు విషయం రెండో సంవత్సరం సిలబస్ లో చేర్చారు. కాకతీయ విశ్వవిద్యాలయం ఈయనకు గౌరవ డాక్టరేట్ అందించింది. అకాడమి ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్, వాషింగ్ టన్ డి.సి వారి గౌరవ డాక్టరేట్ తోపాటు లోకకవి అన్న బిరుదునిచ్చి 2014 ఫిబ్రవరి1లో సన్మానించారు.

వంశీ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వారిచే దాశరథి సాహితీ పురస్కారం (2015 ఆగస్టు 14)

డాక్టర్ రావూరి భరద్వాజ, రావూరి కాంతమ్మ ట్రస్ట్ వారిచే జ్ఞానపీఠ్ పురస్కార గ్రహీత డాక్టర్ రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం (2015 జూలై 5)

నంది పురస్కారం కూడా అందుకున్నారు.

మలిదశ తెలంగాణ ఉద్యమంలో కవిగా మహోన్నతమైన పాత్రను నిర్వర్తించాడు. అంతేకాకుండా తెలంగాణ ధూంధాం కార్యక్రమ రూప శిల్పిగా తెలంగాణ 10 జిల్లాల్లోని ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని కలిగించాడు.

అందెశ్రీ రచించిన జయజయహే తెలంగాణ గీతాన్ని తెలంగాణ ప్రజలు ముక్కోటి గొంతుకలతో... ఇప్పటికి విద్యాసంస్థలలో, ఇతర ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యక్రమాలలో తెలంగాణ జాతి గీతంగా, ప్రార్థనాగీతంగా పాడుకోవడం విశేషం.



# గోరటి వెంకన్న



గోరటి వెంకన్న 1963 లో నాగం కర్నూల్ జిల్లా, గౌరారం (తెల్కపల్లి)లో ఆయన జన్మించాడు. నాన్న పేరు నర్సింహ. అమ్మ ఈరమ్మ. తమ్ముడు, ఇద్దరు చెల్లెళ్లు.

చిన్నతనంలో ఆయనకు సినిమా పాటలంటే చాలా చిన్న చూపు ఉండేది. బడి లో పాట పాడమంటే ఎక్కువగా భక్తి పాటలు పాడేవాడు. ఆయన తండ్రి కూడా మంచి కళా కారుడే. తల్లి కూడా మంగళ హారతులూ మొదలైన పాటలు పాడేది. అలా ఆయనకు చిన్నప్పటి నుంచీ పాటల మీద ఆసక్తి కలిగింది. అలా ఉండగా ఆయన ఊర్లో వామపక్ష భావా లున్న వెంకటరెడ్డి అనే మాస్టారు వెంకన్న లోని సృజనాత్మకతను గుర్తించి కొన్ని పాటల పుస్తకాలను తీసుకువచ్చి ఇచ్చాడు. వాటిలో పాటలను ఆయన అలవోకగా పాడేవాడు.

రైతుల సమస్యలపై పాటలు రాస్తున్న సమయంలో 1984లో ఆయన రాసిన నీ పాట ఏమాయెరో నీ మాట ఏమాయరో అనే పాట చాలా పేరు సాధించిపెట్టింది. ఆయనను చిన్నతనంలో ప్రోత్సహించిన వెంకటరెడ్డి మాస్టారు ప్రోత్సాహంతో కమ్యూనిస్ట్ ఉద్యమాల్లో పాలు పంచుకోసాగాడు. అదే ప్రభావంతో అనేక పాటలు రాశాడు. అలా ఆయన రాసిన పాటలు జన నాట్యమండలి వాళ్ళు సభల్లో పాడేవారు.

## సినీరంగ నేపథ్యం

రాజ్యహింస పెరుగుతున్నాదో
పేదోళ్ళ నెత్తురు ఏరులై పారుతున్నదో

అనే పాట ప్రముఖ సినీ దర్శకుడు ఎన్.శంకర్ వినడం తటస్థించింది. ఆయన ఈపాట రాసింది ఎవరా అని రెండు నెలలపాటు వెతికి పట్టుకున్నాడు. శంకర్ ఆయన్ను సినిమా కోసం పాట రాయమని అడిగితే నిర్లక్ష్యంగా చూశాడు. సినిమా పాటలన్నీ పడికట్టు పదాలతో రాయబడి ఉంటాయనీ సినిమాల వల్ల సమాజంలో మార్పు రాదనే అభిప్రాయంతో ఉన్నాడు. చివరకు మిత్రుడు సాహు ఇచ్చిన ట్యూన్ తో జై భోలో జై భోలో అమరవీరులకు జై భోలో అనే పాటను రాశాడు. అది బాగా హిట్టయింది. అలాగే "కుబుసం" సినిమా కోసం ఆయన రాసిన పల్లె కన్నీరు పెడుతోంది అనే పాట కూడా ఆయనకు మంచి పేరు తెచ్చిపెట్టింది.

## రచనలు

1994 - ఏకనాదం మోత

2002 - రేల పూతలు: ఎవరికో కొన్ని వర్గాల వారికి మాత్రమే అర్థమై, పరిమితమైన కవితా సంకలనాలకు నేడు కొదువ లేదు. కాని సామాన్య జనానికి అర్థమై, వారి నాలుకల మీద నిలిచిన సజీవమైన కవిత పాటే కదా! ఆ పాటలే నేడు కరువైనా యి. ఆ కరువును తీర్చడానికే మూడు పాటల సంకలనాలు వెలువరించాడు గోరటి. వాటిలో రేలపూతలు ఒకటి. ఈ పుస్తకానికి తెలుగు విశ్వవిద్యాలయం ఉత్తమ గేయ సంపుటి పురస్కారం వచ్చింది.

2010 - అల చంద్రవంక: 'హంస' అవార్డు, గంగ్ర హన్మంతరావు స్మారక సాహితీ పురస్కారం

2016 - పూసిన పున్నమి

2019 - వల్లంకి తాళం: కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం

రవినీడ, సోయగం, పాతకతే నా కథ, పల్గాడి

## పురస్కారాలు:


కాళోజీ నారాయణరావు పురస్కారం - 09.09.2016
కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం - 2021
గుమ్మడి వెంకటేశ్వరరావు అవార్డు (2018)
లోక్నాయక్ పురస్కారం, జాలాది జాతీయ పురస్కారం, శిఖామణి కవితా పురస్కారం (2017)
బొల్లిముంత శివ రామ కృష్ణ పురస్కారం (2017)
సుద్దాల హన్మంతు జానకమ్మ జాతీయ పురస్కారం (2017)
విశాలాక్షి పురస్కారం (సాహితీ పత్రిక, నెల్లూరు)
గండే పెండేరం కవి రాజు బిరుదు (సంతు రవి దాస్ ట్రస్ట్ 2008)
లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు (2009లో తనికెళ్ళ భరణి స్పృహ సాహితీ సంస్థ, కోదాడ)
లంకేష్ అవార్డు నేలాద నక్షత్ర బిరుదు (లంకేష్ స్మారక కమిటీ)
సదాశివ పురస్కారం (2005)
గుడిహాళం రఘునాథం పురస్కారం (2012)
టాల్, లండన్ (అట్లా యుఎస్ఏ) (లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు)
ఆట, యుఎస్ఏ (లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు)
విశాలాంధ్ర విజ్ఞాన సమితి పురస్కారం, 2002

## గుర్తింపు:

వెంకన్న రాసిన 'పల్లె కన్నీరు పెడుతుందో...' పాట ఆంగ్లంలోకి అనువదించబడి, ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయ ప్రచురణలలో స్థానం పొందడంతోపాటు ఉస్మానియా యూనివర్సిటీ బిఏ విద్యార్థులకు, 5వ తరగతి తెలుగు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఓపెన్ స్కూల్ సిలబస్‌లో పాఠ్యాంశంగా చేర్చబడింది.

ఉస్మానియా, ఇఫ్లూ, ఉర్దూ మొదలైన విశ్వవిద్యాలయాలలో వెంకన్న రచనలపై





పరిశోధనలు (గోరటి వెంకన్న సాహిత్య పరిశోధన, చారగొండ వెంకటేష్, ఉస్మానియా విశ్వవిద్యాలయం పిహెచ్.డి) జరిగాయి.

గోరటి వెంకన్న కవితా పరామర్శ (పెన్నా శివరామకృష్ణ)

వెంకన్నపై 'రాత్రి ప్రవచనం' అనే డాక్యుమెంటరీని అమర్ కుమార్ రూపొందించాడు. ఇది ఇటాలియన్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ డాక్యుమెంటరీ అవార్డును గెలుచుకుంది.

యుఎస్ఏ, యుకె, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, కువైట్, దుబాయ్, సింగపూర్ మొదలైన దేశాలు సందర్శించాడు.




## Finance Minister of Telangana Visit to Canberra for attending GST sessions in Australian Parliament House



# తెలంగాణలో ప్రముఖ పర్యాటక ప్రాంతాలు

## తెలంగాణ....ఒకప్పుడు..

నిజాం పరిపాలనలో ఉన్న ఈ ప్రాంతం ... ఆంధ్ర రాష్ట్రంతో విలీనమై ... 2014లో ఆంధ్ర ప్రదేశ్ నుండి విడిపోయి తెలంగాణ రాష్ట్రంగా ఆవిర్భవించింది. తెలంగాణ రాష్ట్రంలో గత సంస్కృతిని చాటిచెప్పే అనేక చారిత్రక కట్టడాలు ఉన్నాయి. ఆలయాలు, చారిత్రక నేపథ్యం సంతరించుకొన్న కోటలు, రాజభవనాలు కలిగి ఉంది. ప్రకృతిని ప్రేరేపించే అడవులు, జలపాతాలు, రిజర్వాయర్ తెలంగాణ రాష్ట్రంలో కొదువలేదు.

## చార్మినార్

చార్మినార్ హైదరాబాద్ చిహ్నం. ప్రాచీన కాలం నాటి అద్భుత నిర్మాణ శైలి దీని సొంతం. ఈ స్మారక చిహ్నాన్ని క్రీ.శ. 1591లో కులీ కుతుబ్‌షా నిర్మించారు. నగరంలో ప్లేగు వ్యాధిని నివారించిన దైవ శక్తులకి కృతజ్ఞతా భావంతో దీనిని నిర్మించినట్లు చెబుతుంటారు. సమీపంలోని లాడ్ బజార్ లో వెళ్ళి షాపింగ్ చేసుకోవచ్చు.

## మక్కా మసీద్



మక్కా మసీద్ 'చార్మినార్' కు పక్కనే కలదు. ఇది పురాతనమైనది. ఇండియాలో ఉన్న అతి పెద్ద మసీద్‌లలో ఒకటిగా ఖ్యాతికెక్కింది. మసీద్ లో ప్రతి శుక్రవారం, రంజాన్, బక్రీద్ లలో జరిగే ప్రత్యేక ప్రార్థనలకి ముస్లీమ్ లు అధిక సంఖ్యలో వస్తారు. దీనికి సమీపంలో చారిత్రక కట్టడం చౌమహల్లా ప్యాలెస్ కలదు.

## గోల్కొండ కోట



గోల్కొండ పూర్వం రాజధానిగా ఉండేది. హైదరాబాద్ నగరం నుండి 11 కి. మీ. దూరంలో ఉన్న గోల్కొండ కోట నాటి పూర్వ వైభవాలను గుర్తుచేస్తుంది. కోటకు ఉపయోగించిన రాళ్లు, కోటలోని ఉద్యానవనాలు ఆకర్షణగా నిలిచాయి. చప్పట్లు కొడితే, ఆ శబ్దం 91 మీ. ఎత్తున ఉన్న రాణి మహల్ (ఎత్తులో ఉన్నది) వద్ద వినిపిస్తుంది. రహస్య మార్గాలు, గోడ వద్ద మాట్లాడితే మరో చోట వినిపించడం ఇవన్ని గమనిస్తే కోటను శత్రువుల బారి నుండి రక్షణకై ఎంత సురక్షితంగా నిర్మించారో బోధపడుతుంది.

## హుస్సేన్ సాగర్



హుస్సేన్‌సాగర్ పేరులోనే రెండుమతాలకు చెందిన పదాల కలయిక ఉన్నది. ఒకటి హుస్సేన్(ముస్లీం పేరు), మరొకటి సాగర్ (హిందూ పేరు). నగరానికి సాగు నీరు అందించటం దీనిని త్రవ్వారు. సాగర్ మధ్యలో బుద్ధుని విగ్రహం వద్దకు పడవల ద్వారా చేరుకోవచ్చు. ఈ చెరువు చుట్టూ లుంబిని పార్క్, నెక్లెస్ రోడ్, చేరువలో ఎన్టీయార్ గార్డెన్ చూడవచ్చు.

## చౌమహల్లా ప్యాలెస్



చౌమహల్లా ప్యాలెస్ హైదరాబాద్ నిజాంల అధికార నివాసం. నిజాంలు ఈ ప్యాలెస్ ను విధులకు, వినోదాలకు, పట్టాభిషేక కార్యక్రమాలకు, ఉత్సవాలకు ఉపయోగించేవారు. ఈ రాజదర్బార్‌లో అందమైన గదులు, వివిధ దేశాల నుంచి తెప్పించిన వస్తువులు గమనించవచ్చు.

## కాకతీయ కళా తోరణం



కాకతీయ కళా తోరణం నాటి కాకతీయుల రాజ్యానికి చారిత్రక స్థూపం మరియు చిహ్నం. దీనినే వరంగల్ ప్రవేశ ద్వారం అని కూడా పిలుస్తారు. కాకతీయ వంశీయులు చాలా వరకు తెలుగు మాట్లాడే అన్ని ప్రాంతాలను పాలించారు. సమీపంలో శిల్పకళ లతో ఉట్టిపడే వరంగల్ కోట చూడవచ్చు.

వేయి స్తంభాల గుడి వేయి స్తంభాల గుడి వరంగల్ కు సమీపాన 8 కి. మీ. దూరంలో ఉన్న హన్మకొండలో కలదు. ఇదొక హిందూ ఆలయం. ఇక్కడశివుడు, విష్ణువు,సూర్యుడు, దేవతలు కొలువై ఉన్నారు. ఆలయం వేయి స్తంభాలతో, ఆకట్టుకొనే తలుపులతో మరియు శిల్పకళలతో, దక్షిణ భారతదేశంలో పురాతన ఆలయాల్లో ఒకటిగా అలరారుతున్నది.

## భువనగిరి కోట



భువనగిరి కోట నల్గొండ పట్టణంలో కలదు. ఈ కోట సముద్ర మట్టానికి 500 మీ. ఎత్తున కొండమీద 40 ఎకరాల విస్తీర్ణంలో చాళుక్య రాజు త్రిభువనమల్ల విక్రమాదిత్యుడు నిర్మించినాడు. కోడి గుడ్డు ఆకారంలో ఉన్న ఈ కోటలో రహస్య గదులు, మార్గాలు ఉన్నాయి. ఆసక్తి గలవారు కొండ మీదికి ట్రెక్కింగ్ చేసుకుంటూ కోట చేరుకోవచ్చు.

## నాగార్జున సాగర్



నాగార్జున సాగర్ హైదరాబాద్ నగరానికి 150 కి. మీ. దూరంలో ఉన్న బౌద్ధుల పవిత్ర స్థలం. ఇక్కడ ప్రపంచ ఖ్యాతి గడించిన నాగార్జున సాగర్ డ్యామ్(26 గేట్లు), ఎత్తిపోతల జలపాతం, బౌద్ధ ద్వీపం చూడవచ్చు.

## పిల్లలమర్రి

పిల్లలమర్రి మహబూబ్ నగర్ జిల్లా చిహ్నమైన పిల్లలమర్రి, మహబూబ్ నగర్ పట్టణం నుండి 4 కి. మీ. దూరంలో ఉన్నది. ఇక్కడి ప్రధాన ఆకర్షణ 800 సంవత్సరాల క్రితం నాటి మర్రి వృక్షం. పక్కనే మ్యూజియం, జింకల పార్క్ , చెట్లతో నిండిన చిన్న చిన్న కొండలు ఉన్నాయి.




## కుంటాల జలపాతం



కుంటాల జలపాతం అదిలాబాద్ జిల్లాలోని అభయారణ్యంలో కలదు. ఈ జలపాతం ఎన్ హెచ్ 7 పై నిర్మల్ నుండి అదిలాబాద్ వెళ్లే మార్గంలో నేరడిగొండ మండలానికి 12 కి. మీ. దూరంలో ఉన్నది. ఇది తెలంగాణ రాష్ట్రంలోనే ఎత్తైన జలపాతం. సహ్యాద్రి పర్వత శ్రేణుల్లో 45 మీ. ఎత్తునుండి జాలువారే ఆ నీళ్ళు, చప్పుళ్ల పర్యాటకులను ఆకట్టుకుంటాయి.

## కవాల్ వైల్డ్ లైఫ్ స్యాంక్చురీ



కవాల్ వైల్డ్ లైఫ్ స్యాంక్చురీ అదిలాబాద్ జిల్లాలోని టైగర్ రిజర్వ్ ప్రాంతమైన జన్నరమ్ మండలం సమీపంలో కలదు. సుమారు 893 చ. కి.మీ. మేరకు విస్తరించిన ఈ స్యాంక్చురీలో పులులు, చిరుత, జింక, ఎలుగుబంటి వంటి అనేక అడవిజంతువులతో పాటు వివిధ రకాల పక్షులు, అనేక జాతుల సరీసృపాలను చూడవచ్చు.

## షామీర్ పేట్ సరస్సు



హైదరాబాద్ యొక్క శివారు ప్రాంతమైన షామీర్ పేట్ సికింద్రాబాద్ కి 20 కిలోమీటర్ల దూరంలో నిజాములచే నిర్మించబడిన మానవ నిర్మిత చెరువు. వారాంత విశ్రాంతికి ఇక్కడ ఎన్నో విలాసవంతమైన రెస్టారెంట్లు ,హొటళ్ళు, ఒక క్లబ్బు అందుబాటులో ఉన్నాయి. ఇక్కడ ఉన్న జింకల పార్కు లో జింకలె కాకుండా నెమళ్ళు, అనేక రకాల పక్షులు చూడవచ్చు. ఎన్నో తెలుగు సినిమాలు ఈ చెరువు చుట్టుప్రక్కల షూటింగ్ లు జరుపుకుంటాయి.

## వేములవాడ



వేములవాడ ఎన్నో విశిష్టతల దివ్య క్షేత్రం. ఇది కరీంనగర్ పట్టణం నుండి 32 కి. మీ. దూరంలో కామారెడ్డి వెళ్లే మార్గంలో కలదు. చరిత్ర ప్రసిద్ధి గాంచిన రాజరాజేశ్వరి దేవాలయము ఇక్కడి ప్రధాన ఆకర్షణ. దీనిని పశ్చిమ చాళుక్యులు నిర్మించనట్లు తెలుస్తున్నది. సమీపంలో భీమన్న ఆలయం, పోచమ్మ ఆలయం, ట్రెక్కింగ్ ప్రదేశం ఎలగందల్ కోట సందర్శించవచ్చు.

## మెదక్ చర్చి

మెదక్ హైదరాబాద్ మహానగారానికి 100 కి. మీ. దూరంలో



ఉన్నది. ఇక్కడ అందమైన సరస్సులు, ఆలయాలు, కోట మరియు చర్చి ఉన్నాయి. మెదక్ లో ప్రధాన ఆకర్షణ ప్రసిద్ధి గాంచిన చర్చి. గుడ్ ఫ్రైడే మరియు క్రిస్మస్ వేడుకల సమయంలో ఈ చర్చి భక్తులతో కిక్కిరిసిపోతుంది. రాష్ట్రంలోనే అతిపెద్ద చర్చి గా ప్రసిద్ధి గాంచిన మెదక్ చర్చిలో ఒకేసారి 5000 మంది ప్రార్థనలు చేసుకోవచ్చు. సమీపంలో ఏడుపాయల దుర్గా భవాని గుడి, మెదక్ కోట, పోచారం అభయారణ్యం, పాపి కొండలు చూడవచ్చు.

## లక్నవరం సరస్సు

లక్నవరం సరస్సుకు చేరుకోవాలంటే గోవిందరావుపేట్ సమీపం



లోని దట్టమైన అడవి మార్గం గుండా ప్రయాణించాలి. ఈ సరస్సు వరంగల్ పట్టణానికి 70 లో. మీ. దూరంలో కలదు. స్థానికులచే లక్నవరం చెరువు గా పిలువబడే ఈ సరస్సు చుట్టూ పచ్చని చెట్లతో నిండిన కొండలతో, దట్టమైన అడవితో కనువిందు చేస్తుంది.

## అనంతగిరి కొండలు

అనంతగిరి కొండలు ట్రెక్కింగ్ కోరుకోనే వారికి అనంతగిరి కొండలు ఆకట్టుకుంటాయి. హైదరాబాద్ నగరంలో గబ్బుపట్టిన మూసీ నది జన్మస్థానం ఇక్కడే. వికారాబాద్ కు కేవలం 10 కి. మీ. దూరంలో, హైదరాబాద్ నగరానికి 100 కి. మీ. దూరంలో ఉన్న అనంతగిరి కొండలు చుట్టూ ఉన్న అటవీ ప్రాంతం, నిర్మలమైన వాతావరణం



పర్యాటకులను భలేగా ఆకర్షిస్తాయి. కొండల మీద నుండి అద్భుతమైన సూర్యోదయాలు, సూర్యాస్తమాలు వీక్షించవచ్చు. నిజం చెప్పాలంటే, తెలంగాణ లో హిల్ స్టేషన్ లేదనుకొని భాధపడుతున్న వారికి దీంతో ఆ లోటు తీరిపోతుంది.

## మొక్కుడు గుండం



మొక్కుడు గుండం తెలంగాణ రాష్ట్రంలో గోదావరి లోయలో ఉన్న అడవులను తెలంగాణ గ్రీన్ వ్యాలీ అంటారు. ఇది అదిలాబాద్ జిల్లాలో ఎక్కువ. అదిలాబాద్ నుండి సేమ్ కుంటాల కు ఎలా చేరుకుంటామో ఆ మార్గంలోనే కాస్త ముందుకు వెళితే దేవ ల్ నాయక్ తండా వస్తుంది. అక్కడి నుండి అడవులు, గుట్టలు, లోయాలు దాటుకుంటూ 3 కి. మీ. ట్రెక్కింగ్ చేస్తే కాశ్మీర్ లోయను తపించే మొక్కుడు గుండం ( గాడిద గుండం) కనిపిస్తుంది. 100 నుంచి 200 అడుగుల ఎత్తు నుండి కిందకు దూకే నీటి జలధార శబ్దం ఎలా ఉంటుందో ఇక్కడికి వెళితే గ్రహించవచ్చు.

## అలీసాగర్

అలీసాగర్ నిజామాబాద్‌కు సుమారు 15 కి.మీదూరంలో, నిజామాబాద్ – బాసర రోడ్‌కు 2 కి.మీ. దూరంలో ఉంది. ఇదొక మానవ నిర్మిత రిజర్వాయర్. దీని చుట్టూ సమ్మర్ హౌస్, దాని



పక్కనే పెంచిన గార్డెన్స్ ఐలాండ్, కొండపై ఉన్న అతిధి గృహం, చుట్టూ విస్తరించిన అడవి ఈ ప్రాంత అందాన్ని పెంచాయి. సమీపంలో జింకల పార్క్ ఉంది. ట్రెకింగ్, వాటర్‌స్పోర్ట్స్ లాంటి ఆటలకు అవసరమైన సదుపాయాలు కూడా పర్యాటకులకు ఆనందం కల్గిస్తాయి. జిల్లాలో సంస్థానాల కాలంలో కట్టించిన రాజభవనాలు, కోటలు చూడవచ్చు.

## కిన్నెరసాని



కిన్నెరసాని ఖమ్మం జిల్లా పాల్వంచకు 12 కి.మీ. దూరంలో దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్నది. ఇదొక విహారయాత్ర స్థలం. ఇక్కడ కిన్నెరసాని నదిపై నిర్మించిన రిజర్వాయర్, ఒక అభయారణ్యం, నది మధ్యలో ద్వీపం మరియు 34 సంవత్సరాల క్రితం నాటి అద్దాల మేడ చూడవచ్చు.

## పొచ్చెర జలపాతం

పొచ్చెర జలపాతం అదిలాబాద్ జిల్లాలో నిర్మల్ పట్టణానికి 35 కి. మీ. దూరంలో బోథ్ మండలానికి 6 కి. మీ. దూరంలో పొచ్చెర జలపాతం ఉన్నది. చిన్న చిన్న కొండ రాళ్ళ నుంచి ఎగిసిపడే నీటిధార అందాలను చూడటానికి పర్యాటకులు తరచూ వస్తుంటారు. దగ్గర్లో వనదేవత విగ్రహం చూడదగినది. ఎన్నో సినిమా షూటింగ్లు ఈ జలపాతం పరిసరాల్లో జరిగినాయి కూడా ..



# ACTTA Cultural Night 2nd June 2018




# President of India Visit to Australia -Nov'2018



# ACT TELANGANA ASSOCIATION 2019-20



Telangana Tourism Stall National Multicultural Festival Feb 2019




## CLEANUP AUSTRALIA



## VANABHOJANAALU



**arvensys**
GROUP OF COMPANIES

## Overview

Established Profitable Technology Company onto the next phase of Rapid Growth

Proprietary Field Services Management (FSM) Software utilising uberisation of Tech-Services and Automation Intelligence.

$21M+ signed contracts with the Australian Government.

Expending EU, US, CA & UAE

Over 250+ workforce across 8 countries

40+ Product Partnerships , value added POCs




**OUR JOURNEY**

- 2007 - 2010: Product Development
- 2010 - 2014: ICT Solutions & Service Delivery
- 2014 - 2016: Service Integration & Management
- 2016 - 2017: Service Provider Integration & Management
- 2017 - 2019: AI, AR/VR, RPA, IOT Blockchain & Mechine Learning
- 2019 - 2020: High growth, investments into FinTech Capital raise & Restructure
- 2020 - 2022: Capital raise, M&A,US & CA expansion Kick-off E-waste Solutions

arvensys

## Arvensys Service Offering

- Advisory Consulting
- Customer Experience
- Service Design & Integration
- Service Transition
- Enterprise Architecture
- Legacy Modernisation
- Product Engineering
- Blockchain
- AR | VR
- Payroll Services

## Our Associated Companies

arvensys GROUP OF COMPANIES | 3TConsulting | arvensys E-UPCYCLING REDUCE RECYCLE REUSE | Finance & Tax Advisors Pty Ltd | i Hub

integrous Your Trusted Consulting Partner | PCEM | CoVest WEALTH MANAGEMENT | Scion | AUSSY Group

www.arvensysgroup.com

AUS NZ USA UK IND HK SG JP MY

# ACT TELANGANA ASSOCIATION 2020-21











# ACT TELANGANA ASSOCIATION 2022








# ACT TELANGANA ASSOCIATION 2022







## Committee ( 2016 - 2019)

President
**Shanthi Reddy**

Vice President
**Ramesh Kyla**

General Secretary
**Venkata Reddy Lingareddy**

Joint Secretary
**Praveen Reddy Konsika**

Treasurer
**Raja Vardhan Reddy Kothi**

Joint Treasurer
**Chandrakanth Balchukuri**

Cultural Secretary
**Swapna Thandra**
**Praveen Cherukupalli**

Advisory Board Members
**Swayamprakash Chinthamani**
**Sateesh Reddy Gade**

Executive Members
**Srinivas Reddy Pasham**
**Sanjay Kalvakuntla**
**Sekhar Sarangi**

PRO
**Srinivas Devarasetty**

## Committee ( 2019 - 2020)

President
**Sateesh Reddy Gade**

Vice President
**Ramesh Kyla**

General Secretary
**Chandrakanth Balchukuri**

Joint Secretary
**Raja Vardhan Reddy Kothi**

Treasurer
**Praveen Reddy Konkisa**

Joint Treasurer
**Vinay Seelam**

Cultural Secretary
**Sekhar Sarangi**
**Rajitha Konda**

Advisory Board Members
**Shanthi Reddy**
**Sanjay Kalvakuntla**

Executive Members
**Sunitha Mulegeri**
**Madhura Jaidi**
**Madhusudhan Reddy Posanipalli**
**Giri Kunnurapu**

PRO
**Sridhar Kaparaboina**

## Committee ( 2021 - 2022)

President
**Ramesh Kyla**

Vice President
**Sekhar Sarangi**

General Secretary
**Anil Alla**

Joint Secretary
**Giri Kunurapu**

Treasurer
**Vinay Seelam**

Joint Treasurer
**Sanjay Reddy Kalvakuntla**

Cultural Secretary
**Rajitha Konda**
**Sunitha Mulegeri**

Advisory Board Member
**Sateesh Reddy**

Executive Members
**Raji Reddy**
**Chandrakanth Balchukuri**
**Madhura Jaidy**
**Madhu Posanipalli**

Advisory Committee
**Shanthi Reddy**

PRO
**Matta Reddy**